శ్రీరస్తు.

శ్రీమత్పరశురామపంతులలింగమూర్తి

గురుమూర్తియను.

మహాకవీంద్ర ప్రణీతంబైన.

సీతారామాంజనేయసంవాదమను.

నీయోగశాస్త్రము

బాలురకు.

నత్యంతోపయుక్తంబగునటుల లేఖకప్రమాదజనితదోష

రాహిత్యంబులు లేకుండునటుల

బరిష్కరింపఁబడి.

చింతాద్రిపేటలోనున్న

ప్రభాకరముద్రాక్షరశాలయందు.

ముద్రింపఁబడియె.

౧౮౭౮ సం॥ జూ॥ నెల ౧౮ తేది.

சீதாராமாஞ்ஜனேயசம்வாதம்.

విషయసూచిక.

శ్రీరస్తు.

సీతారామాంజనేయసంవాదము.

ప్రథమాశ్వాసము.

శ్రీమద్దివ్యనిజాంఘ్రిపద్మములు సంసేవింపుచుం భక్తిచే। ధీమంతుండగు నాంజనేయునిన సద్దేహేంద్రియాతీతచి। ద్ధ్యానానందు డవీవనేన నికృపం బోధించు శ్రీజానకీ। రామబ్రహ్మమునంతరంగమున నారాధింతు నశ్రాంతముం॥ సీ॥ తనరజోగుణముచేఁ దనరంగనే దేవి గల్పించు నఖిలలోకముల నెల్లఁ। దనసత్త్వగుణముచే నొనరంగనే కొమ్మ పోషించు నిసర్గభూతములను। దనతమోగుణముచే దగనే వధూమణి జగముల నెల్ల సంక్షయముఁ జేయుఁ। దాశుద్ధసత్త్వ ప్రధానయై యేరామ వామాంకమున నజస్రము వసించు। నట్టి భువనైకమాత దయానమేత। సద్గుణవ్రాత నిర్మలస్వాంతపూత। భక్తజనమానసోద్యానపారిజాత। సీత కరుణించి మమ్ము రక్షించుగాత॥ సీ॥ తతశుద్ధసత్త్వప్రధానవిగ్రహులనిములరపస్సత్త్వతమోగుణకుల। స్వసుధర శృంగార వైరాగ్య వేషులవిశ్వోద్భవ స్థితివిలయకరుల। కప్త కాంచననీరధరచంద్రవర్ణులశుభకమండలుచక్రశూలధరుల। ఘనసత్యవైకుంఠకైలాసవాసుల వరహంసఖగవృషవాహనులను। షడ్గుణైశ్వర్యయుతుల భాషావధూప్రసన్నమంగళదేవతాసర్వమంగళాధిపతుల సాక్షాత్పరమాత్మమయుల। బ్రహ్మవిష్ణుమహేశులఁ బ్రస్తుతింతు॥ శా॥ బ్రహ్మాండంబు సృజింప బెంపసమయింపం జాలు సామర్థ్యముల్। బ్రాహ్మ్యాహ్మా వేంద్రనగేంద్రచాపులకు సంపాదింపుచు న్వారికిం। బ్రహ్మాత్మైక్యవివేకమిచ్చుచును వీవనేన నెడు పాఠమందు నెనినీవనియొకపాఠముగలదు సంభావింపుచుం బ్రోచు నా। బ్రాహ్మీమంగళదేవతాగిరిజలం బ్రార్థింతు నశ్రాంతముం॥ క॥ వరవిశ్వోద్గతిహేతువు। పరముఁడు పురుషుండు ప్రకృతి బ్రహ్మము పరమే। శ్వరుఁడంచుఁ దజ్జ్ఞులెవ్వని। బలికింపుదు రగ్గణాధిపతి నర్చింతుం॥ ను॥ తనరంగాయము చేత రామచరణద్వంద్వైకదాస్యంబు హే। చ్చినభక్తిం దగు వాక్కుచే ననిశము శ్రీరామనామప్రకీర్తనముం జిత్తముచేత రామపరతత్త్వధ్యానముం జేయు శ్రీహనుమంతుం నన్ను ముపాశ్రయింతు మదభీష్టార్థంబు సిద్ధింపఁగం॥ క॥ ఆరయమ

దా [illegible]

పి॥నారాయణగురువులను మనంబునగొలుతుకా ॥సీ॥ ఘనపాపములు మాప దను తాపమును బాపఁదనరూపమును జూపఁడనరువానిఁ । దనకాయమును ద్రోయఁబెనుమాయనెగి మాయముగఁజేయ గుఱిచాయఁదగినవాని। మును కారణశరీరమునుజీరన వికారవరకారణముఁజేరఁ బరగువానిఁ । దనయందు జగమందుఁ డాఁబొందుగానెందు వెలువైందనిందుగాఁదెలియువాని । నిగ మనిగదితసుగుణములగణితముగఁ। మిగులనిగుడఁగసగుణు డైయగుణుఁడగుచు బగలురేయన కొకతీరి నెగడువాని।శ్రీమహాదేవ గురునిభజింతునెపుడు॥శా॥ లోకాలోకపరీత భూచరమహాలోకాపకారంబుగా శ్రీకల్యాణ కరోరుకా వ్యచయమ్ముల్సిద్ధంబుగావించుసు। శ్లోకుల్పుణ్యమతుల్జగద్గురువులై శోభి ల్లుచున్నట్టివా। ల్మీకివ్యాసమయూర బాణకవి కాళిదాసులంగొల్చెదకా ॥గీ॥మ హితగురులఘు వర్ణధర్మములునియమ। ములుగలితకర్తృకర్మ క్రియ లును దెలిసి।వామరూపావ్యయవిలక్షణంబులాత్మ। నెఱిగినకవీశ్వరుండె కవీ శ్వరుండు॥

అట్లుగావున్న।ఉ॥ నన్నయభట్టువాంధ్రకవినాథునిఁదిక్కనసోమయాజినిం బన్నగసోమసత్కవినిభాస్కరబమ్మెరపోతరాజులకామున్నుప్రసిద్ధిఁగాంచు కవిముఖ్యులనంజలి నెమ్మనంబులో నెన్నినమస్కరించెదన భీష్టఫలాప్తిదన చుకనట్లుగాకా ॥ క ॥ శుద్ధపదయుక్తిద్రోఁటఁగియు। బద్ధమునునిబద్ధిగానిబద్ధి నెగి మహా।బద్ధముగాఁగనుకుకవుల।నొగ్ధత్యముమానుకొలకు నభినంవింతుకా॥మ॥ గరిమన్స్వర్గమనేకభూమణములైకన్పట్టుచందంబునం । బదమాత్మండ ఖిల ప్రపంచమయుఁడై భాసిల్లునట్లౌటచే।సురసిద్ధోరగ యక్షకిన్నరనరస్తోమాదిశ శ్వచ్చరాచరరూపోజ్జ్వల సర్వభూతములకున్సద్భక్తిలోమ్రొక్కెదకా । వ అనియిష్టదేవతాప్రార్థనంబును సద్గురుకీర్తనంబును సంస్కృతాంధ్రస త్కవిస్తోత్రంబును గావించి యేను ముముక్షు జన హితంబును సంసారసాగ రోత్తారకంబును డారక సాంఖ్యా మనస్కాత్మ కంబు ను జీవబ్రహ్మైక్య సాక్షాత్కార సాధారణ కారణంబును నయిన తా జ యో గంబంతయు నొక్కప్రబంధంబుగా రచియింపనిశ్చయించి పరమైకాంతంబున శ్రీగురుమం త్రదేవతాతత్త్వానుసంధానంబు సేయుచున్నసమయంబున॥

ప్రబంధహేతువు-

॥సీ॥కమనీయవరదివ్య కాంచనచేలంబు గాషాయవస్త్రంబుగాధరించి।చా పబాణంబులుచ్చంచత్కమండలుదండముల్ గాఁగహస్తములఁబూని। రమణీ

యరత్నహారంబురుద్రాక్షమాలికగాఁగళంబున లీలదాల్చి సీతావధూటినీ
శ్రీరాజయోగాహ్వ యాధ్యాత్మవిద్యగానవధరించి। ప్రేమమీఱఁగ శ్రీరా
మరామరామ । యనుచుడన పేరునుడువుచునద్భుతముగ శ్రీమహాదేవగురుఁ
డమునరామవిభుఁడు । కరుణతోడుత నెదురసాక్షాత్కరించె । వ । ఇట్లు
శిష్య వాత్సల్యంబున సాక్షాత్కరించి మదీయ దీర్ఘదండనమస్కా
రంబులు చతుర్విధ పురుషార్థ ప్రద చతురక్షర సమన్విత నారాయణ
నామ స్మరణ పూర్వకంబుగా నంగీకరించి కలకలనవ్వుచు శరీర త్రయ
విలక్షణావస్థాత్రయ సాక్షిపంచకోశ వ్యతిరిక్త సచ్చిదానంద స్వరూప ప్రత్య
గాత్ముండవైన నీవ సత్యజ్ఞానానంద స్వరూపపరమాత్ముండనైన నేను సత్య
జ్ఞానానంద స్వరూపపరమాత్ముండనైన నేనసచ్చిదానందస్వరూప ప్రత్య
గాత్ముండవైననీవనిసర్వోపనిషత్సారభూతార్థంబైన పరమతత్త్వరహస్యా
ర్థంబుపదేశించి యీయభేదవిజ్ఞానదృష్టిచేత నిరంతరంబునన్నవలోకించు
చుజీవన్ముక్తిసుఖంబనుభవింపుము। ప్రారబ్ధభోగావసాన సమయంబున ఘటా
కాశంబును మహాకాశంబునంగలసినవిధంబున నాయందువిదేహకైవల్యం
బునొందెదు సందేహంబులేదని యాజ్ఞాపించియిప్పుడీవు బ్రహ్మాండపురాణం
బునందధ్యాత్మరామాయణంబు మామహేశ్వర సంవాదరూపంబై యొప్పు
నందు శ్రీరామహృదయంబను నితిహాసంబు సీతారామాంజనేయ సంవాదం
బనం బ్రసిద్ధిల్లునది సంక్షేప రూపంబుగావున నయ్యర్థంబువిస్తరించి యొ
క్క ప్రబంధంబుగారచియించి నాపేర నంకితంబుసేయుము సర్వపాపవిని
ర్ముక్తుండ నైకృతార్థుండవయ్యెదవని యానతిచ్చి తిరోహితుండయ్యెనట మే
లూ్కనిపరమానంద భరితాంతఃకరణుండనై॥ శా॥ శ్రీవిశ్వేశ్వర పార్వతీ ప్రి
యతముల్ శ్రీజానకీరామవాక్యావిఖ్యాతముమారుతాత్మజనుబోధ్యంబైత
గన్ శ్రీమహాదేవాచార్య వరాంకితంబుగను ధాత్రిన్ రాజయోగంబు సం
భావింపన్రచియింపఁగల్గెనిక నాభాగ్యంబుసామాన్యమే॥ క॥ వ్యము భవ్యంబ
గుమతాక్వ్యము సంతతము మోక్షకాములచే శ్రో। తవ్యము వక్తవ్యము మం।
తవ్యము భావ్యమును గీర్తితవ్యముగాదే । వ। అనివిచారించి సంతోషభరిత
చిత్తుండనైమదీయాచార్యపరంపరావతారంబు నభివర్ణించెద॥ ౩

——*గురుపరంపరాభివర్ణనము,*——

శా। సత్తామాత్రుఁడు నిర్విశేషుడు। తనూసర్వేంద్రియప్రాణహృ
చ్చిత్తాహంకృతిధీప్రకాశకుఁడు సచ్చిత్తోషకాయుండువి। ద్వత్తాపాంధ

తమః ప్రదీపమయుఁడాత్మస్వామి భాసిల్లెశ్రీ । దత్తాత్రేయగురుండనంగజ
గదంత ర్యామియై మున్నిలన్ ॥ క ॥ ఆదత్తాత్రేయగురు । శ్రీదివ్య పదార
విందు * సేవాది శ్రీ మోదుఁడు ప్రత్యక్ష ప్రహ్లాదుండన శ్రీ జనార్దనా
హ్వాయుఁడొప్పెన్ ॥ మ ॥ తనశౌశీల్యము శాస్త్రింతనమునాత్మ జ్ఞానముంజూ
చి హాద్దినకూ మిన్నిజదివ్యరూపములతో శ్రీభారతీమోక్షకా । మినులే
తెంచియహర్నిశంబు దనునెమ్మింగొల్వఁగా శ్రీ జనార్దనయోగీశ్వరుఁడొ
ప్పె నెల్లజన విద్యాధ్వాంత మార్తాండుఁడై ॥ తే ॥ గీ ॥ ఆజనార్దన గురున
కత్యద్భుతముగ । శ్రీమదేకోగురుస్వామిశిష్యుఁడయ్యె । మునువశిష్ఠ మహాము
నీంద్రునకునర్థి । దాశరథిభక్తుఁడయిన చందంబునదర ॥ సీ ॥ తనదువైరాగ్యం
బుఁగనుఁగొనిసిగ్గుచేసిన కాది మునులజు వెనుకనొందుఁగ । దనదుసద్భక్తిచేత
నుగట్టువడియుంట శ్రీకృష్ణుఁడాత్మీయసేవఁజేయఁ । దనమువిజ్ఞానతీర్థ మునందు
గ్రుంకుచు గంగాదినదు లెల్లగంతులిడఁగ । దనదుపూర్ణాత్మసంతత సమాధిని
జూచి ప్రహ్లాదుఁడాశ్చర్యపరతనొంద । స్వకృతగీతాదిశాస్త్రభాష్యంబులెల్ల
వేదతుల్యంబులైధాత్రి వెలయుచుండ । వాసుదేవేశులారున వ్యాసభీష్మ । స
దృశుడే కోజనార్దనస్వామి వెలసె ॥ క ॥ ధరలో నారాయణునకు । నరుగతినే
కోజనార్దనస్వామికి శ్రీ । నరహరిమహాశగఁడు । చ్చెరువుగసద్భక్తి మెఱ
యశిష్యుండయ్యెన్ ॥ చ ॥ అతఁడుసమస్తభూతబహిరంతర నావృతబోధమూ
ర్తియై । వితతసమాధినుండు నెడ వేల్పులు । సూచియితండు దొల్లియూ । శతధృ
తియో రమావరుఁడో శంకరుఁడో శుకుఁడో యటంచు నద్భుతమును బొందుచుండ
బరిపూర్ణతనొప్పెధరాతలంబునన్ ॥ క ॥ ఆనరహరిసద్గురునకు । శ్రీనాగోరా
మగురుఁడు శిష్యుండై విజ్ఞానంబునఁ బ్రత్యక్ష । శ్రీనారాయణుఁడన ప్రసిద్ధిని వ
హించెన్ ॥ శా ॥ రాజన్మాతులలోఁడఁబెంపెసగు వైరాగ్యోవరత్యాగులుం
వేజంబొప్ప సహాయులై మెఱయుసద్దివ్య ప్రబోధస్ఫురద్రాజాస్యన్స్వరియిం
చి మోక్షసుఖసామ్రాజ్యంబుతో నొప్పె నా । గోజీరామగురుండు పండితులు
గోర్కుల్ దీఱసేవింపఁగన్ ॥ క ॥ ఆనాగోరామునకున్ । శ్రీనారాయణునకజు
ని దెలుపునభక్తుం । డై నెగడ నెల్లదిక్కులఁ । గోనేరుగురుండుతత్త్వకోవిదుఁడ
గుచున్ ॥ శా ॥ ఆకాశీతల సేతుమధ్య కలితజ్యాధీశ్వరోర్వ్యధివర్శ్వి కోటి రమ
ణీప్రభార్చితనిజాంఘ్రి ద్వంద్వపంకేరుహుండాకాశాదిసమస్తతత్త్వసము

*సేవాది శ్రీయను స్థలమునందు సేవానిధి
శ్రీయని వేఱొక పాఠముగలదు*

దాయాతీత విశ్వేశుఁడై। శ్రీకోనేరుగురుండు మోక్షవరలక్ష్మీకాంతుఁడై
రంజిల్లెన్ ॥శా॥ ఆ కోనేరుగురూత్తముం గొలిచి దివ్యాధ్యాత్మ యోగంబు
దా। శ్రీకల్యాణగుణప్రసిద్ధుఁడగుచున్ శ్రీరుద్రమహాదేవలో। కైకాచార్య
డు సంగ్రహింపఁ జేసెనతి సౌఖ్యంబొప్ప సాందీపునిన్। శ్రీకృష్ణుండు భజించి విద్య
లానరం జేకొన్న చందంబునన్ ॥సీ॥ అఖిలభూతంబుల నాడించుమాయను సొం
పుగా నెవ్వఁ డాడింపుచుండు। గురుజనంబుల కెల్ల గురువులై తగువారిహరుల
కెవ్వఁడు గురువగుచుచుండు। వివిధలోకంబుల వెలుఁగించు వెలుఁగుల మించి
యెవ్వఁడు వెలుఁగించుచుండుఁ। ప్రభువుల కెల్ల సత్ప్రభువైన బ్రహ్మకుఁ బ్రభుఁడౌ
చు నెవ్వఁడు పరఁగుచుండు। సగుణనిర్గుణరూపుఁడై నెగడుచుండు। నమ్మహాదే
వగురువ యనభిమతింప। సకలనిగమాగమాంత శాస్త్రంబులోపలవనఁగ మము
బోంట్లకు నుతింపనలవియగునె॥ గీ॥ అమ్మహాదేవగురు చరణారవింద। పరప
రాగాంశ భజనతత్పరుఁడఁ బగలు। రామపంతుల కులజాత రామమంత్రి। మా
కిలిమ్మాంబికా ప్రియాత్మజుఁడ నేను। * * * * ॥క॥ శ్రీరామనామమంత్రా

⋙ *షష్ఠ్యంతములు, * ⋘

కారుణకునసంగనిర్వికారునకు మహా। కారునకు నిజస్థితాహం। కారునకజ్ఞాన
భూమికాదూరునకున్ ॥క॥ ధీరునకు భక్తజనమం। దారునకు నిరంతరాత్మ్యాదా
రునకు నిరా। ధారునకు సకలజగదా। ధారునకు ననాద్యఖండితశరీరునకున్ *
క॥ వ్యాపకునకుఁ ద్రిశరీరా। లేపకునకు నిజస్థితావలేపకునకుధీ। దీపకునకు
సచ్చిత్సుఖ। రూపకునకనంత విశ్వరూపాత్మునకున్ * క॥ శ్రీమద్దత్తాత్రే
యమ। హామునిసదృశునకు శ్రీమహాదేవ గురు। స్వామికిఁ దత సర్వాంత
ర్యామికి విజ్ఞానభూమి కారామునకున్ * వ॥ సమర్పితంబుగా నాయొన
ర్పణంబూనిన శ్రీసీతారామాంజనేయ సంవాదంబను వేదాంతగ్రంథంబునకుఁ
గథా ప్రారంభం బెట్టిదనిన॥ .... *

కైలాసపర్వతాభివర్ణనము-

॥క॥ శ్రీసుఖద శుద్ధసత్త్వావాసము శివపార్వతీనివాసము సుమహా। భాసమవా
భాసము కై। లాసము దనరారుఁ జిద్విలాసంబగుచున్ ॥ వ॥ అదిమరియు నా
దిమధ్యాంత విహీనంబును స్వజాతీయ విజాతీయ స్వగత భేదశూన్యంబును ని
త్యాపరోక్షస్వప్రకాశాపహసితానంత కోటిసూర్యచంద్రానలాలోకంబు
ను వేదశాస్త్రపురాణేతిహాసాగమాగమ్యంబును బహువిధవర్ణ ధర్మైక
మగుణనామరూప వికారశక్తివిరహితంబును బ్రహ్మేంద్రాద్యమరాసురో

రగగరుడగంధర్వకిన్నరకింపురుషసిద్ధసాధ్యవిద్యాధరచారణాప్సరోయక్షగుహ్యకభూతఖేచరదేవర్షిబ్రహ్మర్షీశ్వరయోగీశ్వరమునీశ్వరయతీశ్వరకవీశ్వరాద్యుపాస్యంబును నిత్యనిర్గుణనిర్వికల్పనిర్వికారనిరాకారనిరంజననిర్విషయాతీంద్రియావాఙ్మానసగోచరాప్రమేయశుద్ధబుద్ధముక్తకేవలాఖండసచ్చిదానందమయంబునైనతురీయాతీతపరతత్త్వకైలాసంబునవ్యక్తమహదాదిసప్తావరణపరివేష్టితంబును జతుర్దశలోకకంపిరసుందరంబును సార్వభౌమాదిహిరణ్యగర్భాంతానన్దఖండశైలభాసురంబును భానుసోమనక్షత్రతారాగ్రహపావకసౌదామన్యాదివివిధతేజోరత్నశకరిలంబును బ్రవిమలవైరాగ్యోపరత్యేకాంతాత్యంతముముక్షుతాధిక్యకాధ్యాత్మానందజీవాభిషిక్తనిర్మలనిశ్చలతాకలికాకలితఫలితసహ్యామకర్మోపాసనాయాగయోగజపతపస్సత్యశౌచదయాశీలవ్రతదానాదినానావిధానేకమహాద్యానవిరాజితంబును బుష్పోపేతనిగమాగమాంతకల్పలతావిలసితంబును షడ్విధసమాధిసౌధవిభ్రాజితంబును బరమాధ్యాత్మవిద్యానందజలాభిషిక్తనిర్మలచిత్తవృత్త్యంగణశమదమోపరతితితిక్షాశ్రద్ధాసమాధానామానిత్వాదంభిత్వాదికల్యాణగుణమణిగణరంగవల్లీప్రకాశితంబును నిరతిశయకైవల్యభాండాగారశోభితంబును ఫలకామనాభావస్వభావనియతకర్మాచరణచిత్తశుద్ధిసర్వకర్మపరిత్యాగగురుభక్తివేదాంతశ్రవణమనననిదిధ్యాసనజ్ఞానాదిసోపానసమన్వితవిజ్ఞానరాజమార్గలలితంబును బంచాక్షరీమహామంత్రమాణిక్యతోరణాలంకృతంబును బ్రణవనాదమంగళవాద్యరవపూరితంబును నగుతురీయమహాస్థానమంటపాంతరంబున సర్వోపనిషత్సారభూతబ్రహ్మాత్మైకత్వదర్శనరూపోంకారసింహాసనాసీనుండై శుద్ధసత్త్వప్రధానమాయామయదివ్యశోభనవిగ్రహుండును సర్వజ్ఞత్వసర్వేశ్వరత్వసర్వాంతర్యామిత్వసర్వస్రష్టృత్వసర్వరక్షకత్వసర్వసంహారకత్వాద్యగణితసమగ్రసుగుణపరిగ్రహుండును సత్యజ్ఞానానందస్వరూపకుండును సర్వవ్యాపకుండును దేవదేవుండు నునగు శ్రీమహాదేవుండు మూర్తిమంతంబులై చతుర్వింశతితత్త్వంబులును నిచ్ఛాజ్ఞానక్రియాదిశక్తులును హృషీకేశ్వరవాణీశ్వరసురేశ్వరనందికేశ్వరభృంగీశ్వరవిఘ్నేశ్వరకుమారాదిప్రమథగణాధీశ్వరులును బ్రాహ్మీమాహేశ్వర్యాదిసప్తమాతృకలును స్వసాన్నిధ్యంబున నిజకరుణాకటాక్షవీక్షణంబునపేక్షించి కొలువన్ స్వస్వరూపావలోకంబు సేయుచు నాత్మారాముడై యున్న సమయంబునఁ దదీయవామార్ధశరీరిణియుఁ బరాపరప్రకృతిస్వరూ

ణియునిఖిలజగదుపాదానకారణభూతయు నఖిలలోకైకమాతయుఁ ద్రి
భువనగేహినియు విశ్వమోహినియు ధీముఖజ్ఞానవిజ్ఞానలోచనయు విషయ
...క్తధరయు విచారమందస్మితయు నిర్మమతానిరహంతాహస్తయు యోగ
...ధస్తనియు సందేహామధ్యయు సంసారచక్రనాభియు రాగద్వేషజఘన
...ముఁ గామలోభోరుయుగళయు సంకల్పవికల్పచరణయుఁ గాలానుతక
...యానయు వేదాంతవిద్యావ్యసనవసనోపరతి కంచుకధారిణియు రజ
...త్త్వతమోగుణగ్రంథినీవీబంధకంచుకబంధవేణీబంధసుందరయు ఫలత్యా
గపూర్వక వర్ణాశ్రమోచిత ధర్మానుష్ఠానేశ్వరప్రణిధానాచార్యోపాస
...క్రియాత్మవినిగ్రహాస్తిత్రప్రజత్వాదిసాత్త్విక గుణభూషణాలంకారిణియు
...గ్ధవాసనావాసితయు నిత్యానపాయినియు దేవదేవియు నను శ్రీమహాదే
...యతి ప్రీతిపూర్వకంబుగాఁ జతుర్విధశుశ్రూషలు గావించుచు సేవించు
...చు బూజించుచు భావించుచు నమస్కరించుచు నారాధించిన బ్రసన్నం
...యై మెచ్చి నీకు నెయ్యది యభీష్టం బిచ్చెదననుడు మనినసంతోషభరితచిత్త
మైయున్న ...తకాశిని చిఱునవ్వునవ్వుచునిట్లనియె ॥ గీ ॥ ప్రాణనాథ తనమప
...నిగొల్పుటకంటె । వేఱెపనులు గలవె చానునుతికిఁ । గాననీదుసేవ గావిం
...మయుఁ గాని యొండుకోర్కె లేదఖండమూర్తి ॥ గీ ॥ అయిననీకభీష్టమగు
...మిచ్చెదమని । యానతిచ్చితి రిమహాత్మ యిపుడు । గాన నాకు నెల్ల మానవు
...కు మేలు గలుగ నొకటియడుగవలసెననఘ ॥ క ॥ నిఖిలకలుషసంతుయకర।
...ఖిలాభీష్టప్రదంబ నిత్యావ్యయమై । తృప్తఖదము జగదధిపత్యాభి। ముఖకరమగు
...మంత్రరాజముఁ గృపఁ జెపుడా। ....।

శివుఁడు పార్వతీదేవికి రామనామప్రభావంబు దెలుపుట.

॥గీ॥ అనిన విని నవ్వి గిరిజకిట్లనియె శంభుఁ। డడుగరాని రహస్యార్థ మడిగి
తివి। నగనదిమదీయ నిత్యపమకుపదార్థమైన నెఱిఁగింతునీకు నెయ్యంబుతో
...॥గీ॥ శ్రీమనోరామ శ్రీరామ రామ రామ। యనుచు రమియింతు రాముని యం
...। రామనామము వరానన సహస్రనామతుల్య। మట్లుగావున దీని నీవు ధరిం
...॥క॥ ఆదిపరబ్రహ్మప్రతి। పాదకమత్యంత పరమపావనము సుమీ। యీదివ్య
మంత్రరాజము। మోదితధర్మార్థకామమోక్షప్రదము ॥క॥ సత్యజ్ఞానా
...నంద। ప్రత్యగభిన్నాత్మునందు బ్రహ్మవిబుధుల్। నిత్యము రమింపుచుండఁగ। గా
...త్యాయని రామపదముగలిగె బరువనుకు ॥ తే॥ గీ ॥ రామపదవాచ్యుఁడాదినారా
యణుఁడె। యతనికిని నాకు భేదమింతయు నగలుగ। దద్దయా బ్రహ్మమయులమ

ట్లగుటవలన । నింతవాయందనేలాచరించి వినుతించిన స్వామితన్మంత్రాధిష్ఠాన
రామ నామ । మెంతపాపంపం బెట్టిదియొజింగింపుండనిన నొక్కింతవిచారిం
చాంజాలండనంగ ॥ దత్త, పరమేతిహాసంబుగలదందు శ్రీరామతత్త్వంబతిస్ప
లంబును । నారీమణియు తిరహస్యంబుగావున నెవ్వరికిగోచరంబుగాకుండు
రమహోఘంబు లేక జెప్పెద వినుమని శ్రీమహాదేవుండప్పార్వతీదేవికిట్లనియె*
నశశ । తము

——* రామాయణకథాసూచక *——

బులవరత నారాయణుండాతఁ డక్షణపరాయణుండు లోకోపకారార్థ
పాపత | శ్రీరామచంద్రుండయి క్షితిపయి నవతరించి । ప్రేమతోసీతను బెండ్లి
పాత్ర
డి | సాకేతపురమున సంభ్రమించుచునుండి జగములరక్షింపజననివర
సె । జనకునివాక్యంబు సమకూర్చ వెలింపఁదమ్ముఁడు భార్యయుఁదానుఁగూ
డి | తాపసులవేషములు దాల్చి తాల్చిమీఱ | దండకారణ్యభూములఁదగఁజ
రించి | సకలరాక్షసగణములసంహరించి | యరిగిసీతానిమిత్తమయి యంత
మీఁద ॥ మ॥ రణభూమిం దగరావణాసురు సపుత్ర భ్రాతృబంధూరువా | రణ
గంధర్వాశతాంగయుక్తముగశస్త్రశ్రేణి చేఁద్రుంచిల | క్ష్మణసుగ్రీవహనూమ
దాదియుతుండయి కాంక్షించి సీతావధూ | మణితోవచ్చినయోధ్యకార్యలు
నుంపంబున్ కారూఢుండయి ॥ తే - గీ ॥ ఇట్లనుసుదెంచిరాముఁడుహితపరో
హి । తార్యబాంధవనదివభృత్య ప్రభృతులు । ననుజులనుగోసల్యాత్మజుఁడయి
జనకజాభి | యుక్తుఁడయి యంతఁబట్టాభిషిక్తుఁడయ్యె ॥ సీ॥ శృంగార మే
పారసీతాంగ నామణిమునిని జవామాంకమున వసింపఁ । దనపాదుకలుశి
రంబున మోచి ముందరహను మంతుఁడతిభక్తిననుసరింప | ధవళాతపత్రమా
తతధనుర్బాణముల్దాల్చిలక్ష్మణుఁడుకయి దండనలర | నానిరుగడలవింజామ
రంబులుపూనిభరతశత్రుఘ్నులుపరిఢవింప | ననుపమోజ్జ్వలరత్న సింహాసన
మున । నమరఁగూర్చుండి కోటిసూర్యప్రకాశుఁ । డయివసిష్ఠాదిమునిసమూ
హముల చేతఁ | జెలఁగి రాముండు పట్టాభిషిక్తుఁడయ్యె॥

వ * ఇట్లుపట్టాభిషిక్తుండయి శ్రీరామచంద్రుండుహితపురోహితామా
త్య సుహృద్విద్వద్బ్రాహ్మణ దాసదాసీజనంబులకును నానాదేశాధీశ్వరు
లకును విభీషణసుగ్రీవజాంబవత్సుషేణనలనీలగజగవయగవాక్షగంధమాద
నాదులకును వంది మాగధ పాఠకలోకంబునకును దక్షిణవారల కందఱకును
నోరథగఖులు దిఅంచగిన రథతురగవారణ గోభూహిరణ్యాగ్రహారరత్న
వ్య వస్త్రాభరణ గంధమాల్యాదులొసంగి సత్కరించి యంతటఁ దనపురో

భాగవతియుఁ బుణ్యకీర్తియు నిటలతటఘటితాంజలియును గృతకార్యుండును నిరాకాంక్షుండును నిత్యానిత్యవస్తువివేకయుక్తుండును సకలవిధైహికాముష్మికభోగవిరక్తుండును శమాదిషట్కసంపత్తియుతుండును ముముక్షుతాసమన్వితుండును మహాబుద్ధిమంతుండును నైన హనుమంతుం గనుంగొని కరుణారసంబు పొంగారఁ జనకజాంగనామణి నెమ్మొగంబుఁ జూచి మనకు నిత్యభక్తుండును బరమభాగవతశిఖామణియు నైనయితని కిమ్మద్దివ్యతత్త్వస్వరూపం బుపదేశింపు మనిన బంగారంబునకుఁ బరిమళంబు గలిగిన తెఱంగున నుప్పొంగి మందస్మితముఖారవిందయయి విశ్వమోహినియైన సీతామహాదేవి యాంజనేయునికభిముఖియై యిట్లనియె॥ ...

—*సీతాంజనేయసంవాదము*—

మ॥ సుమతీ రాముఁడు నిర్వికారము సదాశుద్ధంబు బుద్ధంబదిం । త్యను వాచ్యం బతులం బతీంద్రియము సత్తామాత్రముగా స్వప్రకా । శము నిర్ద్వంద్వము నిర్వికల్పమజముగా సత్సంవిదానందరూ । పము మూర్తంబజరంబు కేవలపరబ్రహ్మంబు చింతింపఁగన్ ॥ క॥ అవికారుఁడయ్యుఁ గనకము । వివిధాభరణంబులగు నవిధమున నితఁడే । దివియయి భువియయి రవియయి । కవియై సర్వాత్ముఁడయి ప్రకాశించుఁ బరగన్ ॥ క॥ త్రిగుణాత్మికయై యనిశము । జగములు పుట్టింపఁ బెంప సమయింపఁగాఁ । దగు మూలప్రకృతి యనే । నగుదుఁ జుమీ సత్యమగు మహాగుణశాలీ ॥ క॥ అమలుఁడగు నితని సాన్ని । ధ్యమువలన సృజింతు జగమంత్రితనై యి । ట్లమరబుధులచేఁ దత్స్ర । ష్టము గల్పింపఁ బడు నీయ । సంగునియందున్॥ ... ...

వ॥ అది యెట్లనిన నాకర్ణింపుము అయోధ్యానగరంబునన్ అతినిర్మలంబయి నరఘువంశంబునం జనితనిజజన్మంబును విశ్వామిత్ర సహాయత్వంబును దన్మఖరక్షణంబును నహల్యాశాపశమనంబును హరధనుర్భంగంబును మత్పాణిగ్రహణంబును బరశురామ పరాక్రమభంజనంబును బురప్రవేశంబును దండకారణ్యగమనంబును విరాధవధంబును శూర్పణఖా కర్ణనాసికాచ్ఛేదనంబును ఖరదూషణ త్రిశిరః ప్రముఖ రాక్షస ఖండనంబును మాయామారీచమరణంబును మాయాసీతాపహరణంబును జటాయుకబంధమోక్షలాభంబును శబరీపూజనంబును సుగ్రీవ సమాగమంబును వాలివధంబును సీతాన్వేషణంబును సముద్రసేతుబంధనంబును లంకానిరోధంబును భీమసంగ్రామంబున భ్రాతృపుత్రపౌత్రబాంధవహితజనాది సహితంబుగా రా

వధ సంహరణంబును విభీషణ రాజ్య ప్రదానంబును బుష్పకారోహణంబును
మత్సమేతంబుగా సాకేతపుర గమనంబును రాజ్యాభిషేకంబు మొదలుగా
గల కార్యంబులన్నియు నాచేత నాచరితంబులయ్యె నట్లగుచుండ నిర్వికారుం
డఖిలాత్మకుండయిన యీ రామునియందజ్ఞానులచే నారోపింపఁబడుఁగాక న‖

ఉ‖ రాముఁడు నిర్వికారుఁడు నిరామయుఁడవ్యయుఁడచ్యుతుండు నిష్కా-
ముఁడతీంద్రియుండజుఁడకర్తయభోక్తయసంగుఁడంతరా | రాముఁడు నిర్వి
కల్పుఁడు నిరంజనుఁడద్వయుఁడయిన యాపరం | ధాముఁడుగాని యాసుగుణ
ధాముఁడుగాఁడు సమీరనందనా ‖ క ‖ మాయాగుణానుగతుఁడయి | పా
యక నానావిధ ప్రపంచం బితఁడే | సేయుననితోఁచు నేమియుఁ | జేయఁ
డసంగుండకర్త సిద్ధము వత్సా‖ ... ... *

వ‖ అనినవిని హనుమంతుండు సీతాదేవికిట్లనియె-

గీ‖ రామచంద్రుండు తారక బ్రహ్మమగుట | సత్యముగఁగాని యిమ్మహా
సర్వమయుని | సులభముగఁగాంచు పరమ సుసూత్రమెద్ది | నాకెఱింగింప
మ్మ లోకయికజనని‖ ... ... *

వ‖ అనినవిని నవ్వుచు సీతాదేవి హనుమంతునకిట్లనియె-

గీ‖ ప్రత్యగాత్మస్వరూపుఁడయి పరగుచనకు | రమణఁబరమాత్ముఁడయిన
శ్రీరామునకును | సమరసైక్యాను సంధాన సరణి యెద్ది | యదియ యోగం
బు సదుపాయ మాంజనేయ‖ ... ... *

వ ‖ ఆయోగంబభ్యాసయోగంబు - జ్ఞానయోగంబన ద్వివిధంబై యొ
ప్పు - నందభ్యాసయోగంబు ప్రాణాయామంబన విలసిల్లు - నదియుఁ బ్రాకృ
తంబును - వైకృతంబును - కేవలకుంభకంబు - ననం ద్రివిధంబయ్యె - నందు
ప్రాకృతంబు మంత్రయోగంబు - వైకృతంబు లయయోగంబు - కేవలకుం
భకంబు హఠయోగంబు - నీత్రివిధప్రాణాయామయోగములకు - యమని
యమాసన ప్రాణాయామంబులు పూర్వాంగంబులు - ప్రత్యాహారధ్యా
నధారణా సమాధులుత్తరాంగంబులగు - నందహింసా సత్యాస్తేయ బ్రహ్మ
చర్యాపరిగ్రహంబులు యమంబులు - శౌచతపస్సంతోషస్వాధ్యాయేశ్వ
ర ప్రణిధానంబులు నియమంబులు - వీరాసన - స్వస్తికాసన - పద్మాసన -
యోగాసన - కూర్మాసన - భద్రాసన - సిద్ధాసన - సింహాసనాదికంబులగు -
చతురుత్తరాశీత్యాసనంబుల - నీమూఁడింటినభ్యసించి - యంతటఁ బ్రాణ
నిరోధంబు సేయందగు - నందు స్వభావనిర్గత రేచక - పూరక కుంభక క్రమం

బులచేత - నేకవింశతి సహస్ర షట్ఛతాధిక సంఖ్యజప మంత్రానుష్ఠానంబు
మంత్రయోగంబు - ప్రతిదివస సాభ్యస్త రేచకాది త్రివిధానిలక్షయమనపూర్వ
కంబుగాఁ - బ్రాణవృత్తియందపానంబును - నపానవృత్తియందుఁ బ్రాణం
బును - లయంబుగావించుటలయయోగంబు - మూలబంధోడ్యాణబంధ
జాలంధరబంధపూర్వకంబుగా - రేచక పూరకంబుల నుడిగిఁ బ్రాణాపా
నంబుల రెంటిని రేయింబగలొక్కచందంబునఁ గుంభించుట హఠయోగంబిది -
త్రివిధ ప్రాణాయామంబు - విషయంబుల వలన నింద్రియంబులమరలించుట
ప్రత్యాహారంబు - సగుణనిర్గుణాత్మకవస్తుచింతనంబు ధ్యానంబు - మూ
లాధారాది దేశంబులఁ జిత్తంబు నిలికట్టుట ధారణాయోగంబు - నిర్మలని
శ్చలచిత్తవృత్తి నిర్గుణ బ్రహ్మత్వంబు సంపాదించుట సవికల్పనిర్వికల్పాత్మ
కసమాధియోగం - బిట్లష్టాంగ యోగంబు ప్రకాశించు - నదియ పరిపక్వచి
త్తులకు యోగ్యం బిది - యణిమాద్యష్టైశ్వర్యములనొసంగుచు - నాత్మజ్ఞా
నంబు ప్రకటంబుగాఁ జేయు - మఱియుఁ బ్రవిమలచిత్తులకు - జీవబ్రహ్మైక్య
జ్ఞానమాత్రంబునిచ్చు - నతిసులభం బయిన విజ్ఞానయోగంబు - రాజయో
గంబనంబడు - నీరెంటికిఁ శ్రీరామచరణకమల భక్తి కారణంబు - దానికివై
రాగ్యంబు మూలంబు - వినుము * శా॥ ప్రత్యగ్భావ గమంబుఁ బావనమున
భ్యాసంబుగావింపఁగా । నత్యంతోరు సుఖంబు ధర్మమతిగుహ్యంబుత్తమం
బాద్యమై । ప్రత్యక్షావగమసిద్ధమాదిము నిరాటంకం స్తుత్యము నవ్యయము । ని
త్యానందము రాజయోగము మహానిర్వాణమార్గంబగున్ ॥ గీ॥ రాజగుహ్య
మైన రాజయోగంబును । శ్రద్ధధానులగుచు జనములెల్ల । సంశ్రయింపలేక
సంసారవనధిలో । మునుఁగుచుండ్రు గురువిమూఢులగుచు ॥ క॥ ఈ రాజయో
గమార్గం । బీరేడు జగంబులందు నెవ్వరెఱుఁగరా । త్వత్కామలసదహం
గా । పారకృపాయుక్తుల మనభక్తులు దక్క ॥ గీ॥ రాజయోగంబు ముక్తి
కి రాజపథము । రాజగుహ్యంబు పరమంబు రాజవిద్య । యగుచు మూఁడు వి
ధంబులనలరుచుండు । సాంఖ్య తారకసత్ సమనస్కములనంగ ॥ గీ॥ తారకంబు
మనశ్శుద్ధికారకంబు । సాంఖ్యమాత్మస్వరూపవిచారకంబు । ననుభవజ్ఞానమ
మనస్కమట్లుగాన । నాద్యమిది గింతు మొదల నీవవధరింపు ॥ ఉ॥ తారక
ముగా భవాంబునిధి తారకమంబు జనసంభవాదిబృం । దారకసన్నుతంబఘ
విదారకమందిత రాగరోషసం । హారకముం బ్రధాన పరిహారక మాత్మసు
ఖానుభూతి వి । స్తారకమాగమాంతసువిచారకమౌట తనరారు మారుతీ ॥ క॥

తారకయోగముఁ దెలియఁగ । నేరక వేదాంతవాక్యనికురంబముచే । నూర
కవాదించుచుఁ జెడు । వారికి మోక్షంబు గలదె వాయుకుమారా ॥ గీ॥ రాజ
యోగంబుఁ బూని నిరంతరంబు । పటుగ నభ్యసింపఁగఁ బాలుమాలి । కొన్ని
వేదాంతయుక్తులు గూడఁబెట్టి । పలుక నేర్చిన బ్రహ్మానుభవము గలదె ॥ సీ॥
దారుణగాఢాంధకారంబడంగునె వసుధపై ఘృతదీపవార్తవలన । నాఁకొన్న
మనుజుని యాఁకలిదీఱునే ఘనపరమాన్నవర్ణనమువలన । నెఱిఁబేదవాని పే
దఱికంబు వోవునే ద్రవ్యప్రభావవర్తనము వలన । రోగపీడితుని బల్ రోగంబు
దీఱునే కలితౌషధప్రసంగంబువలన । జండిపడి బుద్ధిలో వెలినిండి మిగుల । దట్ట
మైనట్టి యజ్ఞానతమము దెగునె । తర్కితవిచిత్రశబ్దబోధంబువలన । ఫలిత
యోగానుభవదృష్టి వలనఁ గాక ॥ క॥ యోగాభ్యాసమువలన స । దాగతి దమి
తేంద్రియముల దర్పములడఁగున్ । రాగద్వేషాదులు చను । బాగుగ నాత్మ
సుఖానుభవముం గలుగున్ ॥ .... *

—— *తారక భావము,* ——

వ॥ అట్లు గావునఁ దారకయోగాభ్యాసంబు ముముక్షునకవశ్యకర్తవ్యం
బట్లగుటం దత్ప్రకారం బెఱింగించెద సావధానచిత్తుండవయి వినుము ॥చ॥ వన
రుచు నేమియుండి నని వానికి మిక్కిలి వెక్కసంబుగాఁ । దినియెడఁ బోయు వాని
కిని దీఱని సిద్ధుగ నెల్ల ప్రొద్దుఁ బై । కొనఁబడి యుండు వానికిని గొంకక రేవగలొక్క
రీతి మేల్కొని వసియించు వానికి నగోచరముల్ వరయోగలక్ష్యముల్ ॥గ॥ యు
క్తాహారవిహారుఁడు । యుక్తస్వప్నావబోధుఁడు యుక్తకర్మములన్ । యుక్త
విచేష్టుండగు ఘను । యుక్తునకుం బరమరాజయోగము సుఖమై ॥ సీ॥ వితత
మయి విజనమయి విమలమయి సుఖమయి పొసఁగు వివిక్తదేశమ్మునందు । సమ
భూమియందు నిశ్చలముగా మిట్టపల్లములు గాకుండఁ జేలవముగాఁగ । వరు
సఁ గుశాజినవస్త్రంబులను వు గాఁబఱిచి యొప్పుగ నానిపయిఁ గిరముగఁ । బూ
నిపద్మాసనాసీనుఁడయి యామీఁదఁగా యమధ్యమము నుగళము శిరముఁ । జక్క
గా నిక్కి దృక్కులు ముక్కు చక్కి । జిక్కఁ దక్కించి తక్కిన దిక్కుఁ గనక । మిక్కి
లి వశేంద్రియంబుల నుక్కఁ జేసి । ఫలితముగ యోగమభ్యసింపఁగవలయు ॥
మ॥ యతధీచిత్తమరుద్ధశేంద్రియతను వ్యాపారుఁడయి మానియై । హాః
కామాది వికారుఁడయి గతభయుండయి బ్రహ్మచారివ్రత । స్థితుఁడయి శాంత
మనస్కుఁడయి స్వగురుమూర్తి ప్రోక్తలక్ష్యార్థధ్యానం । గతియామధ్య యభ
భ్యసింపఁదగు యోగంబుం దలోద్యోగుఁడై ॥ క । ఏకాకియును నిరాశియు

నేకాగ్రమనస్కుఁడు నజితేంద్రియుఁ డత్యం । తైకాంతవాసియైనతఁడు । జే
కొని వరయోగమభ్యసింపఁగవలయున్ ॥క॥ మూరుతియూనియమంబులు । తా
రకసాంఖ్యామనస్కతత్త్వగులకసా । ధారణములగుచు వెలయుం । దార
కయోగులకతి ప్రధానములందుర్ ॥ .... *

—*పంచముద్రలు*—

క॥ వరునన్ఖేచరియసభూ । చరియనమధ్యమయనంగషణ్ముఖియనఁగా ।
వరశాంభవియనఁగలవీ । ధరలోపలముద్రలయిదు తారకమునకున్ ॥గీ॥ సద్గు
రూపదేశసరణిచేసి నైదు । ముద్రలను విశేషముగ నెఱిఁగి । యభ్యసింపవ
లయు నటమీఁదఁదారకం । బొందుఁబ్రణవనాదబిందుకళల ॥వ॥ అవియెట్లంటేని॥
గీ॥ కనులు మూసియైనఁ గనువిచ్చియైన భ్రూ । మధ్యనమునఁజూపు మలఁచని
లిపి । యూర్ధ్వముఖముగాఁగనొనరఁజూచునది । ఖేచరియనుముద్రికేశవ
ద్య॥క॥ లోచనములుగ రలింపక । నాచాగ్రోక్తస్వనాసికాగ్రంబెపుడున్ । గో
చరముగఁజూచిననది । భూచరియనుముద్రయగును బోధశరణ్యా॥ గీ॥ కనులు
సగముమూసి ఘననాసికామధ్య । సీమయందుఁ జూపు చెదరనీక । నిలిపి మీఁద
నున్న నిటలంబుఁ గాంచిన । మధ్యలక్ష్యమగుఁగుమారతిలక ॥గీ॥ కర్ణలోచన
నాసాయుగంబుమూసి । మలఁది భ్రూమధ్యమమునఁజూపులును మనము ।
నిలిపి వగ నాదబిందుచిత్కళలఁ గనుట । షణ్ముఖీముద్రయండ్రు సజ్జనులు వత్స॥
క॥ అరితర్లక్ష్యము బహిర । త్యంత విసిశ్చలదృష్టియసఁగ తపవన । స్వాం
తవికారము గలయది । వింతయగుచు నెప్పు శాంభవీముద్రయనన్ ॥ మ॥ అమ
రేంద్రార్చిత పూర్వవర్ణిత నితాంతస్పహిమధ్యల । క్ష్యములుద్యద్ద్వ
రమండలత్రయకళాసందర్శనాఖ్యాసయో । గ్యములీ రెంటను నాదబిందు
రుచిసాక్షాత్కారసద్ధేతుభూ । తములై యొప్పు నిరంతరంబలఘుతేజోధ్యా
నంబు గావిందినన్ ॥గీ॥ నాదబిందుకళలనయ మొప్పఁజూచుచు । నింద్రియ
ములమనమునిపుడుఁజేసి । సత్కవీశ్వరుండు స్వప్రకాశాత్మది । త్సుఖముఁ
గాంచుఁబరమసులభముగను ॥చ॥ లలితనినాదబిందుకళలన్ గుఱిచేసిన మా
నసేంద్రియం । బులు వెలిలోపలందిరుగఁబోవక వాసనచూచుచుండని । శ్చ
లమగు దేహమయ్యెడవిచారము చేఁబరమాత్మతత్త్వమున్ । సులభముగా నె
ఱుంగఁబడుసుమ్మిది చక్రనిత్రోవయారయన్ ॥గీ॥ నాదబిందుకళలనాదరిం
పనియోగి । యింద్రియములు మనమునిట్టునట్టు । పసువులిడఁగవానిఁబట్టజా
లకతుందు । నిట్టివాఁడుపరము నెట్టుగాంచు ॥సీ॥ గాలంబులేని చోఁజాలకా

గ్రణి చేతఁబాఱినజాలముల్పట్టువపనె । సరియుగిలేఁచోశప వాంతపనిచే
తఁజొక్కంపుపతనులు చిక్కవపనె । యోగాంబులేనిచో నాగిమావటనిచేఁ
గజరాజములుసరికట్టువపనె । తరువలలేనిచో మ్మగభూనినోదిచే ఘోరమృ-
గంబులు కొట్టుపపనె రాజితానందతారకరాజయోగ । పావనస
మాధిలేనిచోఁబరమశూన్య । తగ్గ వేదాంతవానతత్వగలచేత । నింద్రియ
మనంబులువినిగ్రహింపఁబపనె ॥క॥ జనమంజనంబుఁగైకొని । ఘనమగుధ
నమును నెలుంగకై వడినినిరం । జనతారకయోగనుచే । కొనిపరతత్త్వము
నుదెలియగుటివపనంతట ॥ గీ॥ పలలమునుజూపి డేగనుబట్టురీతి । నమృతస
మనాదబిందుకళావిభూతి । సుఖము నొందించి మఱిగించిపొక్కఁజేసి । యిం
ద్రియమనంబులను నిగ్రహింపవచ్చు ॥

—*నాదానుభవము*—

క॥ వేదముట్లుగాన నాదబిందుకళౌను । భవము వెగిపె మొదలబండితులను
దత్ప్రకార మెల్లగ నెఱిగించెద । విస్తరించి తెలియవినుమువత్స ॥ గీ ॥ సద్గురుప్రో
క్తముద్రచే శ్రవణయుగము । మూసియాలింపఁబ్రణవంబు ప్రోయు మొదల । జి
ణి యనుమనంతటఁ జిణిజిణియటంచు । మింది రెండవసారి ఘోషించుననఘ
॥ శా॥ కంటిన్నెమ్మది గంటి సద్గురుని సంక న్మెసిలోపుష్పాలా । ఱంటంబూజలోన
తుణనంచుగరమర్థిన్ దేహిదామున్నగా । ఘంటానాదము జేసెనోయన
నంకారంబుహృద్వీధియం । న్మటన్మోగియుఁ దారవంబుగతియామీఁ
దన్ విజృంభించుచున్ ॥ స్రగ్ధర ॥ కామక్రోధాద్యవద్యాతసగణ విజయా
కాంక్షనై పత్యగాత్మ । మన్నారాయణుండఁట విమలమహోదిత్యశంఖం
బునిండ । న్నేమంబారంగఁబూరించినగతి మొఱయుంజిత్కళాదర్శకంబై ।
భూమానందప్రదంబైస్ఫుటనిగమ శిరోభూషణోంకారమతన్ ॥ మ॥ నలువై
ప్రుందగుబ్రహ్మదండి నొకవీణాదండముంజేసి వ । జ్జలజాతంబుల మెట్లుగాని
లిపిపంచప్రాణముల్ తంత్రులయి । యలరంగాఁగొనముక్తికామినిసహా స్రా
రంబునందుండినిచ్చలువాయించెననంగనొప్పుబ్రణవస్వానంబుదానంతటన్ ॥
తోటకవృత్తము * అమృతాంగనబోధమయాత్మనిశ । ధ్వనినఃపవనం
బులు తాళముగా । నమరంగొనిపాడుచు వాడినయ । ట్లమలప్రణవారవమం
తఁదగున్ ॥సీ॥ సలలితేంద్రియగోపికలువరప్రీతి చేఁజనుదెంచతనుఁబొందిసం
తసింప । బ్రహ్మాండలతావిభాస్వదాధారాదికపికావళిమహావికాసమొంద ।
బ్రస్ఫుటీకృతపటుస్ఫుటఁ గుండలీంద్రుఁ డత్యానందకరము గా నాడుచుండఁ ।

బొందుగా భ్రూమధ్యబృందావనమ్మునఁ బ్రత్యక్షబోధ గోపాలమూర్తి ।
విమలమానసపవనహస్తముల చేతఁ । ఘనసుషుమ్నా మురళిలీలఁ జాల్చి మధుర ।
గాన మొనరించెనఁగ నోంకారమలఘు । వేణునాదస్వరూపమై వెలయునంత ॥

సుగంధివృత్తము ॥ ఘోర రాగరోష వైరి కోటి నెల్లఁ ద్రుంపఁగాఁ । గో
రియాత్మ గాముఁడుండ ఘోరసంగరార్థమై । భూరి భేరి కారవంబు భోరు
కొల్పినట్టులోం । కారనాద మొప్పు నంత గాఁగ సమారయంతటన్ ॥ మ ॥ అమ
రేంద్రాదులఁ గెల్చు సోంపలరు మాయాకాంత నాడింపగా । నమలాత్ముండ
గు నల్లమా ప్రభువఖండాత్మీయ విద్యామృగం । గము వాయించెనఁ గ్రమొప్ప
లలితోంకారస్వనంబంతహా । ద్యము చింత్యం బగుటలంబ వాచ్యము నిత్యానం
దమత్తుమారుతి ॥సీ॥ నిఖిలేంద్రియములను నీలకంఠంబు లత్యంతసంతోషనృ
త్యములు సలుప । ధర్మామృతార్ద్రీకృత మనోవనీస్థలీ శమముఖ సుగుణసస్య
ములిగుర్ప । సమరసానందనిర్ఝరము చేఁ దాపదావానలం బెల్లఁ జల్లాఱఁ బ
డఁగ । భ్రూమధ్యదేశనభోవీథిఁ జిత్ర శోభి విద్యుల్లతాతతులు వెలయుచుండఁ ।
సతతచిదాకాశమధ్య సంగతసమగ్ర । రాజయోగ సమాధి ధారాధరంబు ।
మోదవర్షంబు గురియుచు మ్రోసె నపుడు । ప్రణవ దశమని నాదమొప్పా
రనంత ॥ వ ॥ ఇట్లు - చిణీనాదంబును - చిణిచిణీ నాదంబును - ఘంటానా
దంబును - శంఖనాదంబును - వీణా నాదంబును - తాళనాదంబును - వే
ణు నాదంబును - భేరీనాదంబును - మృదంగ నాదంబును - మేఘనాదంబును
ననంబరగు దశవిధప్రణవ నాదంబులను - శ్రీగురూపదేశపూర్వకంబుగా శ్రు
తియుక్త్యనుభవంబుల చేత - నెఱుంగవలయు నంతియును ॥గీ॥ భూరినాదం
బ కారంబు పుణ్యపుష్ప । విమలబిందువులను కారము గఫేంద్ర । కళమకార
మీమూఁడును గలియఁగూర్చ । ఘనతరోంకారము గుసదాగతి సమీర ॥

వనమయూరవృత్తము * గౌరవయుకారమును కారము మకారం । బా
రయఁగఁ గూడి యొకయక్షరము నాదో । కారమనఁగా నిఖిలకారణము నై
ఘం । టారవము కీర్తి హృదయాబ్జమున మ్రోయున్ ॥ క ॥ హృదయసదన
మునఁ బొదలెడి । సవిమల నాదామృతంబు చవిగొనఁ గన్నన్ । మదిఁ గదలుచు
గుఱుగదు గలు । గదు మొదలిటి పదము మును ముగుదుఁ గుదయమై క॥ నాదము
నంచిత పరమా । హ్లాదము చిత్ప్రసాద మపగత గురుసం । వాదము గతభేదంబ
ని । వేదంబులు పలుకు వేదవేదాంతజ్ఞా ॥గీ॥ ప్రణవనాదరసామృతపానరతుని ।
విమలనయనములనిమిషత్వము వహింప । మనసు దేవాలయంబున మసికిమణిఁ

గీ। సలలితకళావిభూతిచే వెలయుచుండు * సీ॥ అనిమిషుండజరుండు నమృతుండు పటుశక్తిధరుండు సిద్ధుండు విద్యాధరుండు। యోగీశ్వరుండు సాధ్యుండింద్రుండును శుచిసమవర్తియును బుణ్యజనుండు భువన। పతియును వరసదాగతియును సుకృతార్థుండ భవుండనంతుండు నఖిలమిత్రుం। డతికళాశాలిమహాబుధుండు కవీశ్వరుండును సుమనోగురుండు ఘనుడు। హంసవాహనుండు నచ్యుతుండు శివుండు। పరమపురుషుండగుచుం బరంగుచుండు। బవనతనయ వినుము ప్రణవనాదామృత। పానతృప్తుండయిన మానవుండు ॥ గీ॥ ఆంజనేయయింకనంతబహిర్మధ్య। దృగ్విలోకితప్రదీప్తదితక। లావిభూతి యెల్ల భావించి చెప్పెద। నాదరించి చూడు మాత్మయందు ॥ గీ॥ కనులు రెండు గురుని యనుమతిం గొనిమూసి। బొమలనడుమ ద్విదళకమలమునను। విమలదృష్టినిల్పి శమలలితాత్ముండై। చూడవలయు లక్ష్యశోధనములు॥ … … ….. ….. ….. *

* చిత్కళాసాక్షాత్కారము. *

క॥ మనుపుగహృదయాకాశము। గనుపట్టుంజూపులకనుగన్నులవెంట। నాననదిమనమరిగాపునం। గనందగు నాకాశపంచకంబందుంగగ॥

వ॥ ఇట్లు తనలోచనంబులకుం గనుమూపు మేరగోచరంబయినహృదయాకాశంబునందు - కేవలనిరాకారంబయిన గుణరహితాకాశంబును - నిబిడసమ్మురనీరంధ్రగాఢాంధకారాకారంబయిన పరాకాశంబును - ప్రళయకాలప్రజ్వలజ్వాలాభీలదావానలాకారంబయిన మహాకాశంబును - వివిధవిచిత్రవితతాపరితాపరిమితద్యుతిభరితంబయిన తత్వాకాశంబును - బ్రచండమార్తాండమండలశతకోటిప్రభాభాసురంబయిన సూర్యాకాశంబును ననుపంచాకాశంబుల నవలోకింపవలయు - మఱియును * గీ॥ ఆంజనేయ వినుతదాకాశపంచక। మధ్యమమున వెలుంగు మహితకళల। చందమెల్లనీకు ముందుగా వినుపింతు। సందియములు మానిపొందు వాని, … …

సీ॥ మందాకినీసుధాసందోహదుగ్ధాబ్ధిసౌందర్యలహరులచందమునను। మందారమల్లికాకుందారవిందోరు చనదనపుష్పగుచ్ఛయముపగిది। నిందిరాసుందరీమందిరాంతమణికరండనిర్ఝరరుచిప్రతతిరీతి। నిందుభృన్నందిఫణీంద్రసంక్రందవకరిసింహగిప్రబృందములకాతి। హారనీహారడిండీరశారదాభ్ర। హీరకర్పూరతారకాకారకాంతి। కరణి నాకాశపంచకాంతరమునందు। మండితములగుచిత్కళామండలములు ॥ మఱియును * సీ॥సద్య

స్తమోనాశఖద్యోతమానసద్విద్యుల్లతా ప్రభా వీథివగివి ! హృద్యక్షపావే
ద్యఖద్యోతసందోహ విద్యమానద్యుతివితతికరణి । ఘోరాంధకారకృద్భ్యా
రినీలసవారివారివాహచ్ఛవి ప్రజమురీతి । నీల వయిఁదూర్య ప్రవాళాబ్జరాగ
ముక్తాఫలగోమేధికముతిభాతి । శుద్ధమాణిక్యమరకతశోణరత్న । తప్తప
యఃకుచుల చందమునహృదయ । మండితాకాశపంచకమధ్యమమునఁ । గా
నఁబడుచుండుఁజిన్మయకళలువత్స * శా ॥ చండాంశుప్రభలుట్టిపడ్డగతిభా
స్వచ్చిత్కళాకోటులు । ద్దండస్ఫూర్తులఖండఖండములునయితండోపతం
డంబులై । నిండారంగనుపట్టువేఁడియును హృన్నీరేజమధ్యాందితా । ఖం
డాకాశపరంపరాంతరము లన్యమ్యంబులయ్యెఁ దటన్ * సీ ॥ తరుణబోధా
రుణోదయదీప్తి నజ్ఞాపకరుతమ నుజ్జహృన్నహాలనడఁగ । ఫుల్లషడ్జలజాత
ములమీఁదనిక్కి హంసము త్రివేణీసంగమమున మెలఁగ । విను తేంద్రియేందీవ
రములెల్లముకుళింపమనమును శశిసుఖవనధిజాల । సలలితజ్ఞానవిజ్ఞానకోకం
బులన్యోన్యసంగతములయి యనఁగి పెనఁగ । నాతతాజాండపిండాండ జాత
ములను । బూని వెలిఁగించు పటుతరస్ఫూర్తితోడ । ఘనతరాంతర్హృదా
కాశమున వెలుంగు । నుండితాఖండచిద్భానుమండలంబు ॥గీ॥ సకలకర్మ
ములకుసాక్షియైస్వప్రకా । శతఁ దమోఘున్నఁడగుచుఁ జక్షురాది । కప్రవ
ర్తకత్వగరిమభాసిలుసత్స్వ । భావుఁడగుచుఁ జిద్విభావసుండు ॥క॥ భ్రూ
మధ్యోన్నయుశయిలము । పయి మొకలం దోఁదియంతఁ బ్ర విమలహృదయ ।
వ్యోమారూఢుండింద్రియ । తామరసానందకరుఁడు దానయి వెలుఁగున్॥

సీ॥ అంతకుమున్నెనీవపరోక్షవిజ్ఞానచక్షువుల్ దెఱచియజ్ఞానమోహ ।
నాంగితాదాత్మ్యరూపాలింగనముమానిచయ్యనఁదనువనుశయ్యడిగ్గి । చారు
వయిరాగ్యవిజ్ఞానోపరతులచే మానసస్నానకర్మములుదీర్చి । యనిశంబు
భఁథేంద్రియప్రేరకుండెవ్వఁడా దేవసవితృమహాప్రకాశ । మెలమి నేనంచు
లోచనాంజలులచేత । ఘనతరానందబాష్పకార్ఘ్యంబులిచ్చి । మొదలసందే
హమందేహముఖవగప్ర । గాశమొనరించియంతవానందమలర ॥క॥ మానజపము
నిర్వృతి । ధ్యానముఁగావింది యక్రియాత్మార్చనముం । బూనియొన
రిందివిరఖం । డానందంబనుభవింపుమయ్యమహాత్మా ॥ గీ॥ అట్లఖండసుఖా
మృతావాప్తిఁజెంది । చిత్తవిశ్రాంతితాం బూలసిద్ధిఁగాంచి । మురిసి యస
మానమూర్తివయి ముక్తికాంత । తోవినోదింపవయ్యవాతూలతనయ॥

సీ॥ కామాదిఖగముల గజిబిజులడఁగ దేహాత్మాభిమానారణ్యఁడ స్తిమిం

ప । సలయవిక్షేపకషాయరసాస్వాదధీంద్రియాజ్ఞములు నిగించుచుండ. । విల
సదాత్మాకారవృత్తికయిరవజాతమింపొంది వికసింప నెఱకమ్ములవు । [లనుచ
క్రియుగమునకతి దోయోగము గల్గఖండవిజ్ఞాననక్షత్రతతుల । తెలివి వెల్వొలఁ
బోవనిమలమనస్స । కోరతృష్ణానలంబు చల్లారనట్టి । ననితరముగ హృదా
కాశమున వెలుంగు । మండితాఖండచిచ్చంద్రమండలంబు॥ ... *

వ ॥ అయ్యవసరంబున - సుషుమ్నాంతఃపురంబున - నప్రమేయతురీయశయ్యాతలంబున - హంసయానయు - దుర్నిరీక్ష్యకళాభాసమానయు - మూలాధారమణిపూరక కింకిణీసమన్వితయు - స్వాధిష్ఠాన కాంచీకలాపయు - హృదయకీలితానాహతరత్న భూషితయు - గంరవిభ్రాజితవిశుద్ధమంగళసూత్రాలంకృతయు - భ్రూమధ్యప్రకాశమానసహస్రదళద్విన ఫలాలాటికాశోభితయు - సూర్యచంద్రమండల తాటంకయుగళ విరాజితయు - ధగద్ధగాయమాన సౌదామనీలతాశరీరిణియు - శుద్ధసత్వమ మాలావృతయు - సచ్చిదానందస్వరూపిణియు - నయినముక్తికాంతను - యోగజ్ఞానకరంబుల గాఢాలింగనంబు చేసి - నానావిధప్రణవనాదంబులను - కంకణమేఖలాదులంజీరశింజితగళరవమణితాద్యారవంబులు చెలంగ పిచారజనితజ్ఞానానందరసమధురాధరామృతంబను భవించుచుం - బరమశయనంబను దొలుచెమట వ్రేపమ- నిర్నిద్రాతురుద్రముద్రాలక్ష్య దృగ్వచనను సోభావజ్ఞానంబుల నేకరూపంబులుగా వించి - వితతాపరిమితానుపమిత పరమానందపరిపూర్ణఖండవును - సమాత్మకఖండవును - సంస్పృష్ట్యాంతమపూర్ణస్థానమైనను - సంతతీతానంతకలానుకూలుంచినను - బ్రహ్మాండవునయి - యానందింపుము ॥ గీ ॥ ఆత్మపతిమెచ్చి గియుంచనంతకపతి । సుఖములను జెలంగిసు రుచిరాత్మ । నమరతలను భోంగిసంస్ఫురణకానుతే । రాజభోగివశముగా జయోగి ॥ గీ ॥ ఫాలముననుదృష్టిపఁయుగండలీంద్రుమంచు । మ సకమునఁజంద్రమండలంబు । నమరనమృతమయుతహాత ధమర్కామార్థ । పఁడదఁమా త్రిపురహారుఁడవటచు ॥ చ ॥ తొలుతననాదికాలకృతదుష్కృతపుణ్యవిమిశ్రకమర్మకౌ । టులను సమిచ్ఛయంబులఁ గడున్ప్రసితంబుగఁ జేయుచున్నను । జ్వలనఖండ చిద్వరసువర్ణమయామలదివ్యవహ్నిమం । డలము వెలుంగు నంతటపిడంబితహృద్గగనాంతరంబునన్ ॥ మ ॥ ఉగురాగాదిగుణాజసంఘమును నాదోంకారమంత్రంబుచే । తగయుబాహ్వధిందియాత్మ విపయేధ్మశ్రేణితోఁగూడఁజై । చ్చైర నానావిధ వాసనాజ్యములతోఁజివ్వహ్ని

మధ్యంబునఁ । వఱసన్నేలిదిసౌఖ్యసోమరసపానంబంతఁగావింపవే ॥గీ॥ అమ్మహోజ్జ్వలసూర్యసోమాగ్నిమధ్య। సీమయందంతఁగనుపట్టుశీతధామ। చండధామానలాత్మకాఖండధామ । మండితాదిహిరణ్మయమండలంబు॥

వ॥ అనిమఱియును ॥సీ॥ మహనీయవయిశాఖమధ్యాహ్నకాండసంకలితమార్తాండమండలముపగిదిఁ । జారునన్మలశరత్సమయరాకాసముజ్జ్వలపూర్ణచంద్రమండలముభంగిఁ ॥ గ్రీష్మహేమాభిదీప్తజ్వాలికాజాలపిలయకాలాగ్నిమండలమురీతి । నీలతోయదమధ్యనిర్గతకమనీయ విలసత్సౌదామినీలతికభాతిఁ । బరగనీవారశూకంబుకరణిసూక్ష్మ । మైపిమల మైయవర్ణమ్మయి ప్రమేయ । మైయదంశ్య ప్రకాశ మైయలరుచుండుఁ । జండగుచులహిరణ్మయమండలంబు॥క॥ అదియాపోజ్యోతియనం । గదలకద్వాదశమునదనరు కలయామిఁదఁ । మొదటిటి వెలుఁగు వెలుంగున । ల్లదియాత్మారామతత్త్వ మగు ననిలసుతా ॥ మత్తకోకిల॥ కోటిసూర్యులుఁగోటిచంద్రులుగోటి కోటితటిల్లత । ల్మాటిగాబరిపాటిగానొకచోటఁసల్పనకీతిన । మ్మేటివెల్గుగం బ్రకాశము మీఱఁజూడనుదృశ్యముఁ । దాటినాయనుమాటిమాటికిఁదాలిచేనబుమిటుచుఁ ॥

వ॥ ఇట్లు - భ్రూమధ్యవీథియందు - హృదయాకాశంబునంగనుపించు - వియన్మండల - తమోమండల - మేఘమండల - విద్యున్మండల - తారామండల - జ్యోతిర్మండల - సూర్యమండల - చంద్రమండల - వహ్నిమండల - హిరణ్మయమండలంబులను - దశవిధమండలంబులఁ - బూర్వోక్తదశవిధనాదంబులను - వక్ష్యమాణ బిందుకోశాత్మకహంస తత్త్వంబును - మహాకాశ మధ్యంబునఁ గనుపించుజీమూతంబులచందంబున - నెవ్వనియందుదోఁచు - నలావిభూతచతుష్టయంబును - దత్కార్యంబులను - నంటనిమింటిపగిది నన్నింటి నెవ్వండంటకుండు - నాదిత్యుండఖిలరూపంబులఁ బ్రకాశింపం జేయకయువడి నెవ్వండు చిన్మాత్రుండై యున్నింటని వేత్తవ విభజించియుండు - నతండే బిందునాదకళాతీతస్వప్రకాశనిత్యశుద్ధబుద్ధముక్తపరిపూర్ణ సచ్చిదానందస్వరూప ప్రత్యగభిన్నపరమాత్మారాముండగు - విశుద్ధసత్త్వప్రధానయుఁ - బరమపయిరాగ్యబాధోపాధిస్వరూపిణియు - బిందునాదకళాత్మికయుఁ - గేవల బ్రహ్మాత్మైక్యవిద్యామయయునయిన - నన్నాశ్రయించి - యద్వితీయాపరోక్షబ్రహ్మచైతన్యస్వరూపకుండయిన - యీయాత్మారామునియందాత్మాకారాకారితవృత్తిగతచిదాభాసకుండవయిననీవు - ప్రచండాతపమధ్యనిక్షిప్తదీపకళికవిధంబున - జ్ఞానకర్మేంద్రియపవనమనోవృత్తివిలయపూర్వకంబుగా - నేకీభూ

తుండవయు - నివాత దీపంబు భంగి - నిస్తరంగసముద్రంబుపోలిక - విగతా
శేషపర్ణపాదపంబు చాడ్పున - నీలపీతాదివర్ణశూన్యగగనంబుకరణి స్వ
ప్నజ్ఞానపునరుత్థాన విరహితసుషుప్తిరీతి - నిశ్చలుండవును - నిశ్శేషుండ
వును - నిర్మలుండవును - నిర్వికల్పనిరాకారసుకస్వరూపకుండవునను
బాహ్యాభ్యంతరంబులు మఱచి - నిరుపమరాజయోగతురీయసమాధిఁ
బొందుమని - యుపదేశించి - వెండియు నిట్లనియె॥ ... ... *

తే - గీ ॥ అట్టిప్రాణసమాధిమనోనిలముల । చలనముడుగక కాని గోచ
రముగాదు । యివియుబిందువుచాంచల్యమడఁగకున్న । నిశ్చలంబులుగావు
వినిశ్చితాత్మ ॥ తే - గీ॥ అట్టిబిందువుచాంచల్యమడఁగ దేందు । హంసతత్త్వం
బు నెఱుఁగకయట్లుగాన । దానివివరింతువినుముదిగానఁబడిన । గాలిబిందు
వుమనముచుగదలకుండు ॥ తే - గీ ॥ కంజపుంజానుగతిసౌఖ్యగతుల మెఱసి ।
యాతతబ్రహ్మసంస్థానముగుచులలిత । మానసానందరమయిసమత్వమమర ।
సత్యగతి నెప్పునీహంసచక్రమఘ ॥ ఆ - గీ ॥ వినుముపాలునీళ్లువిభజింప నే
ర్చిన । పరమహంసపగిదిఁబ్రవిదితాద్య । పరమహంసుఁడయినపరమహంసు
డసార । సారములనుబంపజాలుననఘ ॥ తే - గీ ॥ చటులసంసారదుఃఖనా
శనకరంబు । హంసతత్త్వార్థవిజ్ఞానమతిరహస్య । మట్లుఁగావునఁజెప్పెదన
వధరింపు । పరమభాగవతోత్తమభక్తవరద॥

——*హంసతత్త్వోపదేశము.——

వ * మాతృపితృభుక్తాన్నసంభూత రక్తశుక్లబిందుజనితంబయి - త్వ
ఙ్మాంసరుధిర మజ్జాస్థిస్నాయువులనుషట్కౌశికంబులుగలిగియొప్పు - నీస్థూ
లశరీరంబునందు - డెబ్బదిరెండు వేలనాడులుగలవందు - గుదంబునకంటె
రెండంగుళంబులమీఁదట - లింగంబునకంటె రెండంగుళంబులక్రిందటఁ - క
న్యకాయోనిసన్నిభంబయి - యధోముఖాగ్రంబయి - మూఁడు కోణంబు
లునగ - దేహమధ్యమస్థానంబున మూలాధారచక్రంబలరు, నదిమొదలు
కొనిసహస్రారంబుతుదగాఁ - పృష్ఠభాగంబున - వీణాదండంబుభంగి - స
మస్తనాడికామూలకందంబయి - మూలోర్ధ్వచ్ఛిన్నవంశాభంబయి-షడా
ధారసమన్వితంబయియుండు - దీర్ఘాస్థిబ్రహ్మదండియనంబరఁగు - నాబ్ర
హ్మదండి మూలాధారాగ్రకోణస్థయై - కుండలీనామపరాశక్తియుక్తయై-
ప్రాణాగ్నిబిందునాదనిలయమై - సావిత్రీసరస్వతీనామికయై - బ్రహ్మరం
ధ్రగతమై - సుషుమ్నానాడి ప్రవర్తిల్లుఁ - దద్వామదక్షిణపార్శ్వంబుల

యందాధారంబు మొదలుకొని - నాసికాగ్రపర్యంతంబు వ్యాపించి - నా
డీచక్ర సంస్ఖ్యాతలయి - పితృయాన - దేవయాన - సంజ్ఞికలై - చంద్ర
సూర్య్యమండలంబులం బొంది - యిడాపింగళలను నాడు లొప్పుచుండు - నా
భిమండలంబు నాశ్రయించి - కుక్కుటాండంబు విధంబున నాడీచక్రంబమ
రు - నానాడికలన్నాడి చక్రసముదితలట్లుగావున - గాంధారియు - హస్త
జిహ్వయు నను నాడులు నేత్రాంతవ్యాపినులు - పూషా - లంబూషా నా
డులు - కర్ణద్వయానుగతలు - శుక్లాఖ్యనాడి - భ్రూమధ్యంబునొంది
ఘ్రాణరంధ్రయుగ్మంబును - శ్రోత్రరంధ్రయుగ్మంబును - భ్రూమధ్యమం
డలంబు గిరువంగలసియుండు - నచ్చోటుశృంగాటకంబు - చతుష్పథంబు
నన - విలసిల్లు - గంగాయమునాసరస్వతులను పేళ్లుగల యిడాపింగళాసు
షుమ్నలుగూడిన - భ్రూమధ్యస్థానంబు త్రికూటంబనం - త్రివేణీసంగమంబ
నందగు, వాక్ప్రసారిణియైన సరస్వతీనాడి - జిహ్వాంతగామినియగు - వి
శ్వోదరీ నాడిచతుర్విధాన్నంబుల భక్షించు - గంఠస్థయైనపయస్వినీనాడి,
క్షుత్తృష్ణల నొదవించుచు - జలపానంబాచరించు - నిజియునాడిచక్రసము
ద్భూతలయిన - మూండు నాడు లధోముకలయియుండు - నందుర క్తాహ్వ
యనాడి శుక్లంబును. సినీవాలీనాడి మూత్రంబును, కుహూనాడి మలంబును -
బహిర్గతంబుగం జేయు - శంఖినీ - దామనీ - నాడులు భక్షితాన్నరసంబు
లు గ్రహించి - కపాలకుహరంబును బొంది - శిరంబున నమృతంబు గావిం
చు - నగియునుంగాక - హృదయంబున నేకోత్తరశతనాడులుదనర్చు - నందొక్క
నాడి యూర్ధ్వగామినియగు - నన్నాడిమార్గంబు మోక్షమార్గంబని వేదాంతం
బులు పలుకు - నిట్టు వివరించి చెప్పిన వెల్లముఖ్యనాడులు -. వీనిలో నిడాపింగళా
సుషుమ్నలు శ్రేష్ఠనాడులగు - నందు బ్రహ్మనాడి సకలనాడీ కాశిరోమణియగు
ని తెలియంగునం - ది్యహూధ్వాఽధః ప్రవృతలగుపరమ సుషిరప్రధానలయిన -
ద్విసప్తతిసహస్ర ప్రనాడుల యందుం - జలన - ధావన కంపనా - కుంచన - శోషణ,
ధమనకంబులయిన - దశవిధ ప్రాణంబులు మెలంగు - నందు హృదయస్థా
నంబున వసియించి - ప్రాణుండిడాపింగళాఖ్యనాడికారంధ్రద్వయంబు వ
లన్ - నుచ్ఛ్వాసరూపంబు చేత బాహ్యంబునకు నిర్గమించి ద్వాదశాం
గుళపర్యంతంబరుగు దెంచి యచ్చోటనడంగు - గుదస్థానంబు నందుండియ
పానుండు - నిశ్వాసరూపంబు చేతం బ్రాణునకు నధోముకంబున నెదురు
గానడచు చుచునధోముకనాడిత్రితయంబు వలనమల మూత్రశుక్లంబుల వెడలిం

చుచుండుఁ - గంఠదేశంబున వసియుండి - యుదానుండు - మనంబునంద
లిసంకల్ప వికల్పంబులజిహ్వాద్యష్టస్థానంబులవలన - శబ్దరూపంబుగాఁ బలి
కించుచుసుషుప్త్యవసరంబున - సకలేంద్రియంబుల సంగ్రహించి - యుపశ
మింపంజేయుచు - ప్రబోధసమయంబున వానినెల్లనెప్పటి చోట్లనుంచుచు -
మఱియును లోకాంతరగమనాగమనంబుల సమర్థుండయి యొప్పుచు -
నగ్నిష్టోమమయుండయి - సుషుమ్నారంధ్రంబు నాశ్రయించి - బ్రహ్మరం
ధ్రంబునకుద్గమించుచుండు - సర్వశరీరంబున వ్యాపించి - వ్యానుండు - బా
హ్యశీతోష్ణంబుల నభ్యంతరంబునకు - నాంతరశీతోష్ణంబుల బాహ్యంబు
నకిచ్చుచు - భక్షితాన్నరసంబు - నంతటం బ్రసరింపంజేయుచుండు - నా
భిస్థానమండలమున సమానుండు - జఠరానలంబును బ్రజ్వలింపంజేసి. సా
ద్యపభుక్తచతుర్విధాన్నంబులం బచనంబు చేసి - యెల్లనాడులకుం బంచి పె
ట్టు - నాగుండుద్గారంబును - గూర్ముండున్మీలనంబును - గృకరుండు క్షు
తంబును దేవదత్తుండు విజృంభణంబును - సర్వవ్యాపియైనధనంజయుం
డు - మృతంబయినను విడువక - దేహస్థౌల్యంబు పుట్టించుచుండు - నిట్టు
లదశవాయువులతోఁ గూడి - దశేంద్రియాన్వితంబయి - కామరాగద్వేషా
ది వికారసహితంబయి - విషయసుఖగ్రహణంబు కొఱకు - నధోముఖంబయి
శ్రవణేంద్రియంబువలనద్వివిధశబ్దంబులను ద్వగింద్రియంబువలనఁ - బంచవి
ధస్పర్శంబును - నేత్రేంద్రియంబువలన - షడ్వర్ణంబులను - జిహ్వేం
ద్రియంబు వలనషడ్విధరసంబులను ఘ్రాణేంద్రియంబువలనఁ ద్రివిధగంధం
బులననుభవించుచు - రెండియు వాక్పాణిపాద పాయూపస్థలతోడంగూడి,
వచనాదానగమనవిసర్గానందకర్మంబుల నొనర్చుచు - మనంబు ప్రవర్తిం
చుచుండు - నమ్మనంబును గరణంబుగాఁ గైకొని - తత్పవనమనోగ్రంబునఁ
గర్తృత్వభోక్తృత్వాదిధర్మ సమేతయైన బుద్ధివిలసిల్లు - నదియె బింబ
వనంబడుఁగు - నదిసర్వ కార్యకారణాశ్రయయును - నిఖిలవాసనావాసిత
యును - నగుంగావున - నమ్మానసమాగుచేంద్రియ శరీరంబులతోఁ గూడి -
విషయాభిముఖియై - తచ్చాంచల్యంబువలనఁ - దానునుం జలించుచు -
బహిరంతర్విషయానుభవంబు చేయుచు - సుషుప్తియందజ్ఞానాకారంబగు
చు - జాగ్రత్స్వప్నంబుల యందు బుద్ధ్యాద్యాకారంబయి తోఁచుచు -
ననాదికాలంబుననుండి - ముక్తిపర్యంతం బనంత కర్మంబులాచరించుచు -
తత్ఫలంబులగు సుఖదుఃఖంబులు భుజించుచు - నవిచారరూపిణియై - నిరం
తరపర్యటనశీలయై యుండు - మఱియును॥ ... ... *

క॥ ప్రతను ప్రాణమనోగ్ర । స్థితబుద్ధియొబిందువందుఁ జెలఁగెడి యాత్మ । ప్రతిబింబమెకళపవనో । న్నతఘోషమెసుమ్ము ప్రణవనాదము వత్సా॥

క॥ ఆనాదబిందుకళలం । గానంబడుచుండు నానిఁ గనుపుడు నీఁడె ప్ర । జ్ఞానఘనుఁడయిన రాముఁడు । నానావిధతత్త్వములకు నాథుఁడు పుత్రా॥

సీ॥ అట్టి శ్రీరామతత్త్వాభాసకళతోడ నెనసిన నాబిందు వెల్ల పొద్దు। మా తాండచంద్రాగ్నిమండలాన్వితసూక్ష్మచక్రముగ్రములకు సరినథోము । కం బుగానున్న హృత్కమలంబుతో బహిముఖమయిన్న విషయానుభూతిఁ గలి గి। మానసపవమాన మాన సేంద్రియదేహ సంగతినూగరసంచరించు। నట్లుగావు నదశనాడికాంతరగన్న । దశవిధేంద్రియ పవన చిత్తముల నెల్ల । హంసతత్త్వ సంభవముననడంచి నిలిపి । యచలముగఁ జేయు మంతట నాంజనేయ॥

గీ॥ ఇంద్రియములనిగ్రహించి ప్రాణములతో। మానసమునఁ గూర్చి వానితోడ। హంసయనఁగనొప్పునట్టిద్వయము నో॥ జింక సంతతము భజింపవలయు। వ॥ అదియెట్లంటేని॥ సీ॥ అసిశంబుపద్మాసనాసీనుఁడయి చూపులమ రంగనాసికాగ్రమునసిలిపి । యింద్రియముల నెల్ల నిట్టట్టు వోనీక నుదిచేతఁ దిర ముగాఁ గురియఁబట్టి । ప్రాణాదిదశవిధపవనంబులను వికారములంటకుం డఁ జొక్కము గనునిది । కామరాగాదిసంకల్పవర్జనముగా స్వాంతంబునర సిసిశ్చలము చేసి । యనిలమానసములతోడ హంసమంత్ర । మమరఁగూర్చి జపించుచునంతమీఁద । హృదయనభమున బిందువు గనలకుండఁ । బెంపుగా నాదకళలవీక్షింపవలయు ॥ గీ॥ నాదబిందుకళలకాధిమైద్రష్టయై । సర్వదృశ్యమునకు సాక్షియగుచుఁ । జిత్స్వరూపమయిన శ్రీరామతత్త్వమా । నమలమగు మహాకారమాంజనేయ ॥ గీ॥ మహితదేహేంద్రియ ప్రాణమానసాది । దృశ్యరూపిణియై జడాత్మికయుఁ ద్రిగుణ । కలితయున నాదియు మహావికారియైన । ప్రకృతియగును సకారంబు పరను పురుష ॥ క॥ వినుమా పురుష ప్రకృతుల । ఘనతాదాత్మ్యంబు మధ్యగతబిందువుగా । పునహంసయనఁ గజీవుం । డనిలమనోయుక్తుఁడగుచు నతఁడు వెలుంగున్॥

వ॥ ఇట్లు సిద్ధాకారుండయిన పురుషునకును - గేవలజడాత్మికన ప్రకృతికిని - బ్రత్యేకంబుగాఁ - గర్తృత్వభోక్తృత్వాదిరూపసర్వసంసారంబు ఘటింపకట్లుగావున - హకారస్వరూపకుండయిన యాత్మ్యండాత్మశక్తియైన సకారంబుతో - నన్యోన్యతాదాత్మ్యధ్యానరూపంబునం గూడి - హంసస్వరూపకుండయిన జీవుడు - నవద్వారపురంబునం బ్రవేశించి - వివిధేంద్రియ ప్రా

ణము నొందయుక్తుండయి - పంజరాంతరంబున మెలంగు పులుంగు లెలంగు నంజిక్క - వెడలను పాయంబు గానకుండియు - నానావిధభోగంబులను భజించుచుం - గ్రీడించు - నట్టిహంసకు నగ్నిసోములు పక్షంబు - లోంకారంబు శిరంబు - త్రినేత్రంబు ముఖంబు - రుద్రుడు రుద్రాణులు చరణంబులయి యొప్పార - భానుకోటి ప్రతీకాశంబయి - కాష్ఠంబులయందు వహ్నియును - తిలలయందుం దైలంబును - క్షీరంబులయందాజ్యంబును - వ్యాపించియున్నచందంబున - బ్రహ్మాదిస్తంబపర్యంత సర్వభూతంబులయందు - హృదయకమలంబ ధిష్ఠించి యుండు - నందుం బూర్వదళంబునం బుణ్యమతియు - నాగ్నేయదళంబున నిద్రాలస్యాదులును - యామ్యదళంబునం గ్రౌర్యశేముషియు - నైరృతిదళంబునం బాపబుద్ధియుం - బశ్చిమదళంబునం గ్రీడయు - వాయవ్యదళంబున గమనాదిమనీషయు - సౌమ్యదళంబునం రతిప్రీతియు నీశాన్యదళంబున ద్రవ్యాదానంబును - మధ్యంబున వైరాగ్యంబును గేసరంబున జాగ్రదవస్థయుం - గర్ణికయందు స్వప్నంబును - లింగంబున సుషుప్తియుం - బొందుచుండు - మఱియు నయ్యప్పుడు పద్మత్యాగియగు - నప్పుడు నాదంబున విలీనంబగు - నదితురీయం - బన్నాదం బాధారాదిబ్రహ్మరంధ్రపర్యంతంబు - శుద్ధస్ఫటికసంకాశంబయి - నిండియుండు నదియె పరమార్థతత్త్వరహస్యంబని - యోగీశ్వరులచేతం జెప్పంబడు - నట్లగుటం జేసి॥

క॥ దేశికనాథుని మహిమను । దేశమువలనన్వివేకదృష్టివలనన్ ॥ నాశస్థలము సుషుమ్నా । దేశంబని దానికీలుం దెలియంగవలయున్॥

గీ ॥ సర్వభూతహృదయజలజాతముల యందు । సమతం బవనమానసములతోడ । హంసయనుచుం బలుకు నతండె నేననుకీలుం । దెలిసి తలంపనదియుం బోలియునంత ॥ గీ ॥ ఈరహస్య మెఱింగినమే కాగ్రచిత్తుండయి । నంతతము భజింపం జాలునేని । యనిల మానసములు హంసంబుతోం గూడ । విలయమొందు మొగిలి కొలుంకునందు ॥ సీ ॥ హృదయగత ప్రాణుండే లేంచు నాసికావివరంబు వలనన వెలికి ద్వాద । శాంగుళపర్యంత మది రేచకంబగు నగు దెంచునంతలో నర్ధసమయ । మచ్చోటలయమగు నది బహిఃకుంభకం బారీతిలోపలికరుగు నదియె । పూరకంబన నొప్పం బూరించునంతలో నర్ధకాలంబు దానడంగు నచట । నదియు నాంతరకుంభకంబనంగ దనరుం । బొసంగ నిట్లుగి రేచకపూరకాగి । గతులచే విహరించు నీగాని వానిం । గలసి మదిలో డహంసయు మెలంగునపుడు ॥ గీ ॥ పూరకమున హంకారమ్ము పొందుపఱిచి

కుంభకంబున బిందువుఁ గూడియంత । రేచకమున సకారంబుఁ జూడి వానిఁ । దెలియు తెలివిరౌ, సేనని తెలియవలయు ॥ గీ॥ ఇట్లనిలమానసములతో నెనసి హంస । యాఱుకమలంబులందున హర్నిశంబు । లీలచేనిరువదియొక్క వేలయాఱు నూఱు మాఱులు విహరించు మేరతోడ॥ ... ... *

వ॥ అట్లుగావున - గుదస్థానంబున - వశషసవర్ణగంబయి - చతుర్దళయుక్తంబయి - తప్తకాంచన పుష్పసన్నిభంబయి - మహీనిలయంబయి - ఘ్రాణాకారణంబయి - మూలాధారచక్రంబు విలసిల్లు - నందు వినాయకుని కాఱునూఱులును - లింగస్థానంబున - బభమయరలవర్ణగంబయి - షడ్దళసమన్వితంబయి - రక్తవర్ణంబయి - జలాలయంబయి - రసనాకారణంబయి - స్వాధిష్ఠానచక్రంబు రంజిల్లు - నందుఁ జతుర్ముఖుని కాఱువేలును - నాభిస్థానంబున - డఢణతథదధనపఫవర్ణగంబయి - దశదళోపేతంబయి - తేజోనివాసంబయి - పీతవర్ణంబయి - నేత్రకారణంబయి మణిపూరకచక్రంబు ప్రకాశించు నందు శ్రీమహావిష్ణునకాఱు వేలును హృదయస్థానంబున - కఖగఘఙచఛజఝఞటఠవర్ణగంబయి - ద్వాదశదళోపేతంబయి - శ్వేతవర్ణంబయి - మరున్మందిరంబయి - త్వగింద్రియకారణంబయి - యనాహతచక్రంబువనరు - నందు రుద్రునకాఱు వేలును - కంఠస్థానంబు నందకారాదిషోడశస్వరగంబయి - షోడశదళయుక్తంబయి - నీలవర్ణంబయి - గగనసదనంబయి - శ్రోత్రకారణంబయి - విశుద్ధచక్రంబలరు - నందు జీవాత్మునకు సహస్రంబును - భ్రూమధ్యస్థానంబున - హాంక్షమ్మను - వర్ణంబులు గలిగి - ద్విదళలలితంబయి - మాణిక్యవర్ణంబయి - యంతఃకరణభవనంబయి యాజ్ఞాచక్రంబొప్పు - నందుఁ బరమాత్మునకు సహస్రంబును - బ్రహ్మరంధ్రస్థానంబున నోంకారవర్ణగంబయి - సహస్రదళశోభితంబయి - కోటిసూర్యప్రకాశమానంబయి - ధీనిలయస్థలంబయి - సహస్రారచక్రంబలరారు - నందు శ్రీగురుస్వామికి సహస్రంబును - శ్రీమద్దేశికోపాసనముద్రాలక్ష్యమంత్రధ్యానక్రమపూర్వకంబుగా - సమర్పించు సద్గురుభక్తుండు - జీవన్ముక్తుండగు - నట్లొప్పించునప్పుడు॥ ... . *

క॥ కుడియెడమ నాడులందుఁ । నడచున్వాయువులు వాసి నడువడి వెలిలోఁ । బొడగనుచు నెపుడు మెలఁగు । న్నడిమినడవనంటి నెమ్మనంబు కుమారా॥

క॥ ఆఱెంటికి నిలిలతుణ । మయిరాజిల్లను సుషుమ్నయందమలాజ్ఞాం । భోరుహమున హంసుండా । త్మారాముఁడు సన్నసాక్షియగుచు మహాత్మా॥

గీ॥ అచలహంసరూపమెచటనంభవము | నెచటసంచరించు నెచటనడగు నదియెసుమిసుషుమ్నయదియెపోల్పదళాబ్జ | మదిసుసూక్ష్మదృష్టినరయుమనఘ ॥ చ॥ అతియతిసూక్ష్మదృష్టియుదృగాద్యవసానపథంబుధీమన | స్సదనముస్వప్రకాశమున సంగము నిర్విషయంబుగానన | ప్పదమునహంసనాదముల భంగులఁగూర్పదనంతరంబునం | దుదయము నొందిచిత్కళమహోన్నతి వానినడంచు నెంతయున్ ॥ గీ॥ భూరిహంసనాదపూర్వోత్తరాణి | జనితచిత్కళాగ్నిఘనత మెఱసి | స్వాదివస్తువులను స్వరూపంబుగాఁ | జేయునన్నెపమునిజేర్చునపుడు ॥ క॥ అంగముసమరాలబిందువు | లింగము నాద్యంబుపరమలింగాంగమహో | త్సంగమె మంగళకళయని | లింగాంగములు దెలియుదురు చలింపనియుక్తిన్ ॥ గీ॥ అట్లుగానఁగళయుహంసనాదంబులు | రూపమడఁచితనదురూపుఁజేసి | తానుదన్నుఁగాంచుతత్త్వంబునందైక్య | మొందుబయలుబయలనొందినట్లు ॥ ను॥ కలహంసాన్వితనాదబిందుకళలయుక్కుం జెప్పఁడౌనప్పుడు | జ్వలకర్పూరశిఖిప్రణాశముగవిస్ఫూర్జేంద్రియోపేతకా | నిలచిత్తంబులు శూన్యముల్ చనఁగఁదా నిర్వాతదీపోపమా | చలసచ్చిత్సుఖవిగ్రహాత్ముఁడలరున్ సంపూర్ణుఁడైయుంతటన్॥

వ॥ ఇట్లుహంసనాదబిందుకళలతో - సకలేంద్రియసమన్వితమనఃప్రాణంబులెప్పుడు - విలయంబగునప్పుడయ్యవస్థతురీయంబనియు - నున్మనియనియు - సహజామనస్కంబనియును - జెప్పనొప్పునట్టి పూర్ణనిర్వికల్పసమాధియందద్వితీయాపరోక్షస్వయం ప్రకాశమానాఖండసచ్చిదానందస్వరూపపరమాత్మారామచైతన్యమాత్రుండనై - యుండుమనియుపదేశించి - వెండియునిట్లనియె ॥ సీ॥ పరమహంసమును రేపకలుఁజిత్తింపఁగబిందువిందంబుఁగంపింపకుండు | దశవిప్రణవనాదములాలకింపఁగఁదుదను ఘంటానాదమొదవి మ్రోయు | బహులక్షులక్ష్యముల్పరికించిచూడంగసుస్థిరంబై స్వయంజ్యోతియొప్పు | యామత్రయంబు యోగారూఢుఁడయివానిధ్యానింపదన్మయత్వంబుగలుగు | నట్టియున్మనియందు మనోనిలములు | వివిధవిషయేంద్రియములతోవిలయమొందు | నిదియెసూపర్వ వేదాంతవిదితపరమ | రాజయోగంబుదేవతారాజవినుత॥ ... . *

వ॥ ఇవ్విధంబున - బ్రతిదివసంబును- యామత్రయనియమంబుఁదప్పక - నభ్యసించిన - నిర్మలనిశ్చలచిత్తవృత్తిగలపురుషునకు - షణ్మాసంబులకును - మందప్రజ్ఞునకు సంవత్సరంబునకుఁ - గేవలమూఢాత్మునకు ద్వా

దశవర్ణంబులకును - బరమసూక్ష్మతారక యోగసిద్ధియగునని యోగశాస్త్రంబులవినంబడు. - దివ్యజ్ఞాన విజ్ఞానసంపన్నుండయిన యాచార్యునిసాన్నిధ్యంబున వసియించి - స్థావాంగభావాత్మభూమావలు గావించుచు - నిరంతరంబు సేవించు మహాను భావునకు - నిరంతరాయంబుగా - శీఘ్రకాలంబున - నిర్గుణబ్రహ్మసాక్షాత్కారంబు సందేహింపవలవదు॥

మ॥ అనిబోధించినవాంజనేయుఁడు తురీయానందముంబొందిచ । యొనసీతాలలనాశిరోమణికిసాష్టాంగప్రణామంబుచే। సెనటంచుంబరమేశ్వరుండుకృప చే శ్రీపార్వతీ దేవికిన్ । విను పింపన్వినిరాముఁడేమనియెనావృత్తాంతముం జెప్పవే॥ ... . *

వ॥ అనియడుగుటయు.

చ॥ పరమదయాసముద్రగుణభద్రకరాంచిత బోధముద్రికా । సహస్రశతకోటి ధామజిత కామబుధాంబుధి సోమవిస్ఫుర । న్నిరతిశయప్రభావఘన నిర్మలభావమహోగ్ర ధావళం । కరవాలిధాత్రరూపదిద ఖండకలాపజగత్ప్రదీపకా॥ ... ... *

క॥ జగదింద్రజాలకల్పక । సగుణాగుణరూపపరమసత్యకలాపా । నిగమాగమాంతవినుతా । త్రిగుణాతీతస్వభావదీపితభావా॥

మాలినీ॥ కలుషచయవిరామా ఖండితాశేష కామా । సులభసుఖవిచారా సూత్రచేతోవిహారా । విలయజననదూరా విశ్వరూపా వికారా । సలలితశుభకీర్తీ సచ్చిదానందమూర్తీ॥ ... ... *

గద్య * ఇది - శ్రీమన్నారాయణమహాదేవగురు కరుణాకటాక్షవీక్షణవిమలీకృత నిజహృదయ కమల కర్ణికా కాంత స్సందర్శితాఖండ సచ్చిదానందరసైకస్వాప్తిహర్షత్వక్రసీతారామ మూర్తి పరశు రామ పంతుల లింగమూర్తి గురుమూర్తి ప్రణీతంబయిన శ్రీసీతారామాంజనేయ సంవాదంబను యోగశాస్త్రంబునందుఁ దారకయోగానుభవవిచారంబునునది,

—*ప్రథమాశ్వాసము.*—

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః,

సీతారామాంజనేయసంవాదము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీదత్తాత్రేయగురు । ప్రాదుర్భూతాపరోక్షపరమజ్ఞాన । శ్రీర
యుతమహాదేవమ । హాదేవాచార్యనమితామలపర్యా॥ ... *

వ॥ అవధరింపుము శ్రీమహాదేవుండమ్మహాదేవికిట్లనియె.

క॥ శ్రీరాముఁడపుడు శ్రీసీ। తారామముఖంబుఁజూచితేఁయూఁదిమహా
కారుణ్యకటాక్షముచే । మారుతవరసుతునిఁగాంచిమందస్మితుఁడై॥

గీ॥ తెలుపనైనయ్యసీతాదేవి దెలియఁజెప్ప । గలితతారకయోగప్రకార
మెల్ల । సింకనీపములగరుణచే నెఱుకపఱతు । సాంఖ్యయోగంబువినుమా ప్రసం
గమనఘ * వ॥ సాంఖ్యమనన్యంబు - లుపనిషదర్థప్రతిపాదకంబు లందు,
దొలుతసాంఖ్యంబుతేటపడవివరించెద-నిశ్చలచిత్తుండవై వినుమని-యుల్లసియె॥

—బ్రహ్మస్వరూపనిర్ణయము.—

సీ * ఏకమయి పరమయి నిశ్శోకమయి సత్యమలోకమయి వ్యాపకాలో
కనగుచు । జ్ఞానమయిజగదధిష్ఠానమయి ముక్తినిధానమయిమాయాపహీన
మగుచు । నందమయి కేవలానందమయి సంతతాస్పందమయి శ్రుతిపద్మకంద
మగుచు । సారమయిచిదచిదాకారమయి యతినిర్వికారమయినిగతసంసార
మగుచు । జిలుగు మెలపుల*కలకలఁగుదికికొనుచు॥ । మెలఁగుప్రకృతినిఁదగు
లకమిగిలి వెలుఁగు । వెలుఁగుల వెలుఁగఁజేయుమఁగలయ వెలుఁగుఁ । బరమ
పరిపూర్ణనిర్గుణబ్రహ్మమనఘ॥ ... .

అదిమఱియును ॥ క ॥ నిష్కారణ మునిరీహము । నిష్కంపమునిష్క్రి
యంబునిష్కల్మషము । నిష్కామము నిష్కళంకము నైష్కర్మ్యప్రాప్య
నిర్గుణబ్రహ్మమగుఁ ॥ క ॥ దానాదానవిహీన । జ్ఞానాజ్ఞానాతిరిక్తసత్యానం
దజ్ఞాప్రధానతజ్జ్ఞని । ధ్యానాధిష్ఠానమానసధ్యానమదివా ॥ క ॥ ప్రస్థానత్రయివే
ద్యుఁడ । వస్థాత్రయసాక్షిసర్వవస్తుస్తోమాం । తస్స్థుండస్థిరవిశ్వభావస్థిత్యం
తాదమూర్తివాయుకుమారా ॥ పంచచామరము ॥ ఇలాజలానలానిలాంబ
రేందుభానుమండలో । జ్జ్వలాఖిలావిలామలాత్మజాలకాంతరస్థచం। చలా
చలావిలాసమాన్యసంతతాపరోక్షబోధ । తత్కళాకలాపలాలిత ప్రకాశకుంప

* ఇచ్చటకలకలుగలుగుకొనుచు- అనియొకపాఠముగలదు.

తండగుఁ ॥ క॥ ఆద్యుండవిచ్ఛేద్యుఁడ । విద్యాధ్వాంతద్వయమణిసువిద్యా
సద్మా । వేద్యుండుగగుణశతరాట్ । భేద్యుఁడనవద్యుఁడగు నభేదాత్ముఁడజా ॥

క॥ భూతానుభూతమిథ్యా । భూతాద్వైతమయపంచభూతోత్థజగ ।
జ్జాతేనుస్యూతాజా । ద్వైతాత్ముఁడతండు వాయుతనయ మహాత్మా ॥

క॥ భావాభావమయావి । ర్భావతిరోభావరహితభావుండవ్యా । భా
వస్వభావుఁడతులవి । భావసుపావకసుధాంశుభాప్రచురుఁడగుఁ ॥

క॥ ఆపహుషుప్త్యవిలుప్తా । లిప్తవ్యాప్తపదీప్తింగరహితసం । ప్రా
ప్తాప్రాప్తహీన । క్షిప్తియొసర్వప్రపంచసాక్షిమహాత్మా

క॥ వ్యక్తంబవ్యక్తాది । వ్యక్తావ్యక్తాతిరిక్తమగుబ్రహ్మముదాఁ । బ్రాక్తన
కృతభాక్తనుయుత । భోక్తనుసతతంబుసాక్షిపోలికఁజూచుఁ ।

గీ॥ జాగ్రదాదివినిగ్రహానుగ్రహాప । తిగ్రహసమగ్రజాగరూకాగ్ర
హోగ్ర । విగ్రహోవ్యగ్రసాభాసవిశ్వహేతు । ధీప్రకాశకుఁడతఁడెసందే
హమేల ॥ గీ॥ ఇదియునదియునట్టిట్టిదింతంతని । పలుకరానిదెద్ది బ్రహ్మమది
యే । యిదియునదియునదియునట్టిట్టిదింతంతని । యరయు తెలివి యదియె
యనదియునదియె ॥ గీ॥ అట్టిపరిపూర్ణతత్త్వమునట్టినేను । పూర్వ
కల్పాంతమునస్త్రీయపూర్వవిశ్వ । జననమునకంటె మునునిరంజనుఁడనగుచు ।
నద్వయుఁడనై వెలుంగుదు నాంజనేయ॥ ... ... *

—*మాయాస్వరూపనిర్ణయము-*—

గీ॥ అట్టినాయందనాదిగా నాత్మశక్తి । యలరునవ్యక్తమయి జగదాదియ
గుచుఁ । గలితమృత్తికయందున్న కలశశక్తి । యేర్పడకకుంభహేతువై యొన
సినట్లు * సీ॥ వటబీజమునమహావటమహీరుహశక్తి యుజ్జ్వలవహ్నియందు
ష్ణశక్తి । యింద్రజాలకునియందెపుడు మాయాశక్తికలితోపలములందుఁగఠి
నశక్తి । సలిలజాతములందు సలలిత ద్రవశక్తి పవనంబునందతిస్పందశక్తి । పొరి
శుక్లశోణితంబులయందుఁదనుశక్తిగుశలీరములజైతన్యశక్తి । దనరియవ్యక్త
మగుచుఁదత్సన్నిధాన । మైయధిష్ఠానమునకంటె నసితరంబు నగుపగిదినొప్పు
నాయందు నాత్మశక్తి । యేర్పడకనన్యమైవిశ్వహేతువగుచు ।

సీ॥ సత్తుగాదాత్మవిజ్ఞానంబుచే నెంతభావమయిబాధింపఁబడుటవలన ।
నెలమిననత్తుగాదేనగ్గుఁడనటంచునజ్ఞానభూతమయియలరుచునికి । సదసత్తు
గాదువిచారింపలేదట్టి ద్రవ్యంబుగను విరుద్ధంబుజ్ఞాన । నిరవయవముగాదు
నిఖిలజగత్స్వరూపముచేత మిగులనేర్పడుటవలన । సావయవమును గాదు

దృశ్యము సుషుప్తి । యందడంగిన దాను సూన్యంబుగాను । నెనరనుభయా
త్మకము గాదయుక్తమట । నాంజనేయ మదీయ మాయాతనుంబు॥
గీ॥ అరయనాయుని కంటె వేరైన యునికి । లేదుగాన మఖిన్నంబు గాదవి
ద్య ప్రకృతియజ్ఞానమని పల్కబడుట వలన । గాదు మీద భిన్న మును నాయనాది
మాయ ॥క॥ భిన్నాభిన్నము గాదని । యెన్నంగా నెల్ల ప్రకృతి యిట్లగుటను సం।
పన్నులనిర్వాచ్యంబని మున్నగణించిరి సమస్తము దెలిసి సుతా ।గీ॥ అనుభ
వజ్ఞాన దృష్టి చేనగయిచ్ఛా మొగిననిర్వచనీయమాను క్తిదృష్టి । చేత లౌకికను
యదృష్టి చేననంత । మగు దలంపమదీయ మాయాతమంబు ।సీ॥ త్రాడు భుజం
గమై స్థాణువు పురుషుడై రాజిల్లు శుక్తి రజతమగుచు । మరు మరీచికలు నిర్మాల
సలిలంబులై తోడ మిన్న సితమై తోచు వగిది । నద్వయామల సచ్చిదానందమ
యుండనైన తగు నే నుమిగుల నెద్దానివలన । దోలుతన సజ్జడ దుఃఖాత్మకములై
నజగములయి కను పింతు జనుల కెల్ల నృతరాద్వైతవిజ్ఞానదృష్టి చేత । బండి
తులు పూర్ణ నిర్గుణ బ్రహ్మ మయుండ । నైననను గాంచినంత నెయ్యదియ
భావ । మగునదియసూ మదీయ మాయాతనుంబు॥ ... ..

వ॥ అనిటియును - సర్వభూతసుషుప్తి సమష్టిరూపంబును - సమస్తప్ర
పంచ వాసనామయంబును - సత్త్వరజస్తమోగుణాత్మకంబును - స్వాం
తస్థానంత కోటి జీవ సంఘూపంబును - కేవల జడంబును - మోహాత్మకంబు
ను - సకల జగదుపాదాన కారణంబును - నవిద్యావ్యక్త తమస్సుషుప్తి ప్రకృతి ప్ర
శయ ప్రధాన మాయాజ్ఞానాది శబ్దవాచ్యంబు నై యొప్పుచుండునని - వెండియు॥

గీ॥ ఆదిమధ్యాంత సూన్యమై నట్టి ప్రకృతి । యాదిమధ్యాంతములు లేని
దయ్యుదోంచి । యాదిమధ్యాంత హితాన్వయంబు నగుచు । నాదిమ
ధ్యాంతములు గల్గ నావరించు ॥క॥ కవియన్నాల ప్రకృతియు । ద్వివిధయు
గును మాయయనన విద్యయనంగనా । న్నవిమలసత్త్వ తిక్తయగు । నవిమల
సత్త్వప్రధానయగు నన్యతగన్ ॥గీ॥ అమలసత్త్వప్రధానమైనట్టి మాయ।యం
దుదానికధిష్ఠానమును నేను । ప్రతిఫలించితి మేఘసంగత జలముల । మింది
యాకాశమమరబింబించినట్లు॥ .. .. *

క॥ మాయా ప్రతిబింబంబును । మాయాధిష్ఠానపరము మాయయు గూ
డన్ । మాయోపాధియైన యీశుండ । మాయుకుండ ననతడు బ్రహ్మమయుడై
యుంటన్ ॥ క॥ ఆయీశ్వరుండనే నా । మాయయె సీతావధూటి దిండలంప
మవా। మాయుడనయ్యు వశీకృత॥ మాయుండనయి యవతరింతు మహానిలునదన॥

వ॥ ఇట్లు శుద్ధసత్త్వప్రధానమాయోపాధికుండును - సర్వేశ్వరుండును నైన నేను - వశీకృతమాయుండనగుటం జేసి - జగంబులు సృజియించి - తద్రక్షణంబుకొఱకుః - మత్స్యకూర్మవరాహనారసింహవామన పరశురామావతారంబులు ధరియించి దుష్టనిగ్రహశిష్టానుగ్రహంబులనుం గావించితి - నిప్పుడు శ్రీరామరూపంబునే నవతరించి - రావణకుంభకర్ణాదిరాక్షసుల సంహరించి భూభారంబు నివారించితి - నింకనిటమీఁద బలరామకృష్ణబుద్ధకల్కిరూపంబుల నేనవతరింపఁగలవాఁడ - నాచరిత్రంబులు లోకత్రయపవిత్రంబులు - భవలతాలవిత్రంబులై యొప్పునని చెప్పి వెండియు॥

—— ఈశ్వరనిర్ణయము ——

చ॥ సుగుణుఁడు హిరణ్యగర్భుఁడని కొందఱు గొందఱిలన్మహావిరా | ట్పురుషుఁడటంచుఁ గొందఱు బుద్ధప్రభుఁడంచు ముకుందుఁడంచుఁ గొం | దఱు శివుఁడంచుఁ గొందఱు వినాయకుఁడంచును గొందఱుం బరా | పరవరునన్నెఱుంగక యుపాస్తియొనర్తురు సజ్జ్ఞులై ధరన్ ॥ గీ॥ వినుము నేనీశ్వరుఁడను విను నుపాదాన | కారణమును నిమిత్తకారణంబు | నగుచు మాయాధిపగిది నొప్పుదు నింకఁ | గార్యము గాను నేనరపవరేణ్య॥ ....

వ॥ ఇట్లు సర్వేశ్వరుఁడనయిన నాకు - నవ్యాకృతంబయిన మహానందమయకోశంబయిన - సమస్తభూతసమష్టిజ్ఞానంబు కారణశరీరంబు - మహాసుషుప్తియవస్థ - బ్రహ్మాదిస్తంబపర్యంతంబులయిన సకలభూతంబు లవయవంబులు - జగదుత్పత్తిస్థితిలయంబులు వ్యాపారంబులు వేదశాస్త్రంబులు నిశ్వాసంబులయి యొప్పుననిచెప్పి వెండియు నిట్లనియె ॥ గీ॥ మలినసత్త్వప్రధానయౌ నలయవిద్య | దానియందు నధిష్ఠానమయిన నేను | ప్రతిఫలించితి నలశరంగతజలముల | సాభ్రనభము ప్రతిచ్ఛాయ చందమునను॥

క॥ జీవుండను నాతఁడవి | ద్యావశుఁడై సుస్థూలసూక్ష్మతనువాసనలన్ | భావించుచు సేవించుచుఁ | గేవలముఁ బ్రపంచ తిరుగ్రీడించు మెయిన్॥

గీ॥ అతఁడు ప్రాజ్ఞుఁడనఁగ నానందమయుఁడనఁ | బారమార్థికుఁడనఁ | బరఁగుచుండు | వ్యష్టికారణాంగవశుఁడయి సుషుప్తిని | సుఖానుభూతి మఱిగి యనలతనయ ॥ వ॥ ఇట్లవిద్యయు - నవిద్యాప్రతిబింబంబును - నదధిష్ఠానచైతన్యంబునుం గూడి - జీవుండనం బరఁగు - నాజీవుని కానందమయకోశసంజ్ఞకంబయిన - వ్యష్టిజ్ఞానంబు కారణశరీరంబు - సుషుప్తియవస్థయగు - నారెంటియందు నభిమానంబు గలయతండు - ప్రాజ్ఞుండన నొప్పు - నతనికింత

మాత్రంబుచేత జీవత్వంబు - పర్యాప్తంబుగామిం జేసి - తద్గుణాదృష్టస
హాయపూర్వకసూక్ష్మశరీరసృష్టి ప్రకారంబు చెప్పెద - వినుమనియిట్లనియె ||

గీ|| అమలసత్వప్రధానమాయాసమన్వి | తేశ్వరుండనగ నేను సృష్టీచ్ఛ
చేతఁ|బూనివీక్షించితితమఃప్రధానమాయ| సఖిలచేతనకమగ సహాయముగను||

వ|| ఇట్లుచూచిన నాతమఃప్రధానసమష్ట్యజ్ఞానావచ్ఛిన్నచైతన్యంబువ
లన - శబ్దగుణకాకాశంబును - సయ్యాకాశావచ్ఛిన్నచైతన్యంబువలనస్ప
ర్శగుణకానిలంబును - నయ్యనిలావచ్ఛిన్నచైతన్యంబు వలన - రూపగుణ
కానలంబును - నయ్యనలావచ్ఛిన్నచైతన్యంబువలన - రసగుణకజలంబును
నజ్జలావచ్ఛిన్నచైతన్యంబు వలన - గంధగుణకపృథివియునుంబుట్టె - నివి
యపంచీకృతసూక్ష్మభూతంబులనియును - బంచతన్మాత్రలనియును జెప్పం
బడు - నీభూతపంచక ప్రత్యేకసత్త్వగుణాంశంబుల వలనఁ - గ్రమంబునది
గ్వాతార్క ప్రచేతోశ్వినీదేవతాసమన్వితశ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రా
ణంబులుజనియించె - మిగిలినసత్వాంశసమష్టివలన - జంద్ర వాచస్పతిరు
ద్రక్షేత్రజ్ఞదేవతాయుక్తమనోబుద్ధ్యహంకారచిత్తంబులు సంభవించె నవ్వి
యదాది పంచక రజోగుణాంశంబు వలన - వరుసందోడన - వహ్నీంద్రో
పేంద్రమృత్యుప్రజాపతిదేవతాసమేతవాక్పాణిపాదపాయూపస్థలుజన్మించె
దక్కిన రజోగుణాంశసమష్టివలన - బిశిష్టవిశ్వకర్త - విశ్వయోన్యజ - జ
యదేవతాక - ప్రాణాపానవ్యానోదానసమానంబులుద్భవించె - నివ్వి
ధంబున మిశ్రన్నంబులైన - జ్ఞానేంద్రియపంచకంబును - నంతఃకరణచతు
ష్టయంబును - గర్మేంద్రియ పంచకంబును - బ్రాణాదిపంచకంబునుంగూడి
యేకోనవింశత్యవయవంబులలింగశరీరంబు గలిగె - నీసూక్ష్మదేహంబు వృ
క్షవనంబులభంగి - నొక్కటి వ్యష్టియనియును - సర్వంబును సమష్టియని
యును జెప్పనొప్పు - వీనికివ్యష్టిసమష్టిస్వప్నంబులవస్థలగు - నీవ్యష్టిసూ
క్ష్మాంగస్వప్నంబులయందు ప్రాజ్ఞుండభిమానియై - ప్రతిభాసికుండను -
స్వప్నకల్పితుండును - తైజసుండును ననం బ్రవర్తిల్లు - నా సమష్టిసూక్ష్మకా
యస్వప్నవిశిష్టుండనై - యీశ్వరుండనైన నేను - హిరణ్యగర్భుండను -
సూత్రాత్మకుండను - బ్రాణుండనునన - సర్వజీవోపాస్యుండనై యుండు
దు - నిదిసూక్ష్మసృష్టి తెఱంగింక - స్థూలప్రపంచ ప్రకారంబు వినుపించెద -
వినుమనియిట్లనియె || సీ|| తత్తత్తమోగుణక భూతములనైదింటినిగ్రమముచే
రెండు భాగములు చేసి | తొలుతఁ బంచార్ధాంశములఁ బూని వేఱ్వేఱఁ దుని

యలునాల్గుగాననువుపజెద | ముఖ్యార్థములశేషభూతఖండచతుష్టయము
లనొండొంటినెయ్యమునఁగూర్చ | బంచీకృతంబులై పటుతర స్థూలంబులు
యభివ్యక్తంబులయ్యెనొకట | వాయువనంగనవినుమింక వానివలన | నఖిలజ
గములు నానాచరాచరములు | బహువిధాన్నంబులును ఘటపటగృహాది |
సకలదృశ్యపదార్థములు సంభవించె॥ ....

వ ॥ ఇట్లు గగనార్థంబున - వాయు తేజో జలభూభాగంబులను - నని లార్థంబున - నాకాశానలసలిలైలాంశంబులను - బావకార్థంబువలన నభస్సమీరతోయ ధరణీఖండంబులను - నీరార్థంబున - వియన్మరుత్కృశానుధాత్రీశకలంబులను - ధరార్థంబున - వ్యోమపవనాగ్ని వ్యక్తంబుల తునియలను - జీవాదృష్ట సహాయంబు చేతం గూడిన క్రమంబుచేత - శబ్దగుణకంబగు నాకాశంబును - శబ్దస్పర్శగుణకంబగు పవమానంబును శబ్దస్పర్శరూపగుణకంబయిన యగ్నియు - శబ్దస్పర్శ రూపరస గుణకంబయిన యంబువులును - శబ్దస్పర్శరూపరసగంధసమేతంబయిన ధరణియును - బంచీకృతంబులై - మహాస్థూలంబులై - యభివ్యక్తంబులయ్యె, నమ్మహాభూతంబులవలన - నతల - వితల - సుతల - రసాతల - తలాతల - మహాతల - పాతాళ - భూలోక - భువర్లోక - స్వర్లోక - మహర్లోక - జనలోక - తపోలోక - సత్యలోకంబులను - చతుర్దశభువనంబులును - దత్తల్లోకోచిత జరాయుజాండజస్వేదజోద్భిజ్జరూప చతుర్విధభూతగ్రామంబులును దత్తత్ప్రాణిభోగ్యాన్నపానాదికంబులును - ఘటపటాదిసర్వపదార్థంబులును సంభవించె - నంతనట్టియుం గూడి స్థూల ప్రపంచంబగు - దీనికివ్యష్టిసమష్ట్యాత్మకంబయిన జాగరంబవస్థయగు - నందొక్కొక్క వ్యష్టిస్థూలశరీరజాగరంబులయందాలింగదేహాభిమానుండయిన - తైజసుండభిమానంబుచేసి - చిదాభాసుండన - వ్యావహారికుండన - విశ్వుండన నొప్పు - హిరణ్యగర్భుండనైననేమి సమష్టిస్థూలవిగ్రహాజాగ్రదభిమానుండై - వైరాజుండన - వైశ్వానరుండన - విరాట్పురుషుండన - సకలజగదారాధ్యుండనై - ప్రకాశించుచుండును - మఱియును॥ ....

—విరాట్పురుషనిర్ణయము.—

చ ॥ ధరణిపదంబులుఁ దివితలంబగు మస్తకమంతరిక్షముఁ | దురుదర
నాభిచండకరసోములు లోచనముల్దిశల్ శ్రుతుల్ | ల్వరదమౌనుండు నెమ్మొగ
ము వాయువు ప్రాణములుఁ గన్మహావిరా | ట్పురుషుండవైననాకుఁగప్పునౌగ

వవిశ్వశరీరినొప్పఁ జేఁ * సుగంధివృక్షము ॥ ధాతుశ్రేణులుల్పుఖంబుధాత్రి
పుల్పుజంబులో । సూరివయిశ్యులూరుపుల్పుసూత్రములం ఘ్రుబున్నహో । భూ
రుహోష ధీలతాళి భూరిరోమ ములిచ్చె రా । ట్యూత్వగహ పవనయు సవాయు హోత్ర
శుద్ధ మాన సా ॥ ... ...

వనమయూరము ॥ శైలములుశల్యములుసన్నదులునాడీ । జాలములు
వాధులు పిచండము త్రిసంధ్యా । కాలములుచేలములు కాలజలదాళు లాప్తు
లములువిశ్వతనుపతినగునాకుఁ ॥ శా ॥ ఆధారంబిలయైజలంబుమణిపూ
రాంభోజమయివహ్నియుం । స్వాధిష్ఠానమునాహతంబనిలమయి చంచద్వి
శుద్ధంబుఖం । బైధీమానస గూపక ప్రకృతియుజ్ఞాత్మాతమయి యొప్పనకా
ధారోన్నతవిశ్వమూర్తినగువాకాదిత్యసంప్రాజితా ॥ క ॥ మేరువకుబ్రహ్మ
దండియు । నారయఁగాదక్షిణోత్తరాయణములుసోం । పారసిడాపింగళ
లో । సూరిపరమపదముపరసుషుమ్నకుమారా ॥ సీ ॥ అతలంబుపాదములు
వితలంబుగుల్ఫములు తలంబు జంఘకల్పు జనవినహా । మతరసాతలముజా
నువునుదారుణమహాతల మూరువులుతలాతలముకటియు । నాగలోకము
మహోనాభ్యధోభాగంబుభూభువస్స్వర్లోకములునునాభి । జతరవక్షం
బులురరిమహర్లోకంబు కంఠంబునుజనలోకంబుముఖము । మతితపోలోకమ
రయ భ్రూమధ్యమంబు । సత్యలోకంబు శిరమను సకమునుమ్ము । విశ్వగూ
పధరుండనై వెలయునాకు । జలనిధిగభీరపీనకేసరికుమార ॥

వ॥ ఇట్లుసర్వాధిష్ఠానంబును - సర్వపరిపూర్ణంబును - నామరూపగు
ణధర్మకర్మవికారరహితాఖండసచ్చిదానందపరబ్రహ్మంబునునైననేను -
సమష్టికారణసూక్ష్మస్థూలశరీరోపాధివిశిష్టత్వంబువలన - నవ్యాకృతుండ
న - హిరణ్యగర్భుండన - విరాట్పురుషుండన - సకలజీవోపాస్యుండనై
ప్రకాశింపుదు - మఱియును - వ్యష్టికారణసూక్ష్మస్థూలదేహోపాధితా
దాత్మ్యాభిమానంబువలనఁ - బ్రాజ్ఞుండన - తైజసుండన - విశ్వుండన-సు
షుప్తిస్వప్నజాగ్రదవస్థలను భజించుచు - నజ్ఞానవశుండనై - జీవుండననీ
శ్వరోపాసకుండనై ప్రవర్తిందున చందంబునందో(వు)యనీజీవేశ్వరతత్త్వం
బులవిద్యాకల్పితంబులయ్యవిద్యశశవిషాణ - వంధ్యాపుత్ర - గగనారవిందం
బులభంగి - నాయందు- నన్నెఱింగినభావంబున - నట్లుగావున - నింకజీవే
శ్వరైక్యంబుపదేశించెద - సావధానచిత్తుండవయియాకర్ణింపుమని-యా
త్మారాముండాంజనేయున కిట్లనియె ... ...

—జీవేశ్వరైక్యోపదేశము.—

క॥ కలశాంబుదములఁ దద్గత। జలములఁ గడఁద్రోయ నాకసము ప్రతిబింబం। బులు లేమినొకటియై యిమ్ములనంశానఖండమయి యమూర్తంబగుటన్॥

క॥ ఆవిధమునఁ దనువులమా। యావిద్యలఁ దొలఁగఁ ద్రోయ నంతటి లోనన్। జీవేశ్వరులు వెలుఁగమిఁ। గేవలతత్త్వంబు వెలుఁగుఁ గేశాధీశా॥

వ॥ అదియెట్లంటేని.

క॥ కలశ జలప్రతిబింబం। బులకు విలక్షణమనంగమున మూర్తంబై। యలఘుఘటాకాశము తద। జ్ఞులకు మహాకాశమనియె మునివివరింపన్॥

గీ॥ క్రమముతో స్థూల సూక్ష్మ కారణములను। సకరజాగరణస్వప్న సుషుప్తులను। బ్రబలురఁగ విశ్వతైజస ప్రాజ్ఞులనవి। లక్షణుండగు నాత్ముండు సాక్షియగుచు॥ గీ॥ అతఁడు కూటస్థుఁడనఁ బ్రత్యగాత్ముఁడనఁగ। సదుగుఁడనఁబుకుపుండనంగ సాక్షి। యనఁగ విలసిల్లుఁ డాఁబరమాత్ముఁడనుచుఁ। బ్రకృతిపురుషుల నటకపరమపురుష॥ క॥ జలదజల ప్రతిబింబం। బులకు విలక్షణమసంగమున మూర్తంబై। యలఘు మహాకాశము కే। వలమయి వలమయి కపిప్రవర భావజ్ఞా॥ క॥ జీవసమష్టిత్రితయ। యావస్థాత్రితయములకు నఖిలాత్మకమౌ। యావిప్రాణవిరాట్పురు। షావళికిన్ సాక్షియై పరాత్ముఁడొప్పున్॥

గీ॥ అతఁడు పరమాత్ముఁడనఁగ బ్రహ్మంబనంగ। నలఘుపరిపూర్ణుఁడై తనరు మనఁగనొప్పు। నిర్వికల్పుఁడసంగుండు నిర్వికారుఁ। డద్వితీయుఁడనంతుఁడయి యాంజనేయ॥ వ॥ అట్లుగావున * సీ॥ కలశమేఘములఁ దద్గతజలంబులఁ దదీయ ప్రతిబింబద్వయంబునొకటఁ। గడఁద్రోఁచిన ఘటాకాశమహాకాశములకు నేకత్వంబుగలిగినట్లు। వ్యష్టిసమష్టిదేహములకు ధీమాయలను జీవపరమేశులను విచార। దృష్టి చేఁగని నిషేధించినయెడ బ్రత్యగాత్మునకప్పరమాత్మునకును। సమరసయిక్యంబు ఘటియించు సిద్ధమనుచు। నఖిలవేదాంతశాస్త్రములు నిశ్చయించు। గురువులిట్లుపదేశింపుదురు బుధులకు। ననఘుయిది యెమతీయుదివ్యాశయంబు॥ ... . *

కావున * సీ॥ పరఁగ శరావకుంభకనామరూపముల్ద్రోసి మన్నొకటిగాఁ జూచుపగిది। ఘటతటాకములనొక్కట నిషేధించి తద్గతజలమొకటిగాఁ గాంచుకరణి। దీపప్రదీపవర్తియుగమ్ము డించి తత్తేజంబు నొకటిగాఁ దెలియుభాతిఁ। గలశగృహంబులఁ గడనుంచి వానిలోఁగలమింటి నొకటిగాఁ గలఁచురీతి। బాహ్యజీవేశ్వరద్వయోపాధియుగము। ప్రకటవివేకదృష్టిని

రాకరించి । తన పరిపూర్ణాశుకనై తన్యమొకటి । గావిలోకింపనలయు మేధావియనఘ ॥ వ ॥ ఇట్లువ్యష్టిశరీరావస్థాత్రితయంబును - విశ్వతైజస ప్రాజ్ఞనామకంబయిన జీవచైతన్యంబును - కించిజ్జత్వకర్తృత్వభోక్తృత్వాది - గుణంబులునుగూడి - త్వంపదావాచ్యార్థంబు - దేహత్రయ విలక్షణంబును - నవస్థాత్రయసాక్షియుఁ - బంచకోశవ్యతిరిక్తంబును-సచ్చిదానందస్వరూపంబును నైన - కూటస్థచైతన్యమాత్రంబు త్వంపదలక్ష్యార్థంబు - సమష్టిశరీరావస్థాత్రయాత్మికమైన మాయయును- వైశ్వానర హిరణ్యగర్భావ్యాకృతనామకంబులయిన - మాయాప్రతిబింబేశ్వరచైతన్యంబులును - సర్వజ్ఞత్వ- సర్వేశ్వరత్వ - సర్వాంతర్యామిత్వాదిగుణంబులునుంగూడి - తత్పదవాచ్యార్థంబు దేశకృత - కాలకృత - వస్తుకృత-పరిచ్ఛేదశూన్యంబున - స్వజాతీయ - విజాతీయ - స్వగతభేదరహితంబును - సత్యజ్ఞానానందస్వరూపంబును - నయినపరిపూర్ణాద్వితీయబ్రహ్మచయితన్యమాత్రంబు - తత్పదలక్ష్యార్థంబగు - విరుద్ధధర్మకంబులయిన-వాచ్యార్థంబులతో- లక్ష్యార్థంబులకయిక్యంబు సంభవింపదట్లుగావున నొక్కదేశంబున - నొక్కకాలంబున - నొక్కరూపంబు నను న్నపురుషుని వేఱొక్కదేశంబున - మఱియొక్కకాలంబునఁ గొండొకరూపంబుచేనుండఁగఁగొని - తద్దేశ - తత్కాల - తదవస్థావిశేషంబులను - నేతద్దేశయుతత్కాలయుతదవస్థావిశేషంబులను గణించి - లక్షింపక లక్ష్యభూతుండయిన యతండితండని - యొక్కనిఁగా నెఱింగినతెఱంగున - జహదజహల్లక్షణచేత - మాయికంబులయి - మిథ్యాభూతంబులయిన - యుభయ వాచ్యార్థంబుల - నిషేధించి- ద్వివిధలక్ష్యార్థచయితన్యంబుల-కైక్యంబుదెలియుమిదియ - యసిపదార్థం బిదియె - జీవేశ్వరైక్యజ్ఞానం - బిది యె మహావాక్యార్థం - బింకజీవబ్రహ్మైక్యంబుపదేశించెద - నాకర్ణింపు మునిమఱియునిట్లనియె॥ ... ...

—జీవబ్రహ్మైక్యోపదేశము.—

సీ ॥ గనరజ్జుస్థాణుమృగతృష్టి కాశుక్తికలాది మధ్యమాంత ముల యందు । స్వస్వభావముల చేవసియిుంచియున్నియువగుసతోనజ్ఞానవశమువలన । నీలతాహిమనుష్యనీరరౌప్యంబులయి కనుపట్టిపివసించి కాంచునెడలఁ । గల్పితరూపముల్లను మిథ్యలయిుపోవఁదత్త్వంబులయిన చందమున నాత్మఁ । డయ్యువతఘనవాద్యవిద్యాత్మశక్తి । వలనజీవుడయితోచి కేవలనిజస్వ। రూ

పము నెఱుంగుచో బూర్ణరూపము డిగి । యద్వయానందమూర్తి యైయలరు
ననఘా ॥ వ ॥ ఇవ్విధంబున రజ్జ్వజ్ఞానంబువలన రజ్జువునందు భుజంగం బారోపి
తంబయి యాప్తవాక్యంబుచేత దత్సర్పభ్రాంతివినాశంబగు చుండ రజ్జువు ర
జ్జువయున తెలియంగున నఖండసచ్చిదానందస్వరూపుండాత్మజ్ఞానంబువలన దనకు
దానజీవుండయి తోచియనంతరంబున శ్రీగురువాక్యంబుచేతనీవు జీవుండవు
గావు పరిపూర్ణచైతన్యమాత్రుండవని చెప్పగ బోధితుండగు నప్పుడా
తండు దేహేంద్రియప్రాణమనోబుద్ధ్యాద్యహంకారాత్మభ్రాంతివర్తిం
చుచుండ ప్రత్యగభిన్నాద్వితీయబ్రహ్మచైతన్యమాత్రుండగుసరిగి జీవబ్రహ్మై
క్యంబింక మోంకారస్వరూపం బెఱింగించెదవినుమని యిట్లనియె॥

——ఓంకారస్వరూపనిర్ణయము.——

సీ॥ ఘనతరవేదజ్ఞాగద్విశ్వవయిరాజసులకారమాత్రమోను గుణపూర్య ।
తనువిగ్రహస్వప్నతయిజసూత్రాత్మకులును కారార్థమోలలితచరిత ।
పృథులకారణసుషుప్తిప్రాజ్ఞసర్వేశ్వరగల్గు కారార్థమోను చిరవర్ణ । సం
తతపరిపూర్ణ సచ్చిదానందాత్మతత్త్వమోంకారమోసత్యమూర్తి ।
యట్లుగావున వర్ణత్రయాత్మకంబు । నాత్మ రూపకమయిన వాచ్యార్థమ
గును । గాన ప్రణవస్వరూపుడ నేనటంచు । దెలిసి భావింపవలయు నిర్మలవిచార॥

వ॥ ఇట్లు దేహత్రయావస్థాత్రయతాపత్రయసుఖత్రయకర్మత్రయ
కర్తృత్రయబుద్ధిత్రయ శ్రద్ధాత్రయధృతిత్రయగుణత్రయశక్తిత్రయకా
లత్రయలోకత్రయలోకత్రయ దేవత్రయమూర్తిత్రయవృత్తిత్రయస్థాన
త్రయజీవత్రయైశ్వర్యత్రయ పరిశక్తిత్రయభక్తిత్రయదీక్షాత్రయనేత్రత్రయ
లక్ష్యత్రయజ్ఞానత్రయమండలత్రయముక్తిత్రయాత్మకంబయినవర్ణత్రయం
బారోపితంబయిన వాచ్యార్థంబుగావున నేతత్సర్వంబును క్రమంబునన
కారంబు - నుకారంబునను నుకారంబు మకారంబునను మకారంబు నోం
కారంబునందును బ్రవిలాపంబు నొందింపి యంతట దత్ప్రవిలాపంబును వి
శ్వాధిష్ఠానంబును బరిపూర్ణంబును దురీయంబును నక్షరంబును లక్ష్యా
ర్థంబును నయిన శుద్ధోంకారమాత్రంబుగాన వలోకించి నిరంతరంబును నత్స్వ
రూపమాత్రుండవయి ప్రకాశింపుము ॥ మ ॥ అనిబోధించిన నాంజనేయు
డపుడాత్మారామునిం జూచి యోగా । యనఘామేవరయుక్తిచే నొకట వాచ్యా
ర్థంబు భో ద్రోచియం । తనెలక్ష్యార్థము చూడగా వలయు నందంబొప్ప
నాయుక్తిహె । ఛిన్నరూపమిన్ని నుపింపుభక్తవరదా శ్రీరామసీతాపతీ॥

సమస్తకార్యములం దొగిన్ । మానకం జరియించు నెంచ నభిమానపూర్వకవృత్తు
లన్॥ వ॥ అట్లుగావున॥ గీ॥ ఎఱుక మఱపుల నెఱిఁగెడి యెఱుక నేను। విధినిషే
ధములను గాంచు వీక్షకుఁడ నేను। తర్క్యముల నెల్లఁ దర్కించు తత్త్వమేను। నేను
నేనని వివరించు నేత నేను॥ క॥ నేననిన నన్ను మూర్ఖుఁడు । మేనని వీక్షించుఁ గాన
మేల్కని సత్యు। జ్ఞానానందమయునిఁగా । జ్ఞానముచే నెఱుఁగవలయు సద్గుణ
శాలీ॥ క॥ నేననినఁ దనువునకు నభి। మానమునకు నర్థము ప్రమాదమువలనం ।
గానని రెండర్థములౌ నేనన నేన కేవలాత్ముఁడన నఘా॥ క॥ నానానామము నినను
న। న్నేనే ననిన్ను నన్ను నేనననసిన। న్నేనును నేన వాన్నవా । నేనునున న్నెన్నిన
మ్మునిను నేననవా॥ క॥ మేనును మనము మానము మును । నేనను మనసమ్ము మానినే
మమ్ము నన। న్నేనేననినమ్మునని । మానమనూనానుమాన మైనను నెమ్మిన్॥ క॥
మన మే పనిఁ జేసిన నది। మనమే చేసితిమటంచు మదిఁ దోఁచు సఖా। తనమైద్యోతన
మైచే। తనమైతగు ననఁగల్పితంబిది యనఘా॥ ఉ॥ నమ్ము మనమ్ములో ననుది
నమ్ము వెలుంగు నదాత్మరూపవ। ర్ణమ్ము నిజమ్ము నేను నిధనమ్ము నుసంజననమ్ము రూ
పవ। ర్ణమ్ము సమస్తకార్యకరణమ్ములు వర్ణగుణాశ్రమాభిధా। నమ్ములు నాకు లే
వనుచు నమ్ముగు నావసనమ్ము నెమ్మదిన్॥ చ॥ అగు విజసింపనింప గుమహావిపదే
చ్ఛలుబహాన మాసిత। స్ఫురదభిమాన మాన సవచోఘన శాయని వాసనాసనం। బొ
రయక మేను నేన నెడిబుద్ధిని దోఁచుట చేతఁ జేతనే। తరదను గాను గానఁబర
త। త్త్వమె విశ్వమఖావభావనన్॥ చ॥ ఇరవుగ నెన్న నెన్నఁ దోకయుఁ బ్రచుకతే
కయుఁ యున్నయున్నతిం । బొరలు వికారకార విమబోధము దీసి తెఱఁగెఱుంగ
గా। నెఱిఁగి శమించి నించి పర మేశ్వరభావముఁ బొందఁబొంది దా । మఱిక నఘీ
రణీ రుచిర మార్గదు మోహముఁ జేరఁ జేరవన్॥ ... ... *

వ॥ అని యుపదేశించి వెండియు నాత్మస్వరూపం బతి స్పష్టంబుగా నెఱుం
గుకొఱకు నింక నొకపరమ రహస్యంబుఁ జెప్పెద సావధానచిత్తుండవై యాక
ర్ణింపుమని యిట్లనియె॥ సీ॥ కలితశబ్దశ్రోత్రఘనమనోహంకృతుల్ దృశ్యముల్ వీ
నికిదృక్కు నేను । స్పర్శత్వగింద్రియాంచన్మనోహంకృతుల్ దృశ్యముల్ వీనికిదృ
క్కు నేను । సలలితరూపలోచనమనోహంకృతుల్ దృశ్యముల్ వీనికిదృక్కు నేను
గమనీయరసరసజ్ఞామనోహంకృతుల్ దృశ్యముల్ వీనికిదృక్కు నేను । అతిసురభి
వాసిశాలామనోహంకృతులును। దృశ్యములుగాన వీనికిదృక్కు నేను । బహువి
ధాంతర్బహిస్థప్రపంచమెల్ల। దృశ్యమట్లౌటఁ బరిపూర్ణదృక్కు నేను॥ అదియెట్లం
టేని॥ సీ॥ శబ్దాదివిషయపంచకము దృశ్యంబగు శ్రవణాదికరణపంచకమునకును

శ్రవణాదికరణపంచకము దృశ్యంబగుఁ దతమునొంబుద్ధ్యహంకృతులకరయఁ। దతమునొంబుద్ధ్యహంకృతులు దృశ్యంబగుఁ బరిపూర్ణదృఙ్మయబ్రహ్మమునకు। బరిపూర్ణదృఙ్మయబ్రహ్మంబన బెనాకు దృశ్యత్వ మింతయుఁజింతింపలేదు। గాన నిరతిశయస్వప్రకాశనిర్మ్మల। కారసద్విషయాద్వయాకాశకల్ప। కల్పనాతీతసచ్చిత్సుఖస్వరూప। సురుచిరాఖండశుద్ధవస్తువును నేను॥ వ॥ అట్టిదృగ్వస్తువునైన నాకు దృశ్యత్వము గలుఁగ జెప్పినకును మున్ను ద్రష్టను - సంవిత్తును - జిత్తును - జ్ఞప్తియు - జ్ఞానంబును - బోధంబును - చైతన్యంబును - ననునిట్టి ఘటపటంబుకల శబ్దంబుల భంగిఁబర్యాయనామంబులట్లగుట ద్రష్టనేననన్నియవలోకించు నట్టి దృగన్యంబననదియ భాస్యంబులై జడంబులైన ఘటాదులు భాసకంబయిన దీపంబును బ్రకాశింపఁజేయ నేరనిపగిదినా చేతఁ బ్రకాశ్యంబులైయచేతనంబులయిన యహంకారమనో నేత్రరూపాదికంబులు ప్రకాశకంబయిన నత్స్వరూపంబుం దెలియనోపవు - దృగంతరంబనిన నాదృగంతరంబు స్వల్పప్రభారూపంబయిన ప్రదీపంబనల్ప తేజోవంతుండగు భానుమంతుని వెలుంగింపలేని చందంబునని కృష్టంబైయెట్టుంగ సమర్థంబుగాదు సమానంబై తేజరిల్లం జేయుననిన రత్నంబునకు స్వసదృశరత్నాంతరంబును భాసిల్లం జేయకుమంబు లేని పోలికనుత్తమంబై విలసిల్లం జేయ శక్తంబుగాదియునుం గాక వేదాంతంబులయందుఁ జైతన్యద్వయంబనుక్తంబరియట్లుండ నిమ్ము సముత్కృష్టంబై కాంచుననిననదియు మఱియొక దృగంతరంబునకు దృశ్యంబగావలయునట్లైన దానిఁగనుంగొను దృగంతరాంతరంబింక నొక్కటియనినని తెల్పంగునన సంఖ్యాతదృగంతరాంగీకారంబు తోఁచునందువలన నవస్థాదోషంబు ప్రాప్తంబగునట్లుగాక కొన్నిదృగంతరంబుల నూహించి యొక్కటినిలిపి యిటమీఁదదీనికి ద్రష్టలేఁడనిన నన్నింటికింగలుఁగ నితనికెట్లు లేకుండు గలడనిన వానికివ్యభిచారంబు వచ్చునిర్విధంబుగాక మొదటిదృగంతరంబు నిరతిశయంబనిన నెయ్యదినర్వకారణంబును నిష్కారణంబయి తనకంటె నితరంబయిన సర్వంబును సాధనంబులేక తానవీక్షించునదియె నేనుగావునస్వయంప్రకాశ పరిపూర్ణదృఙ్మయబ్రహ్మంబునగుదునని యుపదేశించి మఱియు నిట్లనియె॥ గీ॥ తెలియఁబడుచున్న విశ్వంబు దృశ్యమగసి। తెలివినై సర్వమును గాంచు ద్రష్ట నేను। మిగుల వాకంటె నన్యమేమియును లేదు। సత్యమిది సర్వవేదాంతసంగ్రహంబు॥ క॥ జీవత్రితయతనుత్రిత। యావస్థాత్రితయములకునతిరిక్తుఁడఁద। ద్భావాభావజ్ఞుఁడనగు। కేవలచిన్మయుఁడనేనుగణాధీశా॥ సీ॥ భూ

తపంచకమును బుద్ధ్యహంకారంబుల వ్యక్తమును నింద్రియములు పదియు। నె
క్కటి విషయపంచకమును జేతనేచ్ఛాద్వేషసుఖదుఃఖసంఘధృతులు। క్షరము
క్షేత్రంబనఁగఁ దనరొప్పునిది యపరాప్రకృతి యనఁగ బ్రకృతియనఁగ। నల్లనీప్ర
కృతితోఁ గలసి వర్తించు నదా భానుఁడ క్షరుండగు నతఁడు। పరఁగు క్షేత్రజ్ఞుఁడన
బరాప్రకృతి వాఁగఁ। బురుషుఁడనఁగ నీరెంటికిఁ బ్రాంచు గలుఁగ। నానరఁగుఁ
గొను నేఁ బురుషోత్తముఁడనఁ। బడఁడనఁగ వెల్గుచుండుదుఁ బవనతనయ॥ ... *

—*క్షరాక్షరవిచారము.*—

క॥ నేనను చునక్షరుండ। జ్ఞానము చేక్షరము నెఱుఁగు చందంబునది। జ్ఞాన
ము చేనప్పురుషుని। నేనవీక్షింతు వేఱు నిజముగ లేమిన్॥ గీ॥ పఱఁడన ను నాకున
క్షరపురుషునకును। భేదమేమియు లేదు కన్పట్టిచూడఁ। గల దెవేఱింపు కైనలో
కమునముఖ్య। బింబమునకును బ్రతిబింబమునకు॥ గీ॥ ఘటము హాలిసినఁ దద్ఘ
టాకాశమాక। సమునఁ జెందిన కరణి విజ్ఞానదృష్టి। క్షరము నెడఁ బాసి నిర్మలాక్ష
రుఁడు నన్నుఁ। బొందిక్రమ్మఱఁ బొరయఁడు పూర్వసంజ్ఞ॥ ... ... *

వ॥ ఇట్లు పృథివ్యప్తేజో వాయ్వాకాశంబులును - మనోబుద్ధ్యహంకా
రంబులును - వీనికిఁ గారణంబైన యవ్యక్తంబును - శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వా
ఘ్రాణవాక్పాణిపాదపాయూపస్థలను - దశేంద్రియంబులును - శబ్దస్ప
ర్శరూపరసగంధంబులను - బంచవిషయంబులునుం గూడి యిరువదినాలుగు త
త్త్వంబులకుఁ గొందఱు వాగాది కర్మేంద్రియపంచకంబును - శ్రోత్రాది
జ్ఞానేంద్రియపంచకంబును - శబ్దాదివిషయపంచకంబును - ప్రాణాదివాయు
పంచకంబును - మానసాద్యంతఃకరణచతుష్టయంబునుం గూడి యిరువదినా
లుగు తత్త్వంబులని చెప్పుదురు। చతుర్వింశతి తత్త్వంబులను శరీరత్రయం
బనియును బంచకోశంబులనియును - బండితులు గణింతురిది యదియపరా
ప్రకృతి యిది క్షేత్రంబును - క్షరంబును - ప్రకృతియు - నహాత్మయు - దృశ్యంబు
ను - నసత్తును - జడంబును - దుఃఖాత్మకంబును - సంసారంబును - ననఁబడుఁ - ద
ప్తాయః పిండంబుతోఁ గూడి ప్రకాశించు కృశానుచందంబున మిథ్యాతాదా
త్మ్యధ్యానంబుచేత దీనితో నెనసి ప్రవర్తించు మదంశభూతుండైన జీవుండు పం
చవింశకుండై తండస్మదీయపరాప్రకృతి క్షేత్రజ్ఞుండును - నక్షరుండును - బు
రుషుండును - నాత్ముండును - ద్రష్టయు - సద్రూపకుండును - చేతనుండును -
సానందమయుండును - సంసారియు - ననం దేజరిల్లుచుండు - నదియెట్లనినఁ బూ
ర్వోక్త తత్త్వంబులలోఁ బ్రధానావయవంబును - సర్వకార్యకారణాశ్రయం

బును- సకలవాసనామయంబును- ననాద్యనిర్వచనీయాజ్ఞానకల్పితంబును నై
నబుద్ధ్యహంకారాత్మకాంతఃకరణవృత్తివిశేషంబునందు జలఘటంబునందా
దిత్య ప్రతిబింబంబును దర్పణంబునందుముఖాభాసంబునుందోచిన విధంబు
ననస్వచ్ఛాయ ప్రతిఫలించి, తదుపాధికుండై కరణభోజ్యజ్ఞాన ప్రమాణశబ్దవా
చ్యంబైన స్థూలగోళకా సహిత జ్ఞానకర్మేంద్రియ ప్రాణపంచక సమష్టి
తమనశ్చిత్తాత్మ కాంతఃకరణవృత్తి విశేషసాధనంబు చేతఁ గ్రాహ్య భోగజ్ఞే
య ప్రమేయ శబ్దవాచ్యలబులైన శబ్దాది విషయంబుల ననుభవించుచుఁ
గర్తయు భోక్తయు - జ్ఞాతయు - బ్రమాతయు - శ్రోతయు - స్ప్రష్టయు
ద్రష్టయు రసయితయు - ఘ్రాతయు - వక్తయు - దాతయు గంతయు - విస
ర్జయితయు - నానందయితయుఁ - బ్రాణియుమంతయు - దేహియు జీ
వుండునను బ్రసిద్ధుండయి సమధిక శరీరజాగ్రదవస్థాభిమానియైవిశ్వుండన-
సూక్ష్మదేహస్వప్నావస్థాభిమానియై తైజసుండనఁ - గారణాంగసుషుప్త్య
వస్థాభిమానియై ప్రాజ్ఞుండన - విలసిల్లినిఖిల వాసనాసమేతుండయియయు
సాక్ష్యంతసాన్నిధ్యంబు వలననయస్సంచలించెడు తెఱంగున సూర్యాలోకం
బునాశ్రయించి స్వస్వవ్యాపారంబులం బ్రవర్తించు జనంబు భంగిసర్వా
ధిష్ఠానభూతుండును - బ్రధానపురుషేశ్వరుండును - బురాణపురుషోత్తమా
ఖ్యుండును - దనకుముఖ్యబింబభూతుండును - షడ్వింశకుండును - బరుం
డును - బరమాత్ముండును నైననాసన్నిధానంబువలననస్మదీయతేజంబాసం
శ్రయించియున్నెఱుఁగక తన్ను నామరూపాత్మకునిం గాఁదలంచి సంసృతిచ
క్రంబునం బరిభ్రమించుచుండు - నిట్లనాద్యనంతకాలంబు ప్రవర్తించుచుం
డియెట్టకేలకు ననేకజన్మార్జితపుణ్యపుంజపరిపాక విశేషంబువలనను మద
నుగ్రహంబువలననుఁ బరిశుద్ధహృదయుండును - సాధన చతుష్టయసంపద్వి
శిష్టుండునునయి సద్గురు చరణకమలంబు నొందితత్ప్రసాదలబ్ధాత్మానాత్మవి
వేకజ్ఞానసహితుండయి యుక్తుండు గాయాద్యహంకృత్యంతంబయినక్షరం
బంతయుఁ దానుగానని నిరాకరించి కలశ జలనాశానంతరంబున నుపసూర్య
కంబు మార్తాండునిం జెందినకయి వడిముకురవియోగంబగుచుండ వదనా
భాసంబు ప్రధానాననంబునఁ గలసినరీతిమఠఘటకుడ్య కనూల స్తంభపటాద్య
ఖిలమూర్తద్రవ్యంబుల వేఱ్వేఱవిభజించిన శేషవస్తు నిషేధావధీభూతం
బును నమూర్తంబునునగు తదవచ్ఛిన్నాకాశంబు మహాకాశంబయిన పగి
దిదనుత్రయవిలక్షణుండును - నవస్థాత్రయ సాక్షియుఁ - బంచ కోశవ్య

తిరిక్తుండును నయి యఖండాద్వితీయసచ్చిదానంద స్వరూప పరిపూర్ణపర
బ్రహ్మతత్వమాత్రుండను నట్టిక్షరాక్షరాతీత పురుషోత్తమతత్వంబేనని చెప్పి
మఱియు నిట్లనియె ॥ గీ ॥ పంచవిషయములను బంచేంద్రియములచేఁ । గాంచు
తెఱఁగి నేను కపివరేణ్య । పంచకోశములను బంచభూతంబుల । నెంచిచూ
చునట్టిమేటి కనేను ॥ లయవిభాతి ॥ తెలిసెనిది నాకిపుడు తెలియదది లెస్సగను
దెలియ వివరింపుదును దెలిసెదనటంచుం । బలికితి నిబలుకని నింకఁ బలికెదనటం
చుమదిఁ దలఁపకుఁ దలంచితినిఁ దలఁచెదనటంచున్ । వెలపలను లోపలను దెలియఁ
బహువృత్తులను దెలియుచు వెలుంగులను వెలుఁగులకుచుండం । గలయు వె
లిఁగించు తొలి వెలుఁగును మినేనునను దెలియుము వివేకదశగల మనముచేతన్॥

మ ॥ నతదేవా వెలిలోఁ బదార్థములనానాచిద్రభాండోదర । స్థితదీ
పం బెలిఁగించు చందమున హృద్ధీప్రాణదేహేంద్రియా । న్వితదేహస్థుడనై
న నేననిశమున్నిర్లేతుకాజ్ఞానక । ల్పితబాహ్యాంతరనామరూపతతులన్ లీల
న్వెలింగింపుదున్॥ ఉ॥ తమ్ము నెఱుంగలేవు విహితమ్ముగ దేహము ప్రాణపజ్ఞా
చి । త్తమ్ము దశేంద్రియమ్ములు చితమ్ముగ నన్యముగాన లేమిస । త్యమ్ముగ సూ
కపీంద్ర సతతమ్మును వానిఁ దదీయకార్యజాతమ్మును నేను గాంతు నవ్యతమ్ముగన
న్నుబుద్ధి తమ్ముగాఁదగన్ ॥ శా॥ ధీచేతోవిషయాస్త్రసంఘములకు జ్ఞాతృజ్ఞానవి
జ్ఞేయాముల్ । సూచించుం దగఁదల్లరూపాదయములన్ సుషుప్తిప్రబోధంబులే ।
నాచిత్రంబుల వానిఁజేయు నిజమాయన్ సాక్షినయి చూచుచున్ । రోచిష్ణుత్వ
ము చేవసింతు సదసద్భ్రాంతిరిక్తంబుగాన్ ॥ కం॥ మత్సాన్నిధ్యమువలన నజీఁ
త్సాహంకారపవనచిత్తేంద్రియముల్ । పత్సాచలించుసుమిరం । గత్సదయ
సాకాంతసూదికలచందమునన్ ॥ క ॥ తపాయఃపిండాంత । ర్వ్యాప్తానల
మండలంబువశువునమాయా । గుప్తబ్రహ్మాండసము । ద్దీప్తచిదాత్ముఁడ నే
నుధీరవరేణ్యా ॥ సీ॥ ధరణీజలానలమరుదంబరాంతతా విస్టాఖిలాధారదృష్టి
నేను । ఆదిత్యచంద్రగ్రహావళీతారా తటిత్సంవ్యాప్తదివ్య తేజంబు నేను ।
అమరమానవతిర్యగాదిచేతనధీప్రకాశమానజ్ఞానఘనుఁడ నేను । బ్రహ్మాదిదే
వతాప్రార్థనీయానంతకల్యాణగుణవిగ్రహుడ నేను । కార్యరూపంబుల
యిన జగంబులకును । న్ఫుటదుపాదానకారణంబును నిమిత్త । కారణము
నయిననిర్మలాకారసత్వ । పరమమాయాసమన్వితేశ్వరుఁడ నేను॥

గీ ॥ వేదశాస్త్రాగమములచే వేదితవ్య । మైనవస్తువు నేను మహాత్ములకు
ను । జపతపోదానయజ్ఞసంచయముచేత । వరసమారాధనీయదైవమును నేను॥

గీ॥ అనఘ సాకారుఁడనుఁ గాను విను సమష్టి । ఘనతనుద్వయతాదాత్మ్యమునను జేరమి । సరి నిరాకారుఁడను గాను సాక్షి నగుచుఁ । గారణశరీరమే నను కలక లేమి ॥గీ॥ అఖిలభూతములందు నే నఖిలభూతములును నాయందు గలుగంగఁ బొరయ నెంచుఁ । గాన నదియు నన్నంటవు వానరేంద్ర । సమతనొప్పారు గగనంబు చందమునను ॥క॥ మృగతృష్ణికల నెఱింగినఁ । దగ జలములభావమగు విధమునఁ దెలివిచే । నగుణుఁడగు నన్నుఁ దెలిసిన । జగములు నాయందు లేవు సత్యంబనఘా ॥ చ॥ అనృతమచేతనంబసుఖమయిన జగంబు ఋతంబు చేతనం । బును సుఖమయి విమూఢులకు భోగముగాఁ గనుపట్టు నెల్లన । నన్నెయుట చేతఁ జుమ్మి దికపీంద్ర ఘృతాన్విత దుగ్ధపూరముల్ । ఘనసధురంబులయి వెలయుక యివడిభక్తజనానురంజనా ॥క॥ జ్ఞానులకఖండ సత్యా । జ్ఞానానందస్వరూపసాక్షి నగుచు విజ్ఞానముచేఁ దెలియంబడి । నేనై సాక్షాత్కరింతు నిక్కంబనఘా ॥గీ॥ అట్లుగావున ననఘ మహాత్ములెల్ల । సచ్చిదానందమయునిఁ గా సర్వకర్తృఁ । కరణకార్యములకు సాక్షిఁ గాఁగ నన్ను । దెలిసి యనవరతంబు చింతింపవలయు ॥ క ॥ అనవిని హనుమంతుఁడు రా । మునిదివ్యపదారవిందములకుఁ ఘనవం । దనమాచరించి పలికె । స్వామియు భక్తియు నదృఢవివేకము మెఱయన్ ॥ ఉ ॥ ఏనియమంబులుం గలిగి యే సమయంబున నెవ్విధంబునన్ । ధ్యానము పూని యోగియగు మానియొ మంత్రము తంత్రమెద్దియో । నీనయరూపమారయఁగ నేర్పడ మోక్షగుణంబొ నెమ్మదిన్ । ధ్యానము సేయఁగావలయు నన్నియు బ్రేమ నెఱుంగఁ జెప్పవే॥

క ॥ అనినఁ జెలునవ్వు నవ్వుచు । ననఘుని దేహాత్మబుద్ధి మల్లగిగొన । నిట్లనియెను హనుమంతునిఁ గనుఁగొని రాముండపలికెఁ గౌతుకమలరన్॥

ఉ ॥ వానరనాథ దేహమును వాయువులింద్రియపఙ్క్తి చిత్తము । న్మానసబుద్ధి లేవనుచు మానము పూనిన మానవాళికిన్ । మానము దేశకాలనియమంబులు మంత్రము తంత్రము న్విధుల్ । వానిని జూడు సాక్షినను వానికిఁ గల్గు నెతద్వికారముల్ ॥ శా ॥ ఆత్మానాత్మలు రెండు వస్తువులు లక్ష్యంబుల్ గదా యందవా । త్మాత్మభ్రాంతి ను వాదిసుండి సహజంబయి యుండఁగా నిప్పుడీ । వాత్మజ్ఞప్తి వటంచు జెప్పితిః కనన్యంబేమియున్ లేదు । ద్ధాత్మప్రత్యగభిన్నపూర్ణపరమాత్మారాముని దక్కఁగన్ ॥క ॥ అసమానసమగ్రతురి । యసమాధినిఁ బొందుమింద్రియమనోబుద్ధి । శ్వసనగ్రసనాభ్యాసన । వ్యసనము డిగి సమరసాత్ముఁడవగుచున్ ॥క॥ మాయామయజాయాసుత । కాయేంద్రియ

మానసాదికపరిత్యాగో । పాయజ్ఞేయామేయ । ధ్యేయాత్ముఁడవీవు నగు వి
ధేయాత వరా * సీ॥ ఏదేశమున నైన నేకాలమున నైన నేమిసేయుచు నైన
నెట్టులను నునఖిలవికారంబులావిద్యకంబులు నేనవికారుండనిప్ప్రపంచనిర్వి
కల్పాఖండనిశ్చలనిర్మలావ్యయసచ్చిదానందనుఁ యతిరిహా । పరిపూర్ణని
ర్గుణ ప్రత్యగాత్మాభిన్నపరమాత్ముఁడనటంచుఁ బరమనిష్ఠ । సంతతంబునుద
నుగాంచుసజ్జనునకు । మంత్రతంత్రంబు లేలకర్మంబు లేల । జపతపోవ్రత
దానయజ్ఞంబు లేల । నామవర్ణాశ్రమాభిమానంబు లేల ॥గీ॥ వాయుసుతస
ర్వవాసనావాసితంబు । సూక్ష్మదేహంబు జడమనుసుమ్ము దాని । నంటక
వెలుంగుచుండు చిదాత్ముఁడచ్చి । దాత్ముఁడనువానివికృతు లెట్లంటుననఘ॥

సీ॥ ఘటగతాకాశవికారముల్ తత్స్రకాశకసూర్యునంటనిచందమునను ।
దేహేంద్రియప్రాణధీమనోహంకారతద్ధర్మతతులు తద్భాసకుండు । సా
క్షియైయొప్పుసచ్చిదానందమయాత్మునిఁబొరయవయ్యాత్ముఁడనుచు । వె
లుఁగుపండితున కెవ్విధమునఁగల్గువర్ణాశ్రమాచారాదులు రసిచూడఁ । కర్త
గాఁడుగానఁగరణకార్యములును । భోక్తగాఁడుగానభోజ్యభోగ । ములు
ను లేవు సర్వముగ గల్గవతనికి । సర్వదూరుఁడగుట సాధువర్య॥

క॥ జ్ఞానియనఁగ వేతొక్కఁడే । నేనుసుమీ తెలియవాతనికి నాకును । జ్ఞా
నముచేఁబరికించిన । గానఁబడదు భేదమెంతయు గనినుతచరితా । క॥ జ్ఞానికినే ను
బరోక్షుఁడ । గానుబరోక్షుండునాకుఁగాఁడతఁడిజ్ఞిను । జ్ఞానంబజ్ఞానులకిది ।
గానఁబడదు తారునన్నుఁగానమినఘా । క॥ త్రిగుణాత్మికయగు ప్రకృతిం । బరి
కినచో సగుణుఁడంద్రు దానివిడుచుచో । నగుణుఁడనియంద్రు నన్నతి । సుగుణ
లునీ రెండు గానుసుమ్మవిశేషిక॥ ... ... *

వ॥ అట్లుగావున ॥ లయగ్రాహీ॥ భృంగములయందును బతంగములయం
దును విహంగములయందును గురంగములయందుఁ । సింగములయందును
మతంగజములందును దురంగములయందును భుజంగములయందే । కాం
గులకు దేవమునిపుంగవనరాది ఘనజంగమములందును నజంగనుములందు ।
స్సంగమును భంగమును గలుగ కొక భంగిని నెలుంగునదు నేనని కనుంగొనుము
వత్సా॥ గీ॥ తనువు తానను దృష్టివైతనువుకర్త । కనీశముగుణత్రయమ్ము తో నె
నసియున్న । యమ్మనమెయమ్ము దానికాయమ్ములతిర । యమ్ములైతోఁచునతివి
షయమ్ములనఘ॥ క॥ మానసమఖిలంబునకుఁ । బ్రధానంబు ప్రధానమే ప్రధానము
మదికిఁ । దానివిడిచినను గనుమది । తానవమున్ బొందియుంతఁ దానవసిచెడుఁ॥

గీ॥ ప్రకృతివికృతి వాని ప్రకృతియొటింగిరయా। సుకృతినన్నుఁగనుము ప్రకృతమునను। వాత్మనెఱుఁగునప్పుడా ప్రకృతియేయప। కృతియొనర్చుచుండు నెపుడుఁగడఁగి ॥క॥ ఖంబును మీనువిషయసు। ఖంబును మీ త్రిజగదభిముఖంబును మీమః। ఖంబును మీయదితర్గ్వము। ఖంబును మీనిరతిశయసుఖంబుకమీం ద్రా॥ క॥ వినువిను వీధి తెలంకున। ఘనఘనమయిమిభువుసర్వగతమైతగుచేఁ। దనుఁదనుఁదను తేనువుగఁగని। మను మను జని బ్రతుకు బ్రతుకుమారుతతనయా ॥క॥ సారాసారవిచారవి। శారదుఁడవు సుకృతి వికృతిజనికృతితతికిన్। శారదనీరదవారవి। దూరవియత్తలముభంగి దోలగి వెలుంగున్॥

క॥ పరమయిసురుచిరమయిసుఖ। కరము లుతనుమానసాదికరణావళిస। త్పరమా పరమాదరమా। స్థిర మోదాకరపదాత్మ ధీరతిగలుఁగన్॥

క॥ తరమా పరమానందే। తరమా జగమును చుఁజూడదధరమాధునకా। చరమార్థము దెలియుటకు। పరమా గురుకరుణవడయు నవజ్ఞున కున్॥

వ॥ అనియివ్విధంబునను యుపదేశించి హనుమంతునితో శ్రీరామచంద్రుండు మఱియును * సీ॥ అస్తోకసత్వరూపా స్తిచేనతతవిధ్వ స్తకాముండు నిరస్తమోహుఁ। డస్తంగతాసుండపాస్తలోభుండు సన్య స్తరోషుండు విప్ర స్తమదుఁడు। గ్రస్తనిస్తుత్యేంద్రియ స్తోముఁడ శ్రాంతవిస్తారితపథిప్రశస్తుఁడగుచు। స్వస్తిసుస్వకన్య స్తనిజాచార్యహస్తాబ్జవిదితదిద్వస్తుతత్త్వ। డమితశ్రమదముముఖగుణసముదయయుత। సుముఖ సనుర సవిమలహృత్ప్రమలుఁడఖిల। విషమవిషసమకలుషవిష విముఖుఁ డయిన మేధావితత్త్వబోధాహుఁడనఘ॥ఉ॥ మానును మిథ్యగా దెలియు మాయనుఁదత్ప్రతమొంల్లకల్లసు। మాయనుమేమ సేనను మాయుకసాక్షిని నీవు చూముకో। మాయనుఁజూడఁగానితరమాయను నేననినిశ్చయించుకో। మాయనుఁ గాకపోనితరమాయను మానముమాను మాయనున్॥ వ॥ అని వెండియు నిట్లనియె నిదియారూఢుని ప్రకారంబింక నారూఢుని మార్గంబు వివరించెద॥ .. *

సీ॥ మేధావి మొదలఁదా సాధూక్తశాస్త్రాదిసాధనా సాదితబోధుఁడైన। దాతింద్రియములఁ రోధించి మనములో శోధించి కామసుక్రోధముఖవి। రోధియూథంబుల వేధించి బాధించి బాహ్యయోగ్యాఖిలోపాధులమని। మెఠించి సర్వనిషేధావధీభూతసాధిభూతాధిదైవాధియజ్ఞ। బోధమయుని రుపాధికాగాధలసద। బాధకానందవిమల పాథోధియగుచు। వ్యాధులమహోధుల జయించునట్టిఘనసమాధిసుఖలోలుఁడగువాఁడె సాధకుండు॥

సీ॥ శ్రీమత్సదాచార్యశాసనాశిక్షుండబ్జాసనాసీనుండబ్జాసనారి । వాసవారాయణోపాసనామ్నాయాంతవాసనావాసితోల్లాసహృదయుండయి సనాతనసిరాభాసనానాభావభాసకానందసత్యాసమాన। ధీసాక్షివరవిద్యాభాసయుక్యసంకేతాభ్యాసవిసర్జితాయాసుండగుచుఁ । గానుపీసంభుపయు సువతీసుతార్థ । దాసదాసీజనములవయునాసఁజేసి । మోసపోవకవోస్యము లోస్సికోనక । వాసుదేవాత్ముఁడయివిద్విలాసుఁడగుచు ॥ సీ॥ శిష్టవరేణ్య నిరీక్షష్టోపదిష్టార్థదృష్టిశిష్టసంతుష్టుఁడగుచుఁ । స్పష్టమయియమూఢసంజుష్టమై త్రిగుణసంశ్లిష్టమయి పసమనికృష్టమగుచు । దుష్టమయి పరగు నీవ్యష్టిసమష్టిరూపాష్టప్రకృతిమయదృష్టజగము । భ్రష్టంబుగాఁగ నష్టంబుగా నాత్మదృష్టిచేఁగనియవశిష్టుఁడగుచు । విష్టపస్రష్టయోగదన్వృష్టుఁడగుచుఁ । ద్రష్టయై నిత్యనిర్మలోత్కృష్టుఁడయివి । శ్రేష్ఠుఁడగు తన్నుఁగాంచి విస్పష్టముగన । భీష్టఫలసిద్ధిఁగాంచు సంతుష్టుఁ డగును ॥ సీ॥ దాంతుఁడయి సకల వేదాంతతాత్పర్యపర్యాలోచనము కౌశలంబు చేతఁ । జేతనాచేతన వ్రాతసంయుతపంచభూతాత్మకద్వైతజాతమెల్ల । మెల్లనఁ గన యుండమిథ్యగాఁ భావించి నిరుపమానందాంబునిధిమునింగి । నింగిభంగి నెసంగినిరవయవాత్ముఁడయి కారణాకార్యవిహారరహిత । హితఁరిహానిరామయనిర్వికల్ప। కల్పనాతీతసద్వ్యత్సుఖస్వభావ । భావనాభావశూన్యవిద్భ్రహ్మమగుచు। సంతసించుచుమునుండు సజ్జనవరుండు ॥ సీ॥ దేహంబునింద్రియబృందంబు నొకటుగప్పంచకంబుఁగాఁ గందిక్రిందుపడిద । యందంబుగమనోవపిండంబునకు మూలకందంబునౌచి దానందజలధి । యందంబుదింపు వమందంబుగాఁ నొందు చందంబునంబొంగి మందువెల్ల । నందంబిననుసభినందించనను మేలుఁ జెందించినను గీడుఁ జెందు నప్పు । డెందుఁదళుల కదింపుగానందుకొనుచు । సందియంబులసందడి డింద జేసి। కందు లేనిమనీషసనందనారి। వంశీయుండనయున వాయుందుఁగలియు॥

క॥ కావుననీవును పావన । భావనచేనింద్రియములభంజించిమనీ । షావిలసదందియసిశేము । భావింపుమునన్నునిజనపవనఁడవగుచున్॥

గీ॥ ఆంజనేయసచ్చిదానందమయునిఁగా। నన్నుఁగాంచుతెఱఁగువిన్నవింతు । నమలమనముచేత నవధరింపుమునీవు । సకలసంశయములుసమసిపోవు ॥ పంచచామరము॥ అనాదికాలమూలగాననంతదేహవర్ణనగో । త్రనామరూపసౌఖ్యదుఃఖధర్మపాపకోటులున్ । వినాశమొందుచుండఁబూనినీనిఁజూచుచుందునే। ననాదినౌటసత్స్వరూపుఁడం బ్రసన్నమావృతీ।

ఖగంబులుఁదురగంగపన్నగంబులుఁ బవనంబులుఁ । మృగంబులున్నగంబులుఁ మహీనగాదికంబులుఁ । జగంబులుఁ లయంబునొందఁ సాక్షిన ఋసమస్తముం దగంగఁజూచుచుండుదుఁ సదా సదాత్మకుండనై ॥ .... *

సీ॥ దేహేంద్రియ ప్రాణధీమనోహంకారాదితతము ల్విమతమ చేష్టలుడిగి । యలఘుసుషుప్తియం దజ్ఞానమునలయ మొందిన వేళ నే నుంటఁ జేసి । యేమియు లేదని యెఱుఁగుచు వాసనా భావమంతయు నుస్వభావము గను । గావున విను తన భావానుభవము సంస్మరియించు మేలొన్న సమయమునను । వరుసతోని ట్లుజాగరస్వప్నసుషుప్తు । లనుదినంబే బడెంచుచు నరుడు చుండ । నేకరూపుఁ డను ఋ వాని నెపుడు గనుచు నునికివలన నుసద్రూపుఁడను గపీంద్ర । గీ॥ జాగరంబునం దుస్వప్నసుషుప్తులు । స్వప్నమున సుషుప్తి జాగరములు । సదుసుషుప్తి యందు స్వప్నజాగరములు । గలుగ నేను పీనఁ గాంచు నెపుడు ॥

సీ॥ భువి నవస్థాత్రయంబున నేకరూపత నొకదివసంబునందున్నయట్లు । వినుమతీతానాగామి దినవారపక్షమాసాబ్దయుగ ప్రకల్పాంతములను । నొక్కచందంబున నుండుచుఁ గాన సద్రూపుఁడను వినిశ్చయముసుమ్ము । యటుగాక బాధవోగ్యములగు నదేహేంద్రియ ప్రాణధీమనోహంకృతులును । నేను గానని భావింపనిఖిలకృత్య । నయసిషేధావధీభూత సర్వబాధ । వర్జితాశేషసాక్షినయి వలయుచునికి । వలనసత్యస్వరూపుఁడనలఘుచరిత ॥

వ॥ మఱియులఘుస్వరగోచ్చారణమాత్రకాలంబుని మేషం బట్టిని మేషంబులు పదునెనిమిదైన కాష్ఠ యనియుముప్పదిమైనకళయనియన్ని యాయి నక్షణంబు పండ్రెండు ముహూర్తంబన్ముహూర్తంబులు ముప్పదియైనను అహోరాత్రంబు గనుచు నయ్యహోరాత్రంబున శరీరేంద్రియ ప్రాణాంతఃకరణంబులు స్వస్వవ్యాపారంబులు చాలించి తముఁ గారణంబయిన సుషుప్తిరూపావిద్యాంధకారంబునందు లయంబు నొందు నప్పుడు జాగ్రత్స్వప్నాత్మకంబగు నఖిలప్రపంచంబు వాసనారూప మాత్రంబయి పల్లవపత్రపుష్ప శలాటుఫలమూలశాఖోపశాఖాత్మకంబగు నవటవృక్షంబు వటబీజంబునందును నానావిధవర్ణయుక్తంబయిన మయూరంబు తదీయాండాంతర్జలంబునందు నున్నచందంబున నుండు నిది నిత్యప్రళయంబన నొప్పు - నయ్యహోరాత్రపంచదశకంబు పక్షంబయ్యె శుక్లకృష్ణాఖ్యపక్షద్వయంబు మాసంబిది పితృదేవతలకొక్కదినంబగు - నమ్మాసద్వయంబు ఋతువు ఋతుత్రయంబయనంబు దక్షిణోత్తరసంజ్ఞికాయనద్వయంబు సంవత్సరంబది దేవతల

కొక్కదినంబగుఁ దద్దివస వాసరపక్షమాసక్రమంబుచేత ద్వాదశసహస్రవత్స రంబులయిన కృతత్రేతాద్వాపరకలియుగంబులు నాలుగుంజనిన నయ్యుగచతుష్టయంబును మహాయుగంబని చెప్పఁబడు నవి డెబ్బదియొకటి యయిన మన్వంతరంబు చెల్లు నమ్మన్వంతరంబులు పదునాల్గుచనిననది నలువకొక్కపగలగు నదిచతుర్యుగసహస్రపరిమితంబా పగటిలోఁ జతుర్దశమనుప్రళయంబులును ననేకయుగాంతప్రళయంబులును బ్రవర్తించునవియునయి మిత్తికప్రళయంబుల వాంతరప్రళయంబులనం బ్రసిద్ధంబులగు నందుచేత శతాబ్దంబులుచనిన జతుర్ముఖుండు నాకంబుఁ జెందునయ్యెడ మృత్యువు సమస్తజీవుల నొక్క-పెట్టం బరిమార్ప రుద్రుండు చిచ్చుకన్ను తెఱచి చూచు నాదిత్యుండు చంద్రుండును మాతృకలు గైకొని ప్రకాశించు నవ్వేళ ప్రజ్వలజ్జ్వాలాకీలంబగు మహానలంబు జనియించి విశ్వంబు సంతయు భస్మీభూతంబుఁగాఁ జేయు సప్తమారుతంబులు నొక్క-పెట్ట విసరున వమేఘంబులుప్పతిల్లి యమోఘంబులయిన మహాదివ్యవర్షంబులు మహావర్షంబుఁ గురియు నందువలన సమస్తసముద్రంబులుం గలసి యేకార్ణవంబయి మహామహీమండలంబు నాక్రమించు నంత నీధరణీచక్రంబు మహాసలిలమధ్యంబున బహులోకంబుల స్వల్పలోష్టపిండంబు విధంబున విరిసి చెడుఁ దప్రాయః పిండంబొక తోయకణంబునుం బీల్చి నకయువడి బడబాగ్ని విజృంభించి యమ్మహాంభోరాశినిఁ బానంబు సేయు దీపంబును గాలియార్చినభంగి నమ్మహాతేజోమండలంబును మహావాయువు దెగటార్చు నమ్మహా జంఝామారుతంబు నిరాధేయంబగుటం జేసి యంతరిక్షంబునం గల యంగిరిగియందు సుషుప్తి నుండుఁ బ్రాణంబుల పోలికమ్రుక్కుశబ్దరూపంబయిన నింగిని శ్రోత్రరూపంబయిన సంకల్పంబు మ్రింగిన లెఱుంగన నయ్యాకాశంబును మహామనంబు గ్రసించుఁ బంచతన్మాత్రసహితంబయిన యమ్మహామానసంబును నిద్రాసమయంబు గబళించు చాడ్పున నహంకారంబుగ బళించు నయ్యహంకృతి మహాబుద్ధి మెసంగు నమ్మహాబుద్ధియె మహాతత్త్వంబని చెప్పనొప్పు నమ్మహాతత్త్వంబును నవ్యక్తంబు తనయందు విలీనంబుగావించి యడంచుకొను సమాయావిద్యావ్యక్తతమస్సుషుప్తిప్రకృత్యానందాదిశబ్దవాచ్యంబయిన ప్రధానంబదియె బ్రహ్మప్రళయంబగు నయ్యనాద్యనిర్వచనీయాజ్ఞానంబు సద్రూపకజీవేశ్వరైక్యజ్ఞానానుభవసమయంబున నభావంబగు నదియె మహాప్రళయంబగు నిట్టి నిత్యనైమిత్తికదైనందినకల్పాంత మహాప్రళయంబులందుండే నొకటిచేత బాధింపఁబడక సాక్షినయి

వాటినన్నింటిని జూచుచుభూతభవిష్యద్వర్తమానకాలంబులయందే క
రూపంబుగానుండుటంజేసి సద్రూపుండన గుదునని యుపదేశించి వెండియు
నిట్లనియె॥ సీ॥ ఇదిఘటంబిదిపటంబిది స్తంభ మిదికుడ్య మిదియులూఖలముసలముల
మిదియటంచు । ఇదిభూమియిదిజలంబిదితేజ మిదివాయు విదిగగనంబిదియాకాశం
మిదియటంచు । ఇతండుదివాకరుండితండు నిశాకరుండివి తారలు గ్రహంబు లి
వియటంచు । ఇవియచేతనములివి సచేతనములంచు నితండు తాత యితండు తండ్రి యితండు జే
సటంచు । నరయవాకంబు భిన్నంబులయిజడంబు । లయిన బాహ్యపదార్థ-
సంఘాతుల నెల్ల । సాధనము లేకయె తెలిసెడి సాక్షినగుట । నేను చిద్రూపుం
డనున్నవాన సేంద్ర * సీ । ఇదిశరీరంబిదియింద్రియనికరంబులివి పంచవిష
యంబులివియప్రాణ । మిదిమనంబిదిచిత్తమిది యహంకారంబునిదిబుద్ధియు
దివిద్యయిదియవిద్య । యిదికామమిది క్రోధమిదిలోభమిది మోహమిదిమహా
మత్సరమిది మదంబు । నిదిజాగ్రత స్వప్నమిది సుషుప్తితురీయ మిదియిదియ
నుచు నామెదునడోంచు । నాంతరపదార్థముల నెల్లనవరతము । సాధ
నంబేమియును లేక సాక్షినగుచు । నే నెఱుంగుదుగావున సత్యవిమల । చిత్స్వ
రూపుడనగుదు రాజితవిచార ॥ శా॥ వరుసంబ్రాప్తములయిన దుఃఖములం బో
వం జూచుచు భూరిసు । స్థిరసౌఖ్యోన్నతిః జెందియుంటకు నేం జింతింపు
దుంగానసే । బరమప్రేమరసాస్పదుండనగుదు భావింపనట్లౌటచే । బర
మానందైకమయాత్ముండం జుమి జగత్ప్రాణాత్మజా నిత్యముక్ ॥ గీ॥ వివిధదుః
ఖాత్మకములయినవిషయతతులు । తోడరియత్యంతసుఖములయితోచు నెల్ల
నతులితానందమయుడనయినట్టి నాకు । నలలితాభాసమాత్రంబువలనం జువ్వె॥

గీ॥ దుఃఖమాగంతుకంబయితోచుచుండు । సుఖముస్వాభావికము నా
కు సూరివశ్య । యట్లుగావున నిరతిశయాప్రమేయ । నిరుపమానందమయుండ
ను నేను పుత్ర ॥ వ॥ ఇట్లు కాలత్రయాబాధ్యత్వంబువలనను స్వారోపితాశేష
పదార్థభాసకత్వంబువలనను బరమప్రేమరసాస్పదత్వంబువలనను సచ్చిదా
నందస్వరూపుండనయిన నేను మణికనక రజతతామ్రలోహకాంస్యమృణ్మ
యఘటంబులలోపల మెలుపల నంటక నాకాశంబు వ్యాపించినచందంబున వి
యత్పవనతేజో జలభూదేవ మానవతిర్యక్స్థావరాది చరాచరంబులయందు
బాహ్యాభ్యంతరంబుల నసంగుండనయి నిండియుండుటంజేసి నాకు దేశకృ
తపరిచ్ఛేదంబు లేమనవాద్య నిర్వచనీయమాయాకల్పిత భూతవర్తమా
నభవిష్యత్సమయంబులయందేకరూపత్వంబు చేత సాక్షినయి యుండియు

వానినెల్ల నెల్లప్పుడు దృశ్యంబుగా నెఱుంగుట వలనఁ గాలకృతపరిచ్ఛేదం బుగల్గుట మఱియును వృక్షంబునకు వృక్షాంతరంబు సజాతీయంబు శిలాదికంబు విజాతీయంబయి పత్రపుష్పఫలాదికంబులు స్వగతంబులయి యున్నటులే విదేహి యీ యాత్మప్రపంచంబ స్వరూపంబగుటవలన నిరవయవంబును వ్యాపకంబును సంగంబు లేనియును గగనంబునకు నభావ రూపంబస్వభావంబ గుటవలనను శశవిషాణంబెట్టియుంగాని పగిదిసజాతీయ విజాతీయస్వగతంబులు గానేరవట్లగుటవ స్తుకృతపరిచ్ఛేదంబు శూన్యంబగు నివ్విధంబున త్రివిధ పరిచ్ఛేదరహితత్వంబువలన నద్వితీయ పరిపూర్ణ ప్రత్యగభిన్న పరబ్రహ్మ చైతన్యంబు నగుదునని వెంచియుంట్లనివె॥ ... . *

గీ॥ ఏనఖండసచ్చిదానందమయుఁడను। ఇట్లు వెలుఁగుచునికి నెఱిఁగి నన్ను। నేనటంచుఁ దెలియుచుంటి నిపుడు సమత్వభావ। పాత్రులగుచుము క్తుల గుదురనఘ ॥ సీ॥ అనియిట్లు బోధించి యానందమూర్తియై శ్రీరాఘవుఁడు నిజ శ్రీపదార। విందంబులకు భక్తివందనంబులు సేయు హనుమంతుఁగని గారవించి ప్పడతని। శిరమును స్వార్ద్రశిఖరంబుపై నున్న కరారవిందములఁ దాయం గఁజేర్చి। తననిహ స్వమ స్థిరయోగమిప్పుడే తెలిసినారుటయునా తెలిసినీవు। తెలిసినీవని దెలుపగా దెలియునేద్వి। యదిఘనీవని వెలుగు చేనఁ గలసుఖసిద్ధిగ తానాద్యవిద్యాంధతిమిరమెల్ల బాపి కేవలతత్త్వరూపంబుఁ జూపె॥ ఆసమయంబున॥

చ॥ అటుఁబొడఁగాంచె మారుతి హృదంబుజమందు ప్రతి బింబితస్ఫుర। చ్చటులపునఃపునశ్చలనసద్విషయస్ఫురితోదితదివ్యాన్వితో। త్రుటిపటుదీప్తవృత్తిసహితజ్ఞకళాగణివేశముస్వకేం। కటనిజభాప్రకాశితజగద్వ్రజకోశము స్వప్రకాశముఁ॥ గీ॥ అట్టితన్నుఁగాంచి యానందమూర్తియై। చిత్రరూపమట్లు చేష్టలుడిగి। తనువుమరచి కాంతదనపూరకుండౌనా। యాంజనేయుఁడో హిమాద్రితనయ॥ గీ॥ లిప్తమాత్రంబవిద్యావిలిప్తమాత్ర। మైనఘనుని నెన్నలేరు బ్రహ్మాదులనఁగ। క్షణము సర్వజగద్విలక్షణముఁ బొందు। వానినుతియింపఁ దరమె యెవ్వరికినైన॥ గీ॥ అట్టివిజ్ఞానయోగసమాధిఁ బొంది। యనుపమానందమూర్తియైయాంజనేయు। డిట్టికేల సమేల్కని యెమరుచున్న। రామచంద్రునిజూచి సంభ్రమముతోడ॥ క॥ మూఢత్వమునుడిగి యోగా। రూఢుండై భక్తిఁ బొగడ నెంచిన నపుడా। ప్పౌష్టికమతిఁ జూచి రాముఁడు। గాఢాలింగనముచే పెంగాంచె మహోదక॥ .. ..

వ॥ ఇట్లు గారవంబు జేసిన నయ్యాంజనేయుండు పరమేశ్వరునకనేకవిధ ప్రార్థనమస్కారస్తోత్రంబులు గావించెననిన విని పార్వతీదేవి యటమీఁద శ్రీరామస్వామి యేమియుపదేశించె ననిన శ్రీమహాదేవుం డిట్లనియెను॥

చ॥ కలుషవిదూర నిర్గతవికార సురాంబుజసూర సూరిహృజ్జలజవిహార రమ్యసుఖసాగర విశ్వశరీర భూరినిర్మలగుణవారవారిధి సమాన గభీర సుమేరుధీర స | న్నలినభవాభవాదినుత మనః కలితాత్మవిచారకారణా॥

క॥ సర్వేశ్వర సర్వోత్తమ | సర్వవ్యాపార సాక్షి సర్వాధారా | సర్వజ్ఞ సర్వతోముఖ | సర్వాధిష్ఠానభూత సర్వాకారా॥ .... *

మాలిని॥ ప్రణమితమునిజాలా భాసురానంతలీలా | ప్రణతనిఖిలదేవా భవ్యదివ్యప్రభావా | ప్రణవజపనిధానా బ్రహ్మవిద్యానిధానా | గుణనిధి జగదీశా కోటిసూర్యప్రకాశా॥ ... ... :

గద్య॥ ఇది శ్రీమన్నారాయణమహాదేవ గురుకరుణా కటాక్షవీక్షణ విమలీకృతనిజహృదయ కమలకర్ణికాంతస్పందశీతాఖండసచ్చిదానంద రసైకస్ఫూర్తిపట్టుక్ర సీతారామమూర్తి పరశురామ పంతులింగమూర్తి గురుమూర్తి ప్రణీతంబైన శ్రీసీతారామాంజనేయ సంవాదంబను యోగశాస్త్రంబునందు సాంఖ్యయోగానుభవవిచారంబనునది.

ద్వితీయాశ్వాసము,

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః,

సీతారామాంజనేయసంవాదము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీయోగీశ్వరదత్తా | త్రేయపదాంబుజవిధేయధీరనికాయ | ధ్యేయాఘనసచ్చిత్సుఖ | కాయమహాదేవదేశిక ప్రభురాయా॥ ... *

వ॥ అవధరింపుము శ్రీమహాదేవుం డమ్మహాదేవికిట్లనియె నట్లాంజనేయుండు పరమసాంఖ్య రాజయోగ సమాధివలన మేల్కని బ్రహ్మానందభరితాంతఃకరణుండయి తనముందరనున్న శ్రీసీతారామ గురుని గనుంగొని యనేక సాష్టాంగ దండప్రణామంబు లాచరించి నిటలతటఘటితాంజలిపుటుండయి యిట్లని వినుతించె॥ .... *

దండకము.

శ్రీరామరామా త్రిలోకాభిరామా పరంధామ నిష్కామ సంపూర్ణకా
కామాంబుధేంద్రాంతరంగాబ్ధి సోమా లసద్దివ్యనామా విరాజద్గుణస్తోమయు
క్తప్రకాశ స్వరూపంబ వాచ్యంబ చింత్యంబనంతంబనంగంబ ఖండంబబా
ధ్యంబసాధ్యంబ భేద్యంబ విచ్ఛేద్యమాద్యంత శూన్యంబజంబప్రమేయంబవి
జ్ఞేయమజ్ఞేయ మద్వంద్వమవ్యక్తమగ్రాహ్యమధ్యాత్మమేకంబ రూపంబ
నాశ్యంబరక్తంబ శుక్లంబ కృష్ణంబ పీతంబ పీనంబసూక్ష్మంబదీర్ఘంబ హ్ర
స్వంబబాహ్యంబ జంతుగంబవ్యక్తంబింద్రియాగోచరంబ ప్రతర్క్యం
బనిర్దేశ్యమాద్యంబదృశ్యంబ కంపంబలక్ష్యంబలిప్తంబశబ్దంబ సంస్పర్శభూ
తంబరూపంబును స్వాదుగంధంబ వాఙ్మానస ప్రాప్యమయి పూర్ణమయి
నిత్యమయిసత్యమయి స్థిరమయి బుద్ధమయి ముక్తమయిశాంతమయి కేవ
లంబయి నిరాకారమయిసచ్చిదానందరూపాత్మచైతన్యమై సర్వభూతోరు
దేహేంద్రియ ప్రాణబుద్ధ్యహంకార చిత్తాదిదృశ్యప్రపంచంబు నాజత్యుదీ
విశ్వమెల్లన్వెలింగింపఁగాఁ జేయురీతిం బ్రకాశింపఁగాఁజేయఁగా సాక్షివై
యాకసంబేకమయి సర్వభాండంబులందంతటన్ లోపలన్వెల్పలన్నిండి
యున్నట్టులాకాశవాయ్వగ్ని వార్భూమి నానావిధాశేష భూతంబులం
దంతటన్నిర్వికారుండవై యుండి కర్తృత్వభోక్తృత్వమంతృత్వభర్తృత్వ
హర్తృత్వముల్ నామరూపక్రియోపాధివర్ణాశ్రమంబుల్గుణంబుల్ వి
వేకావివేకంబులున్ శోకమోహంబులున్లేక నీస్థూలసూక్ష్మంబులున్ జాగ
రస్వప్నసుప్త్యాదులుంబంచ భూతంబులుం బంచకోశంబులుం జూచుచు
న్నిర్వికారుండవై నిర్వికల్పుండవై నిర్గుణబ్రహ్మమాత్రుండవై యొప్పు
నీదివ్యతత్త్వంబు నీసంభృతాంచత్కటాక్షంబుచేతంగనుంగొంటి దేవా
నమస్తే నమస్తే నమస్తే నమః॥ .... ※

అనిమఱియు స్తుతించెను.

ఇంద్రవజ్రము॥ విశ్వాంతరావాసకవిశ్వమూర్తీ। విశ్వజ్ఞవిశ్వోదర
విశ్వవంద్యా। విశ్వాత్మవిశ్వాతిగవిశ్వసాక్షీ। విశ్వాదివిశ్వేశ్వరవిశ్వరూ
పా॥ ఉపేంద్రవజ్రము॥ నిరీశనిష్కారణనిర్వికల్పా। నిరీహనిర్వాణదని
ర్వికారా। నిరామయానిర్గుణనిర్విశేషా। నిరంతరానందవినిశ్చితాత్మా॥
పృథ్వీవృత్తము॥ చరాచరాకృతప్రపంచమయసర్వసంసారభృ। త్క్షరా
క్షరవిలక్షణాగత వికారదల్లక్షణా। పరాపరసనాతనాపరమపావనోద్యో

తవా । పురాణపురుషోత్తమా పురుషపూర్ణవిద్యోత్తమా॥ భుజంగప్రయాతము॥ పరంధామదివ్యప్రభావాభిరామా । పరాకాశసంపూర్ణభవ్యప్రకాశా । పరానందదేవాధిపా విశ్వతుందా । పరానందసచ్చిత్స్వభావాత్మరూపా ॥ క॥ మాయాప్రతిబింబేశ్వర। మాయామయదివ్యదేహ మాయాతీతా। మాయావినాశయరూపా। మాయారహితాత్మతత్త్వమయజయరామా॥

క॥ భూతకరభూతభావన । భూతభరణభూతహరణభూతావాసా । భూతేశ్వరభూతాశ్రయ । భూతాత్మకభూతసాక్షి భూతాత్మహారీ॥

స్రగ్విణీవృత్తము॥ యోగయోగాంగసంయుక్తయోగప్రియా । యోగముద్రాన్వితా యోగనిద్రాంకితా । యోగలభ్యావనా యోగసిద్ధిప్రదా । యోగమాయాశ్రయయోగయోగీశ్వరా॥ వసంతతిలకము॥ వేదాగమావిషయవిగ్రహవేదవేద్యా । వేదాంగవేదనుతవేదవివేకశీలా । వేదాదివేదమయవేదగవేదజిహ్వా । వేదాంతతత్త్వసువివేచనవేదితవ్యా॥

క॥ శాస్త్రగనుపరికల్పక । శాస్త్రాచార్యోపదేశసారార్థజ్ఞా । శాస్త్రాగమార్థతత్పర । శాస్త్రార్థవిచారగమ్యశాస్త్రప్రవరా॥

క॥ విద్యానిధివిద్యాప్రద । విద్యావిద్యాతిరిక్తవిద్యావేద్యా । విద్యాపతివిద్యామయ । విద్యానందాసితాత్మవిద్యాసారా॥ ... ... *

మాలిని॥ యజ్ఞవిధాయకయజ్ఞనియామకయజ్ఞఫలాశ్రయయజ్ఞకరా । యజ్ఞఫలావనయజ్ఞఫలాశనయజ్ఞఫలప్రదయజ్ఞధరా । యజ్ఞవిధిప్రియయజ్ఞసమర్థయజ్ఞసుసాధనయజ్ఞసతీ । యజ్ఞశరీరకయజ్ఞరహస్యగయజ్ఞపరాయణయజ్ఞమయా ॥ క॥ మంత్రప్రభావదర్శక । మంత్రప్రియసకలమంత్రమంత్రార్థజ్ఞా । మంత్రార్థగమ్యమంత్రీ । మంత్రాధిష్ఠానదేవమయమంత్రాత్మా ॥ క॥ జపకల్పకజపతల్పక । జపకోట్యారాధనీయపతత్త్వజ్ఞా । జపజప్యజాపకాత్మక । జపయజ్ఞఫలస్వరూపజపలభ్యాత్మా॥

క॥ ధ్యానప్రియసంతతహృ । ధ్యానధ్యేయాత్మరూపతత్త్వధ్యాతృ। ధ్యానధ్యేయాధ్యాతృ । ధ్యానపరాయణసమస్తతత్త్వాతీతా॥ ... *

క॥ పూజావిధానదర్శకపూజాతద్వస్తుపూజ్యపూజకరూపా । పూజాఫలప్రదాయక । పూజాప్రియపూజనీయపూజావిషయా॥

క॥ నామప్రియనారాయణ । నామకవిశ్వాద్యనంతనామార్థజ్ఞా। నామప్రభావదర్శక । నామాదివికారరహితనతవిబుధహితా। ..

క॥ గురుశిష్యభావకల్పక । గురుశిష్యాచారధర్మగుణపరిపాలా । గు

గురుశిష్యరూపధారీ । గురుశిష్యైక్యావబోధగుణగురుమూర్తీ॥ ...

దివ్యనామాలావృత్తము॥ ధర్మాధారాధ్యా ధర్మాధ్యక్షా। ధర్మీ ధర్మా త్మా ధర్మజ్ఞా । ధర్మా ధారా ధర్మాకారా । ధర్మాధర్మాత్యంతా భావా॥ సుకాంతివృత్తము॥ ధనార్జనాధనప్రియా। ధనాధిపా ధనంజయా॥

ఉపజాతివృత్తము॥ కామాదికామాది వికారశూన్యా । సమస్తకామ ప్రదసత్యకామా । కామఘ్న కామప్రియ కామకామీ । కుమారమా కాముక కామరూపా॥ విభూతివృత్తము॥ మోక్షలక్షణేక్షణా । మోక్షధర్మరక్ష ణా । మోక్షసౌఖ్యదాయకా । మోక్షరాజ్యనాయకా॥ ... .

క॥ లక్ష్మీకరలక్ష్మీధర। లక్ష్మీముఖకుముదచంద్రలక్ష్మీనాథా। లక్ష్మీనివా సవిద్యా । లక్ష్మీప్రదసత్కటాక్షలవలక్ష్మీశా । మందాక్రాంతవృత్తము॥ సర్వాధారా సగుణవిగుణా సర్వభూతాధివాసా । సర్వాధ్యక్షా సకలవర దా సర్వవాగీశ్వరేశా । సర్వవ్యాపీ నదయహృదయా సర్వసర్వాంతరా త్మా । సర్వాతీతా సమరసమయా సచ్చిదానందరూపా ॥ అని వెండియుని ట్లనియె॥ సీసదశకము॥ ప్రకటపరాపరప్రకృతిమంతుండవు మఱియు వశీకృతమా యుండవును । సర్వజ్ఞుఁడవు సర్వశక్తియుక్తుండవు సర్వకర్తవు సర్వజనకు డవును । సర్వరక్షకుఁడవు సర్వసంహర్తవు సర్వేశ్వరుండవు సర్వగుడవు। సర్వగురుండవు సర్వతోముఖుఁడవు సర్వసాక్షివి సర్వసముఁడవగుచు। నిర్వి కల్పనిరంజననిర్వికార । నిర్గుణబ్రహ్మమయి యొప్పునిను భజింతు । సంత తంబాత్మమయాత్మసౌఖ్యోత్కరింపు । రామ రాఘవ శ్రీరామ రామ రామ॥౧॥ విశ్వంబునందేను వెలుఁగుచునుందు దువిశ్వంబు నాయందు వెలయుననుచు । నరసియద్వైతయువ్యతిరేకముగఁ జూచుయుక్తి యే భవదీయ యోగమాయ । గూఢయోగసృష్టిచే నెప్పుడును నీవ కనుఁగొంచు సంతతాఖండసత్త్వ । దానం దమయుఁడవై యలరారు నీయునికిఁ గంటి భవత్కటాక్షంబు చేత । నైన నిఁక నొకట వరమిప్పుడడుగవలసె । గరిమ నీస్థితి నాస్థితిగాఁ భజించు । సలలితా భేదదృష్టి నొసంగుమయ్య । రామ రాఘవ శ్రీరామ రామ రామ॥౨॥ నారా యణియును వైష్ణవియును దేవియుఁ బ్రహ్మాత్మికయుఁ బ్రకృతియునన౦గ। నల రుభవచ్ఛక్తియపరా ప్రకృతిపరా ప్రకృతి నా ద్వివిధమయి పరగనందుఁ । ఇత చతుర్వింశతి తత్త్వరూపిణియైన యపరయే దైవియు నాసురియును । ననరెం డు దెఱఁగులనమరు నాదైవియ విద్యయు మాయయనా విమలగాన । నాసురి యవిద్యయనా రెంటిసంతిమఱియు । నీశజీవాత్మసంజ్ఞల నెనయునంత । గలిగియ

వికారుండవు వీఁగాంచుకతన । రామరాఘవ శ్రీరామ రామ రామ ॥౩॥ ఆ
పరాప్రకృత్య విద్యాకురత్నేత్రపదాదిశబ్దైకవాచ్యాత్మశక్తి । సన్నిధానజపరస్ప
రతఁసచ్ఛాయాప్రసక్తిచేమిథ్యాభియుక్తిచేత । నపరాప్రకృతివిద్యాకురత్నే
త్రజ్ఞసత్స్వరూపాదికఁజ్ఞనొప్పు । నేనస్థ్రిష్ట ఏనైనిర్వికారాసంగసాక్షినై వి
లసిల్లుచందమెఱింగి । రమణ ద్రష్టృత్వనిర్వికారత్వసాక్షి । తాగివిద్యో
క్తధర్మజాతమునుదొంటి । పగిదిఁగడద్రోఁచనీస్వరూపముభజింతు । రా
మరాఘవశ్రీరామరామరామ ॥౪॥ పరమవైరాగ్యంబు భాసురాత్మజ్ఞానమ
తులితైశ్వర్యమనంతవీర్య । మమితయశంబు సమగ్రలక్ష్మియుఁగలిసంపూర్ణ
కారుణ్యశమదమములు । మహనీయతేజంబు మహితతపస్సత్యశౌచధైర్య
మార్జవగుణంబు । లొప్పారనిజగివ్యయోగ మాయామహాశక్తి సర్వ
ప్రపంచంబుదీప్ప । సచ్చిదానందలక్షణగుణనిరూపణాత్మకబ్రహ్మమయిన
నీవాత్మమయత । సంతతమతిహృష్టముగసాక్షాత్కరింపు । రామరాఘవ
శ్రీరామరామరాను ॥౫॥ ఘటఘటాకాశమహాకాశాంశముచు వాకాశంబు
నకువేఱుగానిపగిది । కనము తోఁగూడి యుక్కుండనయి విలసిల్లునే మనీయం
శఁబుసశ్వయంబు । నయిననవాఁర్యశక్తిగుణరాశినాయందు నారోపణముఁగఁ
జేసి । జీవుడనంచుసంసృతిఁజెందియుండితినిందాఁకనవియుపు డెఱింగికొంటి ।
గానవివరింపభేదమింతైనఁగలుగ । బిట్టిపిజ్ఞానసంపదనెల్ల ప్రొద్దు । చిత్తము
నకుఁ బ్రకాశింపఁజేయుమయ్య । రామరాఘవశ్రీరామరామరామ ॥ ౬ ॥
నీకంటెనన్యంబు నేనెన్నఁడెఱుఁగ నెట్లనిననాయనుభవమువధరింపు । విపిధేం
ద్రియములకువిషయమీవిశ్వమావిశ్వరూపుఁడవీవు వేఱుకనేల । గావుననీవు
సాక్షాత్కరించితివిజవిశ్వంబునీకను వేఱటంచు । దలఁచునజ్ఞానమంతయుఁబో
యెనీదయా మయదృష్టి నానందమయుఁడనయితి । సంశయము లేదు గాన
యీసర్వరూప । నెమరసజ్ఞానభావనసంతతంబు । గలుగపరముప్రసాదింప
వలయుదేవ । రామరాఘవశ్రీరామరామరామ॥౭॥తతచతుర్వింశతితత్త్వ
నాయకుఁడవు పంచవింశకుఁడవు ప్రకృతికంటెఁ । బరుఁడవు గురుఁడవు పరమేశ్వ
రుండవు పురుషోత్తముఁడవు నెప్పుడుఁబ్రధాన । పురుషేశ్వరుండవు పూర్ణుం
డవనుచునిన్నెఱింగితిగాని యీయెఱుక దృఢము । గానిల్వ నజ్ఞానకార్యదే
హాది కాత్మధ్యానసంతతాభ్యాసవశతనట్లుగావునఁ గేవలాత్మాత్మయోగదృ
ష్టిమనమున నెప్రొద్దుఁదేజరిల్ల । భూరికృప చేసనుగ్రహింపుముపాసంగ । రా
మరాఘవశ్రీరామరామరామ ॥౮॥ అజుఁడవవ్యయుఁడవీవాదినారాయణస్వా

మివిసాక్షివిసర్వామయుఁడ । తైర్యొప్పనిన్నుమాయామానుషశరీరధరుఁడు
గించిద్జ్ఞుండునకుఁడటంచు । నజ్ఞానవశతమోహంబుచేఁదలఁచితినిందాఁకనది
క్షమియించుకొనుము సర్వజ్ఞసర్వేశసర్వభూతావాససర్వభూతాత్మకసర్వ
మూర్తీ । సర్వకర్మఫలాధ్యక్షసర్వరూప । యనినుతింపుచు మ్రొక్కెఁ
డనవరతము । నెరయనామమనీయందునిల్పఁజేయు । రామరాఘవశ్రీరా
మరామరామ ॥ గీ॥ తతచతుర్వింశతితత్త్వాత్మకంబగుతురము నేఁగానునిక్క
ముగనరయఁ । దత్కృతంబులు మత్కృతంబులుగావుకావునసర్వధర్మ
ములనుద్యజించి । యక్షరపురుషుండనయిక్షరాక్షరతత్త్వములమీఁదిపురు
షోత్తముండు నాత్మఁ । డనవొప్పనొకనినిన్నాశ్రయించెదశరణముగనేనని
యనన్యత్వమలర । నట్లగుటనింకనేసంశయములునచ్చుఁ । బోరయకుండంగ
జేసియీపూర్ణబోధ । మతిస్ఫుటంబుగవరమిమ్ముసతతమాత్మ । రామరా
ఘవశ్రీరామరామరామ॥ ... ... *

వ॥ అనియిట్లఖండపాండిత్యంబుచేతఁబెక్కుభంగులవినుతించుహనుమం
తునిసాదరంబుగాఁగరుణాకటాక్షవీక్షణంబుచేతఁగనుఁగొని భూరిప్రేమ
ధాముండును బరంధాముండును నైనయాత్మారాముండిట్లనియె॥ ...

గీ॥ సంతసముమీఱఁజిత్తశాంతికొఱకు । సతతమాత్మసమాధిఁగో
రితివిగాన: । గడఁగియుమనస్కరాజయోగంబునీకుఁ । దెలియఁజెప్పెదవి
నుముసందేహముడిగి ॥ చ॥ అలయకసప్తవారిధులనావలికొక్కటిక్షిగాఁగల
యుగనీఁదవచ్చుననగంబులునచ్చనగఁబ్లగాఁగరఁ । బులఁగొనియాడవచ్చు
నభమున్ గిబళింపఁగవచ్చుఁగానియి । య్యిలనమనస్కయోగముగ్రహిం
పఁగరాదుతలంపనేరికిన్ ॥ భూతిలకవృత్తము॥ కావునన య్యమనస్కయోగము
గాఢదుర్లభమారయన్ । గేవలతత్త్వవిచారముంబరికింపనేరనివారికిన్ ।
భావమునందునవాత్మనాత్మనిబాగుగావిభజించుమే । ధావికినిత్యసుఖంబు
గా విశదంబుగాసులభంబగున్ ॥ తోటకవృత్తము ॥ చెలువుగఁబువ్వులువీఁ
టకంటెన్ । బొలువుగఁగన్గవమూయుటకంటెన్ । నలువగునీయమనస్క
పథంబున్ । సులభముసౌఖ్యముసూక్ష్మవత్సా ॥ తోటకవృత్తము ॥ అమృతం
బుసుఖంబుగనాసనయ । ట్లమనస్కముఁబూనియహర్నిశమున్ । సమతంవ
నుఁగన్గొనుసజనున । య్యమృతాంగనచేకొనునందముగాన్॥ ...

సీ॥ పాలుచాలనుగ్రోలఁజాలునేతగనాలపొదుగులఁబిఱుకులు పొదలు
చున్న । లోపలిరసమానసొంపునేయులఁగోతివారికేశఫలంబుఁజేరికన్న సొం

పారరతులచేసుఖియింపవేశ్యనేషంబుండుమఱిరంభసరసనున్నఁ । దనమో
హసౌగసుఁగన్గొను నెవ్వుట్టంధుండు మించుటద్దంబుచేసుంచుకొన్న । గలుగ
నేనిత్యనిర్మలాఖండసుఖము । నలఘుతారకసాంఖ్యయోగాశ్రితులకుఁ ।
ద త్తమునతోఁ ధమలక్షితలపగిది । విలసదమనస్కయోగాప్తివలనఁగాక ॥

తరల ॥ స్ఫురితతారకసాంఖ్యములిన్నుపూర్వపక్షములుత్తమం । బర
యగానమనస్కయోగమవాక్యముంగడుహృద్యముం । బరమగుహ్యమురా
జయోగముబ్రహ్మవిద్యసుహృత్తనో । హరము కేవల నిర్వికల్ప సమాధిసు
మ్మిదిమారుతీ॥ క్రౌంచపదవృత్తము ॥ సారపదార్థంబారయుదుంబాసకల
నిగమములుచదివిననయినం । గూరినయాశాపాశములెల్లం గొడవనియిలువి
డిచిచరిననయినం । గారవముంజేకూఱఁగని యోగజపరస సుఖముగలుగదువ
త్సా॥ గీ॥ అట్లుగావునఁబరమరహస్యమయిన । విలసదమనస్కయోగంబువి
స్తరించి । సీకెఱింగింతుఁవినుమువివేకయుక్త । సూక్ష్మదృష్టినిగనుమతిసూ
క్ష్మముగను ॥పంచచామరము॥ మనంబెస్థూలసూక్ష్మముల్ప్రమాతృమానమే
యముల్ । మనంబెకామరోషలోభమత్సరాదివృత్తులు । మ్మనంబెసర్వధ
ర్మముల్ మనంబెబంధమోక్షముల్ । మనంబెదృశ్యమంతయుం గ్రమంబు
చేనెఱింగినన్ ॥ గీ॥ సర్వసంసారమునుమానసమునఁబొదవు । సర్వసంసార
మునుమానసమునునుండు । సర్వసంసారమునుమానసముననడఁగు। సర్వసం
సారమ్మునుమానసంబెయగును ॥వ॥ అదియెట్లంటేనిఁ॥ మనసుసుప్తిఁయుం
డెనసిమ్రగ్గిన నేమియుఁదోపకుండున । మ్మనసుటు మేలుకొన్నసమస్తజగం
బులుగల్గితోచునీ । ఘనతరబంధమోక్షమయకారణకార్యములెల్లదానయై ।
యనిశములో వెలుందినుగు నారయనెమ్మనమట్టుగావునన్॥ ... ...

వ ॥ మఱియునమ్మనంబు కార్యకారంబె సంకల్పంబుసంసారంబుసర్వ
వాసనామయంబు బంధమోక్షకంబుననతెప్పుఁ గారణాకారంబయియవిద్య
యుఁబ్రకృతియునజ్ఞానంబును మాయయుననందనునట్టిమానసంబులేమి యు
యమనస్కంబట్టికటంజేసి॥ ... . ❁

సీ॥ ఆరోపితభుజంగమురఁగన్పట్టునేర్పు రనధిష్ఠానరజ్జువుగసన । నా
రోపితమనుష్యుఁడలరఁజూపట్టునెభువినధిష్ఠానకాష్ఠవునుగసన । నారోపితో
దకంబరయంగఁదోఁచునేకసదధిష్ఠానార్కకరముగసన । నారోపితాచ్ఛశ్రా
వ్యములక్ష్యమగునె యధిష్ఠానమయిన శుక్తికనుగనినఁ । దలఁపనారోపితాసి
తత్త్వంబుమరలఁ । గానగునెయధిష్ఠానఖంబుగసినఁ । దెలియనారోపిత

మనంబుక్షేశ్యమగునే । తగనధిష్ఠానపూర్ణాత్తత్త్వముగనిన॥

వ॥ అనిరీట్లనినవినుము సాధన చతుష్టయసంపత్తిపూర్వకంబుగాఁబూర్ణాధికారివై యున్న సమయంబున స్వాధిష్ఠానభిదాభాసుండవైననీకు నావరణంబులయిన చతుర్వింశతితత్త్వాత్మకపంచకోశంబులను వేఱ్వేఱ విభజించి నేతి నేతి యను మహావాక్యంబు చెప్పిన విధంబున నేనుగానని నిషేధించి కేవలకూటస్థచైతన్యమాత్రుండనై తిరని తెలిసి యంతటనీ ప్రకారంబున దేవతిర్యఙ్మనుష్యాదిసర్వభూతంబులఁబంచకోశంబులఁబంచ మహాభూతంబులనెక్క పెట్టనిరాకరించి యచ్చటఁబరబ్రహ్మచైతన్యంబుండ భావించియామీఁదటఁద్వంపదార్థంపదార్థపర ప్రజ్ఞానపదలక్ష్యార్థభూత ప్రత్యగాత్మండన బున నేను సత్యదబ్రహ్మ పదలక్ష్యార్థభూత పరమాత్ముఁడనియును దత్సత్యజ్ఞానానందస్వరూప పరమాత్ముండు సచ్చిదానంద లక్షణప్రత్యగాత్ముండనయు నవేననియునునిట్లనోన్యాఖండసమరసైక్యంబును భవించినిరావరణాధిష్ఠానపరిపూర్ణాద్వితీయశుద్ధచైతన్య ప్రకాశమాత్రుండవై ప్రకాశించు నీకుఁబ్రహ్మాండమాత్రాంశు నకంధకారంబుగను పట్టనితెలియగున సర్వకారణకార్యాత్మకంబయిన మనంబుగలుగ మెరజ్వారోపిత సర్పంబునుగని యిదిసర్పంబుగాదనతన్ని రసనంబు గావించి మఱియుదిరజ్జువని పిఠించియయ్యాధిష్ఠానంబు నెఱింగినపిమ్మటఁగల్పితభుజంగంబభావంబై రజ్జుమాత్రంబుశేషించు తెఱంగున శరీరత్రయంబును నాత్మగాదని కడఁద్రోచి యాత్మమాత్రుండవైననీకుమనంబు లేదు మఱియును॥ ... ... *

క॥ లోకాభితస్వాధిష్ఠానది । దాభాసుఁడవైననీకునఖిలముదోఁచుగా ।
శోభిల కేవలనిత్యని । రాభాసుఁడవైనశ్యశ్యమంతయునడఁగుగా।

క॥ కమనుమాయటఁగను దెఱచుట । ఘనసచ్చిత్సుఖమయాత్ముఁగనుగొనకున్నం । గనుమూసినఁగనుఁదెఱచిన । గనఁబడు వెలిలోమనోవికారమె వత్స॥ ను ॥ ఘనతందారకసాంఖ్యయోగములచేఁగష్టింపగానేలనే । మ్మనమంబట్టగనేలనింద్రియములకా మదింపఁగానేలచ । కర్మనగాముండటఁగానుపించుఘటముం న్నట్లబ్రహ్మంబుగా । దనుదాఁగాంచినయంతలోనిఖిలనుండానే వెలుంగుచుండదిగా॥ ... ... *

క॥ తనుఁదాఁగాననిమనుజుని । మనమునిరోధింపఁబడకమసలుచుఁదిరుగుగా । దనుదాగనుసత్పురుషుఁ। మనమానందాబియందుమగ్నతనొంచుగా।

మ॥ వనితానందనచందనాదివిషయవ్రాతంబులంబోవిచ । య్యానన

తంతకుఁ జొక్కు నెమ్మనము బ్రహ్మానందవారాశిపై । ననయుక్తిం జుకసోక
నేనియు వినాశంబొందునా హా మ్రపు । ష్పనటద్భృంగము చంపకప్రసవసం
స్పర్శాప్తిం గూఱంగతిః ॥ క ॥ చక్కెరయును లవణంబును । గ్రక్కననుదక
ములఁ బొందుఁ గఱఁగినరీతిన్ । మిక్కిలి తనుగను ఘనుఁ మది । చొక్కుచు మానం
దజలధిఁ బడి సినశించుం ॥ గీ ॥ ఇతరసంకల్పములు లేక యొప్పుచుండాను । సచ్చి
దాత్ముఁడనని సుప్రసన్నవృత్తిః । దన్నుఁ గను వానిచిత్తంబు దనకుఁ దాన । పాలి
యుఁడనయం దుసింధవానలము పగిది॥ ... .

క ॥ ఇనుఁడస్తమించు తఱివా । తనికిరణములతని తోఁడఁ గజనురీతిం । బె
నుమానసంబు పొలిసిన । మునుకొని తద్దావికారములు పొలియుఁగడుం ॥

శా ॥ నానాకర్మజవాసనాన్వితమనోనాశంబు గాకున్న బ్ర । హ్మానం
దానుభవంబు గల్గునె యవాయాసంబు గానిప్పుడే య్యానందాంబుధి నోల
లాడకను బాహ్యాభ్యంతరాధానుసం । ధానోద్భూత నితాంతదుఃఖమయ
సంతాపంబు చల్లారునే ॥ .. .. *

వ ॥ అనిమఱియు నిట్లనియె పరమభాగవతోత్తమా నీవు దేహవ్యతిరిక్తుండవ
గుటం జేసి జన్మాస్తిత్వవృద్ధి పరిణామాపక్షయవినాశంబులును బాల్యకౌమా
రయౌవనజరావస్థలును వర్ణాశ్రమకుల గోత్రనామరూపదేశకాలాదికంబు
లును స్థూలత్వకృశత్వదీర్ఘత్వహ్రస్వత్వనీలత్వరక్తత్వాదికంబులును ని
రింద్రియుండవగుటం జేసి వచనాదాన గమన విసర్గానందకర్మంబులును
శబ్దస్పర్శరూపరసగంధవిషయ సంగంబులును నప్రాణుండవగుటం జేసి చ
లనధావనకంపనాకుంచనప్రసారణాదికంబులును క్షుత్పిపాసాదికంబులును
నమనస్కుండవగుటం జేసి సంకల్పవికల్పంబులును రాగద్వేషకామక్రోధలో
భమోహమదమాత్సర్యేర్ష్యాసూయాదంభదర్పాహంకారేచ్ఛాతృష్ణాపి
చికిత్సాశ్రద్ధాలజ్జాదయాభయశోకధైర్యాధైర్యదైన్యాదికంబులును నిత్యా
నిత్యవస్తువివేకవైరాగ్యశమదమోపరతితితిక్షాశ్రద్ధాసమాధానముముక్షు
త్వశ్రవణమననిదిధ్యాసనజ్ఞానాదికంబులును ధీవిలక్షణుండవు నిరహంకా
రుండవగుటం జేసి కర్తృత్వగంతృత్వవిసర్జనానందయితృత్వంబులును
శ్రోతృత్వస్పష్టృత్వరసయితృత్వఘ్రాతృత్వంబులును గతృత్వజ్ఞాతృ
త్వమంతృత్వహంతృత్వప్రమాతృత్వధ్యాతృత్వాదికంబులును నీకు లేవు కే
వలశుద్ధచిద్రూపప్రత్యగభిన్న బ్రహ్మచైతన్యప్రకాశమాత్రుండవుగావున
నేను శరీరేంద్రియప్రాణమనోబుద్ధ్యాకారంబులుగాను స్వయం

ప్రకాశసచ్చిదానంద స్వరూపమాత్రుండ ననినిన్ను నీవు విలోకించు సమాధిసమయంబున సకలవికారసమన్వితమనోరహితుండవు గావే. భూతభవిష్యద్వర్తమానకాలంబుల నివ్విధంబునఁ బ్రకాశించుట వలన నిరంతరంబును నిర్వికల్పుండవై యేకరూపుఁడవై యుండుట కాదె యిది సర్వవికారశూన్య సహజామనస్క రాజయోగ సమాధిగా దేయని తెలిపినం దెలిసి హనుమంతుండు సీతాకాంతునకిట్లనియె॥ ... ...

క॥ ఇదియిదియ యాత్మనే గా । నిది బ్రహ్మము నేనటంచు నెఱుఁగనపుడు నె । మ్మది కలవోయిది । విదితంబుగఁ దెలియఁ జెప్పవే శ్రీరామా ॥

వ॥ సమాధియందు మనంబు గలదంటేని.

సీ॥ మనసుగల్గిన బుద్ధియును దశేంద్రియములు ప్రాణాదులును జతపడి వసించు । నదియును స్థూలదేహంబును విడివి యుండవు గాన నదియు నుండం గవలసె । మన కారణము లేని కార్యంబు లిల లేవు గావున దాని నిల్కడయు నెప్పు । మూఁడు మేనులు నంటి మొదలును దుదలేని సంసారమంతయు చ్చముగ నుండు । నట్టులుండిన చో సహజామనస్క । రాజయోగసమాధి నిరంతరంబు । నెవ్విధంబున సిద్ధించు నెంచి చూడ । జానకీరామ దేవతాసార్వభౌమ॥

వ॥ అట్లగుటం జేసి మనంబు లేదంటేని,

మ॥ తనర న్నెమ్మది యంతయుం బొలియఁగాఁ దత్స్వాత్ముఁడై యుండినం । బున నుత్థానము గల్గ దాతనికి నీ వొందొప్పినం ధాత్రిపా । గనఁ దాత్మానుభవంబు గాందియ మనస్కం బెంచి బోధించు నా । జ్ఞనులాచార్యులు గల్గరం చు మదిలో శంకింతు సీతాపతీ॥ ....

క॥ బోధాచార్యులు లేరని । సాధించిన రాజయోగ సంతతికి నిద । ద్బోధంబున కుఁదదీయస । మాధికి బాధకము వచ్చు మది కసు లేమి॥

వ॥ ఇవ్విధంబుగా కజ్ఞాన విజ్ఞానసంపన్నులయిన మహానుభావులు సమాధియందుఁ గొంతఁదడవు మనోరహితులయి యుండి కొండొక సేపునకు మేల్కని మెలంగుదురు సనఁ బరమపదంబు నుం బొందిన వారికిం బునరావృత్తి ప్రాప్తించు నట్లయిన మోక్షంబునకు నసత్యత్వంబు వచ్చు నట్లు బహువికల్ప సమన్వితంబయిన యీ సంశయంబు నిశ్శేషంబుగాని వర్తించు నట్లు పరమ రహస్యార్థం బుపదేశించి నిరతిశయకరుణా కటాక్షవీక్షణంబు చేత ననుగ్రహింప వేయని ప్రార్థించిన నయ్యాంజనేయుని కుశలతీవ్రసూక్ష్మ ప్రజ్ఞాతిశేముషీనకు మెచ్చి సచ్చిదానందస్వరూపాభిరాముండయిన యాత్మా

రాముండును పరమానంద భరితాంతఃకరణుండును వికసితముఖారవిందుండు నయి సాదరంబుగా నిట్లనియె॥ ... .

క॥ ఇదియిదియనాత్మయేగా । నిది బ్రహ్మము నేనటంచు నెఱుంగు నెజడ మై । కదలని మదియిట్టులా మంది । గదిసి తెలియు నతండె స్వప్రకాశాత్ముడగున్॥

చ॥ మనసు జడంబు దృశ్యమణుమాత్రమసన్నియతావితర్క్యమున్ । జననవినాశయుక్తమును సంశయరూపము దీనియునిక్కచే । తనుసుఖచిత్ప్రకాశమయతం దగ నీకుఁగళంక మేమిచ । కర్కనిశశశృంగవోషములు గల్గునె సూక్ష్మునికెన్నఁ డేనియున్ ॥గీ॥ శశవిషాణంబునకు వాకసంబునకును । గలుగునె ప్రసంగసంగంబు దలఁచి చూడ । మనమునకు నచ్చిదానందమయుఁడ వైన । నీకుఁ బొందిక యెన్నఁడేనియును గలదె ॥గీ॥ స్వప్రకాశుండవగు నిన్ను సన్మనోవి । కారములు పొందునే పటికంపుకొండ । నెన్నఁడేనియుఁ గలలోనఁ గన్నయట్టి । సంజకెంజాయ లంటునే యాంజనేయ॥ ... . *

వ॥ కపీంద్రా జలఘటపటాదియుక్తంబులయిన ఛిద్రత్వాచ్ఛిద్రత్వ శ్లక్ష్ణత్వాశ్లక్ష్ణత్వ స్పృష్టిమత్వాస్పృష్టిమత్వాది వికారంబులు విశ్వప్రకాశకుండయిన యాకాశమ్మునకుం బొరయనేరని తెఱంగున నహంకారధీమాన సేంద్రియ శరీరాదివిషగుణదోషంబులు స్వయంప్రకాశాత్మకుండవైన నిన్నుఁ బొందవు వాయుతేజోజలభూములును దత్కార్యంబులును దనయందుఁ గలిగియుఁ దాననిష్టియందు వ్యాపించియు నేమిటి నంటనిమింటి పగిది జిత్త్వాది సర్వకారణ కార్యంబులు నివాశ్రయించి నీయందు నిలిచియుండ సర్వవ్యాపకుండవయ్యు నసంగుండవైనని వేమిటం జెందవట్లు కటాజేసి ॥ గీ॥ ఇంద్రియమనంబులటు చలియించెనేని । నేఁజలించితి నంచు నీ వెఱుఁగఁబోకు । నిశ్చలుఁడ నంచుఁ దెలియుము నిన్నుఁగాంచి । యవియునతిని శ్చలములగు నంత మీఁద॥

గీ॥ ఆత్మతేజంబు వీక్షించు నతని మాన । సేంద్రియంబులు చేష్టల నెడల విడిచి । యొదిగి చెదరక కదలక నూరకుండు । సింగములఁ గన్నగజములభంగి ననఘ॥ చ॥ అవియచలంబులయిన యెడ నారయ నేన చలుండ నంచు నీ । ప్రవిమలదృష్టిఁ జూడకుము పావని వానిచలాచలత్వముల్ । దవులవు నిన్ను నీవు సతతంబును వానినెఱుంగుచుండు సా । క్షివి హృదయేంద్రియావిషయ కేవల నిర్గుణమూర్తి వెప్పుడున్ ॥సీ॥ మును దండకారణ్యమున నొక్కపుణ్యాశ్రమమునఁ దాపసవేషము మరఁదాల్చి । బ్రహ్మర్షిలోకసభామధ్యమంబునను రసుఖాసీనత నొప్పుచున్న । నను జూడఁగాఁ గోరి మునికన్యకలు నీ ... ...

డుకొనిమునితయితఁడో । యితఁడో సీపతి యనియచటిమానులబ్రీతి విభజించి యడుగ నవ్వెలఁగిసిగ్గు । కలిమి వారలనందఱఁ గాఁడు కాఁడ । టంచుఁ దలఁయూచుచుండినట్లాంచినప్పు । డొకట నోఁగాఁ దనకనూరకుండెనత్తె । అంగుఁగనిసంతసించి రారమణులెల్ల ॥మ॥ స్థిరవైరాగ్యవివేకయుక్తయగు వాధీవృత్తియారీతిన । ప్పరమాభాసున కాత్మచిత్సుఖరస పత్యక్షపర్యంతముఁ । గరిమన్దేహాంగతేంద్రియాసువ్యాహాంకారంబులం ద్రోచునా । త్మరతిన్నేనది కానుకానను దనంతన్నిల్చుఁగాస్థాకృతిఁ ॥గీ॥ ఆచిదాభాసుఁడును బుద్ధినధిగమించి । యాత్మచైతన్య తేజంబునందుఁ దనదు । వెలుఁగునైక్యంబునొందధీవృత్తిలేక । యెండలో దీపమున్నయట్లుండునను ॥వ॥ ఇట్లు శరీరేంద్రియ ప్రాణమనోబుద్ధిసమన్వితంబయిన యహంకారంబుతో సహజతాదాత్మ్యంబు గల స్వాధిష్ఠాన చిదాభాసుండు నిద్రావసరంబున సర్వవ్యాపారంబులును జాలించి శయ్యాతలంబున స్థూలదేహంబును డించియింద్రియంబులవిడనాడి ప్రాణంబు డిగ్గవిడిచి మనశ్చిత్తంబుల నహంకారంబునందడంచి యయ్యహంకృతిఁ ధీవృత్తియందొడిగించి యంతర్ముఖుండయి యవిద్యాధిష్ఠాన సాన్నిధ్యంబునకు సుఖంబుగా నరిగి ప్రియమోద ప్రమోదాదివృత్త్యాత్మకానందమయకోశంబునందనకు నుపాధిభూతంబయి నానావిధ వాసనావాసితంబగు ధీవృత్తిదిగనాడి యనాద్యనిర్వచనీయాజ్ఞానతమోభిభూతుండై యంతట నిత్యనిరుపాధికనిరతిశయ బ్రహ్మానుభవ సాగరమగ్నుండయిన చందంబునఁ బ్రాణాధికారియై సమాధిసమయంబున మొదల నేను దృశ్యంబుగాను ద్రష్టననియును ద్రష్టనుగాను ద్రష్టసమవృత్తియును దృశ్యంబుగా వునదీనికి ద్రష్టననియును నిర్విధంబున విజాతీయప్రత్యయతిరస్కారసజాతీయ ప్రత్యయవ్యవహారాంగీకారపూర్వకంబుగాఁ గేవల నిజానందానుభవపర్యంతంబశేష దృశ్యవృత్తినిషేధం బొనరింపుచు ధీవృత్తిసాక్షిరూపస్థచైతన్యసామీప్యంబునకుఁ జనుచుండనెప్పు డఖండసచ్చిదానందస్వరూపాత్మసాక్షాత్కారంబగు నప్పుడు ప్రచండాతప మధ్యనిక్షిప్తకర్పూరదీపంబుభంగిఁ బరిపూర్ణ ప్రత్యగభిన్న పరబ్రహ్మచైతన్యంబుతో నేకీభూతుండైయానందింపుచుండు నిట్టుండునతండు తన్నుఁగాఁగనుంగొనుచుఁ దనకునభిముఖుండయి యుండమిం జేసియాత్మానంబుజడంబుగాపునని వాతదీపంబుభంగిఁ గదలకయుండియు సంకల్పరూపంబుగాఁ బరిణమింపమిం జేసి లేని యట్టుండునిదియె సహజామనస్కరాజయోగ సమాధియిదియె జీవన్ముక్తియనియుప

జేరించు నేడనిజముఖారవిందంబు విలోకింపుచు ముసిముసినగవులునగు సీ
తాదేవి నెమ్మొగంబువీక్షించి వికసితవదనకమలుండయి యవ్విశుద్ధసత్త్వ
బ్రహ్మాత్మైక్యజ్ఞానాకారవృత్తియే యిప్పరమపతివ్రతాశిరోమణియగు జా
నకీనాథునిత్యానపాయినియు సర్వాభీష్టఫలప్రదాయినియు వశవర్తినియు
నయియుండు నీ ధీవృత్త్యధిష్ఠానశుద్ధచైతన్యంబు మత్స్వరూపానుభవం
బు సేయునని జ్ఞానముద్రచేనభినయించి చూపెక్రమ్మఱ నిట్లనియె॥

గీ॥ ప్రేమతోడను శ్రీరామరామరామ । యనుచు సతతంబు మత్స్వరూపానుభవము । సేయువారలదక్క నీసీతమిగుల । నెట్టివారలఁ జిక్కలం బెట్టునఘ ॥ సీ॥ ఉన్నది లేదని యూహింపఁగా నేర్చు లేనిది కలదన లెస్స నేర్చు । నజడంబు జడమని యాగడింపఁగ నేర్చు జడము జడంబని చాట నేర్చు । సుఖము దుఃఖంబుగా చూపి చెప్పఁగ నేర్చు దుఃఖంబు సుఖమనఁ దొలుత నేర్చు । సిరియది గాదని యింపుగా ననవేర్చు నది యిది గాదనియనఁగ నేర్చు । బిదపకలది మొకలదు లేనిదిమొ లేదు । కడఁగి యజడంబె యజడము జడము జడము ॥ సుఖమె సుఖముతలంపన సుఖము సుఖము । యదియది యెయిది యిది యనియాడ నేర్చు ॥

వ॥ అట్లుగావున నతిదుర్ఘటకారిణియు బ్రహ్మాత్మైకత్వ విద్యాస్వరూపిణియు మదీయయోగమాయాశక్తియు నిత్యానపాయినియుఁ బరమపావనియునైన యీసీతాభగవతిం బ్రసన్నముఖి నభిముఖింగావించుకొనుము నీకతిశ్రేష్ఠంబుగా నిత్యనిరుపాధికనిరతిశయనిర్మల నిజానందానుభవంబు గలుగు నయ్యుపాయంబు చెప్పెద నాకర్ణింపుమని యిట్లనియె॥

క॥ గౌరీశివాదులాత్మా । కారాకారితసువృత్తిగతినాయందుం । జేరి రమించుచునుందురట । కారణముగ రామపదము గలిగె న్నాకున్ ॥

గీ॥ జగతినిట్లు రామశబ్దవాచ్యుండనయిన । నేను బుధులు బుద్ధిస్థానసేంద్రి । యాంగములునవాత్మయనికడఁద్రో యింగ । మిగులు మనుజిదాత్మనగుచునవుడు ॥ క॥ సారబ్రహ్మాకారా । కారితధీవృత్తినాకుఁగలుఁగుటవలనన్ । శ్రీరామనామ మొప్పెను । శ్రీరమణియు బ్రహ్మవిద్య శ్రీయనఁదగుటన్ ॥

గీ॥ తలఁపధీవృత్తికిఁ బ్రొద్దుద్రష్టనగుచుఁ । బ్రత్యగాత్ముఁడనను నవాభావమరసి । తెలియుటకు నొప్పు మతి యాద్వితీయరామ । నామము సమస్తవేదాంతధామమగుచు ॥ గీ॥ ఆతత ప్రత్యగాత్ముండనయిననేను । బ్రహ్మరూపుఁడనసినాస్వభావమరసి । తెలియుటకు నొప్పుమతి యాతృతీయరామ । నామము తత్పరవిలక్షణంబునగుచు ॥ గీ॥ ప్రేమ చేనిట్లు శ్రీరామరామరామ ।

యనుచునన్నుభజించు మహాత్ములకును । మిగులనిత్యానపాయినియగుచు యోగ । స్థిరగావింపుచుండునీ శ్రీవధూటి ॥ వ ॥ అట్లుగావున ॥ మ ॥ తలపంబూర్ణమునిర్వికారమగు తత్త్వంబిట్లుభాసిల్లఁగాఁ । దెలియన్నేరకమూఢులయిననగలీడే హేంద్రియప్రాణము । ధ్ధులనెల్లప్పుడు నిగ్రహించుటకునేంతోకర్తలయియాత్మనిం । దెలియంజాలరువారికింగలుగనే ధీసాక్షినీక్షింపఁగన్ ॥ క ॥ సర్వేంద్రియములచేత । త్సర్వవిషయములనెఱుంగుచుఁదంబునఁద । త్సర్వజ్ఞునవర్ణగతునిన్ । సర్వమయుంఁదెలియవచ్చుసమరసదృష్టిన్ ॥ వ ॥ అట్లుగావున ॥ సీ ॥ ఘటశరావాదిమృత్కార్యజాతంబుల నెంచిమృత్తికయనికాంచుపగిది । నమలకుండలకిరీటాది భూషణములుస్వర్ణంబనిరోయుంగుచుండమునను । నసికంఠసూలవస్త్రాదికంబులనెల్లనిరుమనియరసికన్గానినభంగిఁ । బాలుపారుఫేనబుద్బుదతరంగములనుమండనీరనివిలోకించురీతిఁ । దనరుబహువిధపటములుతంతువనుచుఁ । దెలియుకైవడిమొదలిసందియముపిడిచి । భ్రాంతిసదోఁజంగిసర్వంబుబ్రహ్మమనుచు । సుఖముగాసంతతంబునుచూచుమనసు ॥ సీ ॥ స్థూలశరీరంబు సుస్థిరంబుగనుండు సకలేంద్రియములుపశాంతిబొందు । సన్మనః పవనముల్ చంచలింపకయుండుఁ గామాదిశత్రువర్గమునశించు । స్ఫురదమానిత్వాదిసుగుణముల్సమకూరు ఘనగుణాతీతలక్షణమునొందవుఁ । బాలుపారవైరాగ్యబోధోపరతులు సంపూర్ణంబులయి మరిఁబొదలుచుండుఁ । బరమసుఖవార్ధియుప్పొంగిపాఱుచుండు । ముందటవసించుమోహించుమోక్షలక్ష్మి । సంశయములేదుదృఢముగాసంతతంబు । సర్వమును బ్రహ్మమనిచూచుశాంతినిధికి ॥

క ॥ రాజత్వమమరినంతనె । భూజనములువానిఁజేరిపూజించుగతిన్ । రాజితసర్వముఁగనుఁగా । యోజించినయపుడెపొందునుత్తమగుణముల్ ॥

గీ ॥ తరుణివేషంబుగైకొన్నపురుషుండరయఁ । బురుషుఁడనుఁగాకపరికింపఁదరుణియగునె । జీవభావంబుచేకొన్నకేవలాత్ముఁ । డాత్ముఁడనుఁగాకమఱిజీవుఁడగునెతెలియ ॥ గీ ॥ దంతిరూపంబుచేనున్నదారువరయ । దారువనుఁగాకపరికింపఁదంతియగునె । విశ్వరూపంబుచేఁదోచువిష్ణుమూర్తి । విష్ణుఁడగుఁగాకపరికింపవిశ్వమగునె ॥ ఉ ॥ వారణమంచుభ్రాంతుఁడగువానికిదారువుదోఁపదాక్రియన్ । దారువటంచుగాంచువిహితజ్ఞునకుంబరికింపఁగల్గునే । వారణమట్లుసర్వమనువానికిఁబ్రహ్మముగానుపింపద । ట్లూరకబ్రహ్మమంచుఁగనుయోగికిసర్వముగన్పట్టఁచునే ॥

వ॥ అనినవిని హనుమంతుండు సీతారామునకిట్లనియె.

క॥ మీరలు చెప్పినవిధమున । వారసి సర్వంబు బ్రహ్మమని కనుఘనుండే । ప్రారబ్ధవ్యవహారం । బేరీతిం జేయుదీని నెఱిఁగింపుతగన్॥

వ॥ అనిన శ్రీరామచంద్రుండ వ్వానరేంద్రునకిట్లనియె,

చ॥ ఘటకటకోర్మికాపటికాయములన్ సువివేకదృష్టిచే । దటుకున మృత్సువర్ణజలతంతువులంచు నెఱింగినంతనే । స్ఫుటతరనామరూపములు పోవమి నన్నియు గార్యకోటికై । ప్పటివలె వచ్చువచ్చినను బాధకమున్నదె హేతుసృష్టికిన్ ॥ శా॥ ఆరీతిన్ సకలంబు తత్త్వమని వ్యాఖ్యాత్మయోగంబుచే । నారూఢింగను యోగికెయ్యెడ నదీయాంగేంద్రియార్థాళికిం । బ్రారబ్ధానుభవంబు గల్గునటులాప్పారంగ దాద్రష్టుడై । సారోదారవిచారదృష్టి నరయున్ నద్వంబు బ్రహ్మంబుగాన్ ॥ శా॥ గానంబున్నటనంబు తాళగతులం గావించుచుం జాణవి । ద్యానయుపుణ్యము వల్పుచున్ శిరముమీఁదన్ గల్గు పెన్బిందెరన్ । బూనంగ యుకోను వాట్యశీలుని తిరంబుం ధ్యానపుంజంబుగా । నానార్థానుభవజ్ఞుడయ్యు బుధుడానందాత్ముఁ గాంచున్ మదిన్ ॥ చ॥ స్వకృతవిచిత్రపట్టణమ సన్మయమంచు నెఱింగి భ్రాంతిలో । డకనిలిసం ద్రజాలకుడు దాసిసృజించు విధంబునన్నిజ । ప్రకృతికృతప్రపంచమున భావముగా వివరించి కాంచిత । ద్వికృతులు వెందకన్ ఘనవివేకియొనర్చున్ సమస్తకార్యములు ॥ మ॥ శివజీవయిక్యస మాధియుండు విలసచ్ఛాస్త్రతత్త్వంబుదా । నవలీలంగసపూర్ణుడయి పిడప

మాయాసంసృతిం జెందినందవులనెన్నడున్ నెయోగిపాలు పెరుగయి ద్రచ్ఛంగ వేఱయిన యా ॥ నవనీతంబికజల్లలోగలయునే నానాప్రకారంబులన్ ॥ గీ॥ ప్రజ్వలత్పావకావృతపర్వతంబు । నాశ్రయించునే మృగవిహంగాదికములు । బ్రహ్మమయుడయి ప్రకాశించు బ్రహ్మవిదుని । నంటునే పుణ్యపాపంబు లాంజనేయ ॥ కవిరాజవిరాజితము ॥ తరణిసమస్తరసంబులు గ్రోలుచుదద్రసనిషవికారములం । బొరయనిచందమునన్ విషయంబుల బొందు చుదద్గుణదోషములన్ । న్నిరతమునంటక యోగిపకుండతినిర్మలనిశ్చలమానసుడయి ॥ పరమసుఖామృతవార్ధిని గ్రుంకుచు బావనుడయి విలసిల్లు దగన్ ॥ తోటకవృత్తము ॥ చారువివేకియసారమహార్ణవం । సారము జెందియసంగతనుండగున్ ॥ నీర్నగజపత్రముని నీరము నే ప్రారబ్ధారయనంటియునంటని భంగిన్ ॥ గీ॥ పావకుండు సర్వభక్షకుండయ్యు నిర్దోషుడయినభంగి దూరదర్శి ॥ విషయరాగియయ్యు వీతరాగియునయి వెలుంగుచుండుముక్తసంగుడగుచు ॥ గీ॥ తనదుసాత్త్వికరాజసతామసములఁ బొం

నిపొందఁడునిర్వాణానందపరుఁడు। మంటినంటియునంటకనుంటిమెలఁకు। విమ
లమూర్తిఁగూటకంబుచందమునరనఘ॥ చ॥ పరపురుషామరక్తిగలభామినిచొల్లప
నుల్ గృహంబునం। బొదిబోరిఁజేయుచుఁబ్రియునిపొందుసుఖంబుగఁజూచురీ
తిభానిస్స్వరపరతత్త్వవేదినిజవర్ణనిజాశ్రమయోగ్యధర్మముల్ ॥నిరతముస
ల్పుచుంబరమనిర్మలసౌఖ్యముగాంచునైమవిక॥ వ॥ అట్టిమహానుభావుండు
ప్రారబ్ధవశంబుచే స్వవర్ణాశ్రమోచితధర్మంబులయందు బ్రవర్తించుచుస
మయంబున॥ రగడ॥ మొదలుసరిగాఁగనుమోదమునుఖేదమును। వదలుకొని
యుండుబరవాదమును భేదమును। గలకపటిసల్పుడుపికర్మమును గర్మము
ను॥ దలపడొకయించుకయధర్మమునుధర్మమును। మఱలుకొనిచేయఁడభి
మానముసమానమును। మఱచియునుమానసతిసానము ఇజ్ఞానమును। గ్రందు
కొనిపొందకసుకాంతలనువింతలను। జెందఁడితమువిషయచింతలనువంతలను।
సొలయకజయించునతితుష్టియునుపుష్టియును। దెలిసికనునాత్మసుఖతృప్తియు
నుజ్ఞప్తియును। లౌల్యమతిదాల్పఁడభిలాషమునువేషమును। దుల్యముగఁ
గాంచుఘనతోషమునురోషమును। జెలులపైనుంచఁడిలస్నేహమునుమో
హమును। దెలియఁడిదిసత్యమనిదేహానుగేహమును। విరసముగనెంచు
నలవిత్తములమొత్తముల। సరసముగనెంచుమదిసత్తములఁజిత్తముల। భ్ర
మగొనిభజింపఁడిలఁబౌత్రులఁబుత్రులను సమముగఁదలంచునరిశత్రు
లను మిత్రులను। గరమభిలషింపఁడొకకల్మియును బల్మియును। సిరియును
గొనుఁబుధులచెల్మియును దాల్మియును। సడలఁడొకయింతయును శాం
తియును దాంతియును। గడకఁగనిసుముఖకాంతియును శాంతియును।
బ్రాపనుచుఁజూచుగురుభక్తియువిరక్తియును। నోపికనెఱుంగుశ్రుతి
యుక్తియునుముక్తియును॥ వ॥ అనిమఱియునిగిశాస్త్రికప్రకారంబంకనను
భవంబువినుము॥ మ॥ తలఁపరాగాధవిరక్తియుక్ స్ఫుటతరాద్వైతాత్మవి
జ్ఞానము। జ్ఞస్వలపర్వేంద్రియమానసోపరతియుక్ సంపూర్ణమయినిత్య
ముక్। వెలయంగాఁదముఁగాంచుకేవలునకున్ విశ్వంబుచూపట్టునే। కల
లోఁగన్నగజంబుమేలుకొనినఁగన్పట్టునేమానుకీ॥

వ॥ ఇంకనొక్కవిశేషతాత్పర్యంబు వివరించెద నాకర్ణింపుము బ్ర
హ్మవిదుండును బ్రహ్మవిద్వరుండును బ్రహ్మవిద్వరీయుండును బ్రహ్మవిద్వ
రిష్ఠుండును ననమత్స్వరూపతత్త్వజ్ఞులనఁబరుగలరందు దేహేంద్రియా
దికర్తృత్వంబును గర్మఫలకాంక్షయు లేకనిత్యనైమిత్తికంబులయిన య

జ్ఞదానతపంబులు మొదలయిన వైదికకర్మంబులు యథావిధిగా నాచరిం
చుచుఁగామ్యకర్మంబులు విడిచి శాస్త్రగర్హితంబులు గాని లౌకికకర్మం
బులుయథోచితంబుగా నొనర్చుచుఁ బుత్రమిత్రకళత్రవిత్తక్షేత్రాదుల
యందువైరాగ్యంబు గలిగియదృచ్ఛాలాభసంతుష్టుండును గామరాగద్వే
షభయలోభమోహమదమత్సరాదినానావిధచిత్తవికారరహితుండును స
తతవిజితశరీరేంద్రియప్రాణాంతఃకరణుండును నిరహంకారుండునునిత్య
ప్రసన్నచిత్తుండునుఁ బరమకారుణికుండునుఁ బరమశాంతుండును జ్ఞానవి
జ్ఞానసంపన్నుండును నంతస్సుఖుండును నంతరారాముండును నంతఃప్రకా
శుండును నాత్మరతుండును నాత్మతృప్తుండును నాత్మసంతుష్టుండును వై
సంచరించునతండు బ్రహ్మవిదుండు - మఱియు సకలవైదికలౌకికకర్మంబులు
విధిపూర్వకంబుగా నన్యసించి పూర్వోక్తలక్షణంబుల గలసిద్ధిసంప్రాప్త
దుఃఖంబులను ద్వేషింపకనివృత్తసుఖంబులఁగోరక ప్రకాశ ప్రవృత్తిమోహం
బులను దాసీనునిచందంబునఁజూచుచు సుఖదుఃఖమోహాదికార్యాకార్య
గుణంబులయందుఁజిత్తేంద్రియాదికారణకార్యగుణంబులు ప్రవర్తించుచుం
డవాని చేతంజలింపఁజేయఁబడక నిశ్చలుండును సమదుఃఖసుఖుండును స్వ
స్థుండును సమలోష్టాశ్మకాంచనుండును దుల్యప్రియాప్రియుండునుదుల్య
నిందాస్తోత్రుండును దుల్యమానావమానుండును దుల్యశత్రుమిత్రపక్షుం
డును సర్వంపరిత్యక్తసర్వారంభుండును నగుగుణాతీతుండు బ్రహ్మవిద్వరుండ
నందగు - మున్నువివరించినగుణంబులన్నియుఁ బ్రకాశించుచుండ సంతత
సహజామనస్కరాజయోగనిష్ఠాగరిష్ఠుండయి యెడనెడఁ బరులవలన మేలు
కొలుపంబడికించిదాహారంబుగొనుచు సుప్తుండయిన వాని తెఱంగున విశ్వం
బు మఱచియుండు నతండు బ్రహ్మవిద్వరీయుండు - దనవలననునొరులవలన
బునురుత్థానంబులేక బాహ్యాభ్యంతరంబులు నుఱచి నిరంతర నిర్వికల్ప
సమాధిస్థుండయి పరిపూర్ణప్రత్యగభిన్నపరబ్రహ్మచైతన్యప్రకాశమాత్రుం
డునునయి వెలుంగునతండు బ్రహ్మవిద్వరిష్ఠుండనందగు - నందుమొదలియు
రువురకు బ్రారబ్ధంబుదోచియు మిథ్యాభూతంబయియుండు వారియందు
గలిగియు లేకుండు వరిష్ఠునకేమాత్రంబులేదు గావున నిమ్మహానుభావుల
యనుభవంబులు నీవడిగినప్పటినుండి యేపఱచి చెప్పితిగాదే యనివెండి
యు నిట్లనియె॥ ....

గీ॥ అతులవైరాగ్య

నలువు గదర । సుఖములారితినించు మించులుగనుండుఁ । గావి కేవలమో
క్షమొక్కటియె వత్స ॥గీ॥ అతుల వైరాగ్యబోధోపరతులు యతుల । నతుల
వెడబాయ వన్యోన్యగతుల నెనసి । సూటి దప్పియు కానొకచోట నొండు ।
రెండు ప్రతిబంధవశమున నుండు ననఘ । ... ...

గీ॥ వీనిలో నొక్క మొక్కడాజ్ఞానమునను । గడమ రెండును దగ సహకారు ల
రయ । వరసమూహమును గలిగిన వారలకును । గరతలామలకంబు మోక్షంబు వత్స
క॥ అతుగత త్త్వజ్ఞానము । సాధ్యౌన్మోక్షప్రదంబు సంసారికము । శక్తుయకర
మదక్కిన । లక్షణములు సుఖకరములు లరితాత్మునకున్ ॥క॥ కారణము దోష
దృష్టియె । వయిరాగ్యమ్మునకు సహజవరరూపము వం ॥ సారికసుఖములు నర
లం । గోరకయుండుటయె సుమ్ము గురు కార్యమగున్ ॥వ॥ శ్రవణాది త్రితయం
బు కారణమనస్సత్త్వంవిధానంబుశు । ద్ధపి బోధంబు నరున్ స్వరూపమున నాత్మ
స్వాత్మతాదాత్మ్యసం । భవరాహిత్యము కార్యమ్మాయిన ముఖాభ్యాసా
త్మధీనిగ్రహ । వ్యవహారక్షయముల్ తలంపనుపరత్యాసద్విరూపాఖ్యముల ॥
శా॥ వయిరాగ్యంబు దృఢంబు జేసి పరతత్త్వజ్ఞానమార్జించిన । త్యాగంభోప
రమంబుగయికొసదురిజయంబందియూర్తియో । గారూఢుండగు వానికిం ॥ గలు
గునే యాగామియున్సంచిత ప్రారబ్ధంబులు సంతతంబును బరబ్రహ్మాత్ముడయి
యుండగాన్ ॥కం॥ వయిరాగ్యంబింతటికిని । గారణమానందకరము గావున నవి
చే । కూర్చిన సమస్తముకు సదు । కూరుచనుదాన ॥ పరమ రహస్యమిది సుత్రా-

వ॥ అది యెట్లనిన వినుము మూలప్రకృతి యాలవాలంబు సుదుఃఖంబులు
ఫలంబులు త్రిగుణంబులు మూలంబులు ధర్మార్థ కామమోక్షంబులు ర
సంబులు పంచేంద్రియంబులూడలు షడూర్ములు స్వభావంబులు సప్తధాతు
వులు పొరలు నష్టప్రకృతులు విటపంబులు నవరంధ్రంబులు కొటరంబులు దశ
విధ ప్రాణంబులు పత్రంబులు శబ్దాదివిషయంబులు పల్లవంబులు రాగద్వేషా
దులు పశాఖలు నానావిధకర్మంబులు పుష్పంబులు జీవేశ్వరులు పక్షు లు
గాగలిగి మందిరారామ క్షేత్ర పుత్ర మిత్ర కళత్ర బంధుమధ్యసద్వేష్యజనతీ
క్ష్ణగుచ్ఛకంటకతరుగుల్మలతాసంకీర్ణంబును గామాదిచోర దుస్సంచారం బు
ను రోగవ్యాఘ్రభయంకరంబును దుఃఖదావానలసమావృతంబును మృ
త్యుసింహభయగ్రస్తంబును జరాపిశాచసమన్వితంబును దైన్యపర్వతసం
కటంబును దురితరాక్షసఘోరంబును దృష్ణాభీకర కాకోదగస మాకులం
బును హా— [illegible] హితంబును స్వర్గనరకపుమార్గకలి

రోహితాపవర్గ సన్మార్గంబునునైన మహాదుఃఖారణ్యంబునం గాఢపడి పుణ్యా పాపవిధేయుండయి జీవుండంతటం దిరిగితిరిగి చీకాకుపడియచ్చోటవిశ్రాంతిగానక విసివి ముందరగాంచి యనంతంబనియును వెనుకఁజూచిన ననాది యనియును గలయంగనుంగొని యసాధ్యంబనియును దెలిసి మహాగాఢదుఃఖభయశోకవ్యాకులిత చిత్తుండును దాపత్రయాదిత్య ప్రదీప్తాతపసంతప్తుండునునై యంతటనిత్యాంతాగమచ్ఛాయల నాశ్రయించి స్రక్చందనవనితా ధనధాన్యపశుసంతానశయ్యా నికేతనోద్యాన ప్రముఖవిషయ సంపాదనసాధనంబులయిన కృషి వాణిజ్య సేవాయాచ్ఞాది లౌకికకర్మంబులు పరిహరించి స్వర్గాదిసత్యాంతపరలోకవిషయ సుఖసాధనంబులయిన నిత్యనైమిత్తికాది కర్మంబులు ఫలకాంక్షచేతఁజేయక పరమేశ్వరార్పణంబుగా నాచరింపి యప్పరమేశ్వరానుగ్రహంబువలనఁ బరిశుద్ధహృదయుండయి యమానిత్వంబును నదంభిత్వంబును నహింసయు నార్జవంబును క్షాంతియును నాచార్యోపాసనంబును శౌచంబును స్థైర్యంబును నాత్మవినిగ్రహంబునునింద్రియార్థవైరాగ్యంబును ననహంకారంబును జన్మమృత్యుజరావ్యాధి దుఃఖదోషానుదర్శనంబును బుత్రదారగృహాద్యనాసక్తియును నభిష్వంగంబును నిత్యేష్టానిష్టోపపత్తి సమచిత్తత్వంబును మదనన్యయోగ నిశ్చలభక్తియువివిక్త దేశసేవిత్వంబును జనసంగాసక్తివర్జనంబును నధ్యాత్మజ్ఞాననిత్యత్వంబును తత్త్వజ్ఞానార్థదర్శనంబును నను వింశతిగుణంబులెప్పుడు సంగ్రహించు నప్పుడాత్మబ్రహ్మైక్యసాక్షాత్కార విచారాధికారియగు నింతవట్టునుంగూడి వైరాగ్య శబ్దంబునఁ దాత్పర్యార్థంబింక బోధస్వరూపం బెఱింగించెద నార్ణింపుమని యిట్లనియె॥ ... ... *

గీ॥ అట్టిసుగుణాభిరాముఁడత్యాసక్తితోడ। శాంతచిత్తుండు గారుణ్యరాగగుండు। జ్ఞానవిజ్ఞానసంపన్నుఁడైన గురుని। వినయభయభక్తులమరసేంచుననఘ॥ క॥ గురుఁడజుఁడు గురుఁడు విష్ణుఁడు। గురుఁడు మహాదేవుఁడఖిలగుఁడు సదాసు। గురుఁడే పరబ్రహ్మంబని। గురునినుపాసించునతఁడు గురుతభక్తిన్॥ సీ॥ గురుపదాంభోజములకొలువకకల్గునే ప్రవిమలవైరాగ్యభాగ్యమహిమ। గురుపాదతీర్థంబుఁగ్రోలకకల్గునే జ్ఞానవిజ్ఞానయోగానుభవము। గురుప్రసాదంబుగొనకున్నఁగల్గునే ప్రతిలేనిచిత్తోపరతిసుఖంబు। గురుతత్త్వమాత్మగనైనకున్నఁగల్గునే నిరతిశయంబైనపరమపదము। నట్లుగావున

విద్యార్థియైనయోగి । వినయభయభక్తులెడలోనఁబెనఁగొనంగ । నలచతుర్వి
ధశుశ్రూషలాచరించి । కొనుచుననిశంబుగురువులఁగొలుచుననఘ॥ క॥ వా
రలయుపదేశముచేఁ। దారకసాంఖ్యామనస్కతత్త్వాత్మకమౌ । శ్రీరాజయో
గమార్గం। బారూఢముగా నెఱుఁగునంతటననఘా॥ వ॥ అదియెట్లంటేని॥ మ॥
క్రమ మొప్పారనహంపదంబునకునీ కాయేంద్రియప్రాణధీ । తమమోహాం
కృతిబుద్ధిరూపజడజాతంబెల్ల వాచ్యార్థమౌ । ద్యము సచ్చిత్సుఖరూపమైతనరు
శుద్ధప్రత్యగాత్మప్రకాశములక్ష్యార్థము వేదశాస్త్రాగమహాస్యంబింతెనిక్కం
బకన్॥ క॥ సర్వము వాచ్యార్థముత । త్సర్వాధిష్ఠానశుద్ధచైతన్యము । పూ
ర్వకలక్ష్యార్థంబును । సర్వవినుతవినుము బ్రహ్మపదమునకరయన్॥ గీ॥ ఉభ
యవాచ్యార్థములతోడనొప్పుచున్న । యుభయలక్ష్యార్థములకైక్యమొదవ
దట్లు । గాన వాచ్యార్థముల రెంటిఁగడకుఁద్రోచి । యెనయలక్ష్యార్థమొకటి
గా నెఱుఁగవలయు॥ వ॥ అదియెట్లంటేని॥ సీ॥ అద్వితీయప్రత్యగాత్ముండనగు
నేను పరిపూర్ణనిర్గుణబ్రహ్మమగుదు । బరిపూర్ణనిర్గుణబ్రహ్మంబెయద్వితీయ
ప్రత్యగాత్ముండనైననేన । యంచునీరీతినహంబ్రహ్మపదముల వాచ్యార్థము
లనెల్లవదలిశుద్ధలక్ష్యార్థములుగొనిలక్షణచేఁదత్త దన్యోన్యసమర్థనైక్యం
బుగనుట । యసియనుపదంబునకునర్థమగును గాన । నిమ్మహావాక్యతాత్పర్య
మిట్లుసద్గురుప్రసాదంబువలననిరూఢముగను । బాధకంబుగనెఱుఁగుటబో
ధమనఘ॥ క॥ నిత్యముగా దేహాత్మ । ప్రత్యయమజ్ఞునకుగల్గుపరిపాటిగనం । బ్ర
త్యగభిన్నబ్రహ్మ । ప్రత్యయమొప్పారవలయుఁబండితునకిలన్॥ గీ॥ ఇదియెబో
ధప్రకారమౌసంకనిను । నుపరతివిధంబువినుపింతునొనరవినుము । ఉత్తమో
త్తమమైయొప్పుచిత్తశాంతి । బ్రహ్మవిద్యాగమమునకుఫలమువత్స॥ ... *

ఉపరతినిర్ణయము.

చ॥ ఉపకృతిదానభోగములకొప్పనిమర్త్యునికల్మిశీలమెల్ల । పుడును లేని
విప్రునిగ్రహాధ్యయనంబును నెమ్మనంబునన్ । విపులశమంబుగైకొన నిరీరత
పస్వితపంబునింద్రియా । ప్యుపరతిసౌఖ్యముంగననియోగివివేకమువిత్తయా
రయన్॥ సీ॥ వేదశాస్త్రంబులువివరించబుధులచేఁ జదివింపవచ్చుఁదాఁజదు
వవచ్చు । యజ్ఞదానతపంబులధికారిజనముచేఁ జేయింపవచ్చుఁదాఁజేయవ
చ్చు । నిలలోనగలతీర్థములకేఁగనన్యుల బోధింపవచ్చుఁదాఁబోవవచ్చు ।
నష్టాంగయోగవిద్యలువార్యులకుమప దేశింపవచ్చుసాధింపవచ్చు । గానియె
వ్వారికైనవిజ్ఞానయోగ । గతిసనేహేంద్రియములతికట్టిమనము । వాగియం

తత్సుఖముఁ జేసియనవరతము । నిశ్చలసమాధినిష్ఠ చేనిలుపరాదు ॥ క ॥ జితేం
ద్రియోపరమమును । హాత్తరమిది యెల్లవారికబ్బదువినుము । యుక్తమనశ్శక
లిగినవి । ద్వాత్తముఁడతిదురభుఁడు సదాతన్మయుఁడుగా ॥ గీ ॥ కొండఱాత్మతత్త్వ
ము నెఱుఁగుదుమటంచు । గర్వులైనకించిత్తనిగ్రహము లేమి । నుపరతిసుఖం
బుగానకవిపులవిషయ । రాగలోలతఁ జెడుదురూరకమహాత్మ ॥ గీ ॥ జ్ఞానవిజ్ఞా
నయుతుఁడయ్యు సంతతంబు । నాత్మభావన లేకున్న యతనినింద్రి । యంబులు
మనంబుతమవశంబు చేసి । విషయసుఖములఁ బడఁజూపి నెతలఁబెట్టు ॥ సీ ॥
అట్లుగావుననింద్రియమనంబుల నజస్రమాత్మభావనచేత నాఁగఁబట్టి । యంత
ముఖములుగానలరించియామీఁదఁగామాదిశత్రు వర్గమునడంచి । విమలబో
ధాకారవృత్తిచేఁ గేవలపరిపూర్ణతత్త్వరూపమునుఁ గాంచి । యానందమూ
ర్తియైయఖిలంబు తనయందు సమునుంచి చిత్తవిశ్రాంతినొంది । యెఱుకమ
ఱపులఁ బొరయనియెఱుకగానైన । పరమపురుషుండుస్థిరప్రజ్ఞుఁడనఁ బు । గుణత్ర
యాతీతుఁడనన మనస్కరాజు । యోగనిద్రాసమేతుఁడై యుండుననఘ ॥ గీ ॥
ధర్మవిధినెవ్వఁడుమనోగతంబులైన । సర్వకామంబులనుగడు సన్యసించి
యుంచితాత్మాత్మ సంతుష్టుఁడగుచునుండు । నాతఁడాత్మస్థితప్రజ్ఞుఁడగుకుమా
ర ॥ గీ ॥ ప్రాప్త దుఃఖములకు భయపడకనోర్చి । కోసరియుప్రాప్తసుఖముల
గోరికొనక । వీతరాగభయక్రోధుఁడైతనర్చు । నాతఁడాత్మస్థితప్రజ్ఞుఁడగు
గపీంద్ర ॥ గీ ॥ అఖిలవిషయానభిస్నేహుఁడగుచుశుభము । నొందిమురియక
యశుభంబునొందికినియు । కుంఠనెవ్వఁడు సమతనప్పుడిటుండు । సంస్థితప్ర
జ్ఞుఁడగు సూరిజనవరేణ్య ॥ గీ ॥ కూర్మమఖిలావయవములఁ గుదియముడుచు । మా
డ్కినే యోగియింద్రియవాసనముల । నమరమరలించు నింద్రియార్థములవల
న । నాతఁడాత్మస్థితప్రజ్ఞుఁడగుమహాత్మ ॥ గీ ॥ వినుమొకరహస్యమెఱిఁగింతువే
యునేల । యేమహాప్రాజ్ఞునకు మానసేంద్రియములు । పంచినట్లాజలోన
ప్పపనులుసేయు । నాతఁడాత్మస్థితప్రజ్ఞుఁడగు బుధేంద్ర ॥ గీ ॥ ఎల్లభూతముల
నేదిశర్వరిదాని । యందు మేలుకనిమహాత్ముఁడలరు । నఖిలజగము దేనియం
దు మేల్కనియుండు । నదియెనిశజితేంద్రియాత్మునకును ॥ వ ॥ అట్లుగావునసిం
ద్రియమనంబుల నాత్మనిషేధపూర్వకాత్మాలోకనంబుచేత జయించిపరి
వృత మానసేంద్రియుండగు న పుణ్యపురుషుండు సర్వభూతాద్వేష్టయును
సకలలోకమిత్రుండును బరమకారుణికుండును నిర్మముండును నిరహంకారుం
డును క్షమావంతుండును నిత్యసంతుష్టుండును యోగారూఢుండును నియ

తాత్ముండును దృఢాత్మనిశ్చయుండును నిఖిలజనాభయప్రదుండును నఖిల
లోకభయరహితుండును ముక్తహర్షామర్షభయోద్వేగుండును నిరపేక్షుం
డును శుచియును దక్షుండును నుదాసీనుండును గతవ్యథుండును బరిత్య
క్తసర్వారంభుండును నిష్టానిష్టప్రాప్తిహర్షద్వేషవిహీనుండును సంప్రా
ప్తేష్టవియోగదుఃఖరహితుండును నప్రాప్తార్థకామశూన్యుండును య
దృచ్ఛాలాభసంతుష్టుండును శుభాశుభపరిత్యాగియు సమశత్రుమిత్రుం
డును సమలోష్టాశ్మకాంచనుండును సమశీతోష్ణసుఖదుఃఖుండును దుల్యప్రి
యాప్రియుండును దుల్యనిందాస్తవుండును మానావమాన తుల్యుండును
మౌనశీలుండును ననికేతుండును సుస్థిరప్రజ్ఞుండును గుణాతీతుండును మ
ద్భక్తుండును మదర్పితమనోబుద్ధియు మత్పరాయణుండునునయి ప్రకాశిం
చుయోగీంద్రుండు సంతతసహజామనస్కరాజయోగసమాధియందుసూ
ర్యుండు సమస్తరసంబులం బీల్చిన తెఱంగునఁ బడబానలంబు జలరాశినిపా
నంబుచేసిన కైవడి మహాదవానలం బరణ్యంబునం గలతృణాదిసర్వపదార్థం
బులం గబళించిన తెఱంగున నావిద్యకంబులయిన యనంతగుణంబులను నశే
షంబుగా మ్రింగి కేవలపరిపూర్ణశుద్ధచిన్మాత్రస్వరూపకుండయియుండు న
ద్దశావిశేషంబు వర్తియున నెప్పు నయ్యుపరతిప్రాప్తికి యమంబును నియ
మంబును త్యాగంబును మౌనంబును దేశంబును గాలంబును నాసనంబును
మూలబంధంబును దేహసామ్యంబును దృక్స్థితియును బ్రాణాయామం
బును బ్రత్యాహారంబును ధ్యానంబును ధారణయు సమాధియు నను పంచ
దశయోగాంగంబులు సాధనంబులుగావున వానివేర్వేర విభజించెద వా
కర్ణింపుము॥ మ॥ శమతన్మ్యాజిలవహ్నివాయుఖతనూసర్వేంద్రియప్రా
ణచి। త్తమనోహంకృతిబుద్ధిరూపబహిరంతర్దృశ్యముల్ దృక్స్వరూ। ప
ముగాఁజూచుచుదన్యగాత్మకపరబ్రహ్మంబుదానందుని। త్యముభావించిన నౌ
యమంబిగియచింత్యంబంజవానందనా॥ సీ॥ వినుచుముట్టుచుఁగనుఁగొనుచ
వానుచుమూర్కొనుచుఁబల్కుచుఁబనుల్గొనుచుఁజనుచు। వరాశ్రమోచి
తవ్యాపారములునిచ్చ సలుపుచుఁదలఁచుచు మెలఁగు నెడల। నీయింద్రియం
బులీయింద్రియార్థములందుఁ బూర్వర్తించునే వీని కెల్ల। సాక్షిని కేవలసచ్చి
దానంద స్వరూపుఁడగుణజాతిరూపనామ। రహితుఁడనటంచుఁదెలిసి నిరం
తరంబుఁ। దన్నుఁదాఁజూచుకొనుచు సత్యముగనీయ। ఖండనియమంబులవద
నుండుటరయ। నియమయోగంబనందగు నిర్మలాత్మ॥గీ॥ ప్రత్యగాత్మకస్వరూ

పుఁడై పరగుతనకు । నన్యమైనట్టి దేహేంద్రియాదిదృశ్య । వితతియంతయు నొల్లకవిడుచుటరయ । త్యాగమననొప్పనిది రాజయోగితిలక॥ ... *

కవిరాజవిరాజితము॥ పలుకులకందక భావనటక భాసిలు బ్రహ్మము దానగుచుం బలుమరు బల్కక పల్కనకోనవిపల్కతినంచుఁదలంపక నే । తలఁపులు లేకనిగంతరసౌఖ్యసుధారససారము చుంచుటని । గ్గలమగు మౌనముఖాంతనందన మానకదీనిభజింపఁదగున్॥ సీ॥ ధీరులచేత నే దేశమాచార్యోప దేశంబునఁ గ్రాహ్యమై తెలియఁబడియెఁ । బరమపవిత్రమై భాసిల్లు నే దేశ మిలమితిలేనన్నిటి కెక్కుడయ్యె । నే దేశమునమాన సేంద్రియప్రాణాది సంచారశూన్యమైన మతనొప్పు । నే దేశమున సాధనేచ్ఛామనఃక్రోధ దుఃఖగంధలవంబుదోఁపకుండు గరము నిరువద్రవంబు నిష్కంటకంబు । నిరతిశయమును నిత్యంబు నిర్మలంబు । దివ్యమానందము గుచు నే దేశమమరు । నదియె యేకాంతదేశమౌ నాంజనేయ॥

గీ॥ అట్టిపవివిక్త దేశంబునధిగమించు । ఘనునకు నిరంతరసుఖంబు గలుగుఁగాన । యన్యవిజనంబు నెందు దేహాత్మవాది । కబ్బునే నిర్మలానందమనిలతనయ॥

గీ॥ కాలమెద్దాని చేఁ బరికల్పితంబు । నెల్లకాలము నొకరీతి నెద్ది వెలుఁగు । గాలనియమంబు లెందేనిఁ గానుపింప । దదియె కాలంబ వాదియనంతమనఘ॥ గీ॥ అట్టి యాద్యంతరహితకాలాంతకాత్ముఁ । డై నిమేషాదియై పళయాంతమైన । కాలమునఁ దూలకణమున ఖండదావ । శిఖిపగిది మ్రింగి యోగి భాసిల్లునఘ॥ క॥ చలనమ్ము కాయక్లేశము । నలసతయును జాడ్యనిద్రలాదులు సంబి । మ్ముల నెట్టియునికి వలనను । గలుగని సుఖాసనంబ కల్పితమనఘా॥ గీ॥ ఎద్దిసిద్ధము గుచు నే ప్రొద్దు విలసిల్లు । నరసి చూడ నెద్దియైన యపుడె । సర్వసిద్ధలోకటసముదాయమగునది యెసి । ద్ధాసనంబు కేవలాత్మరూప॥ గీ॥ బంధములకు మూలబంధంబు ప్రకృతిత । ద్బంధ మెద్దిగనినఁ బాయునపుడె । యఖిలతత్త్వములకు నాదిమూలంబెద్ది యది మూలబంధమాంజనేయ॥ క॥ వారినిధియందుఁ జెందిన । యేరులగతి చిత్సుఖంబు నింద్రియవృత్తుల్ । చేరిసముభావ మొందుట । యారయఁగా దేహసామ్యమగు వాయుసుతా॥ సీ॥ యేచూపు సకలబాహ్యేంద్రియార్థంబులఁ గనునది వెలిచూపు కపికులేంద్ర । యేచూపు సకలాంతరింద్రియార్థంబులఁ గనునది లోచూపు కపివరేణ్య । యేచూపు బాహ్యాంతరింద్రియార్థంబులఁ గనునది మధ్యలక్ష్యముకుమార । యేచూపు దగమానసేంద్రియషట్కంబు గనునది షణ్ముఖదనుజవైరి । చూపు నేచూపునీ నాల్గుచూపులనున । జన్మమది శాంభవీదృష్టి సంగరహిత । యదియె యన్నిటిలో నెక్కుడిట్టులగుటఁ । బరమగుహ్యతమం

బిదిపవనతనయ! మాలినీవృత్తము॥ దృశ్యమె నాకము దృశ్యమె భూజలతేజము
లున్। దృశ్యమె దేశము దృశ్యమె కాలము దృశ్యమె దేహములింద్రియముల్
దృశ్యమె ప్రాణము దృశ్యమె చిత్తము దృశ్యమహంకృతిధీమనముల్। దృశ్య
మెవిద్యయు దృశ్యమె సర్వము దృశ్యముగా సిద్ధిదృక్కొలయన్॥ గీ॥ ద్రష్టదర్శన
దృశ్యవిరామమెంచట। నచలదృష్టినిలువంగఁదగునుగాని। చెదరివాసా
గ్రమునఁజూపుఁజేర్పఁదగదు। కోరియమనస్కరాజయోగులకువత్స॥ శా॥
ప్రాణాంతఃకరణేంద్రియాద్యఖిల సద్భావంబులన్ భూషణ। శ్రేణిన్ స్వగణ
ముగా నెఱింగినగతిం జిన్మాత్రముం గాఁగఁద। త్ప్రాణాంతఃకరణాదివృత్తులు
నశించుందన్నుఁగాఁగాంచినం। బ్రాణాయామమనంగ మొప్పనిది సంభావ్యం
బు మేధానిధీ॥ మ॥ వెలిలోఁగన్నతునామరూపవితతిన్ వేమారు రేచించియు।
మ్ములసచ్చిత్సుఖరూపతత్త్వము మదిం బూరించియామీఁదని। శ్చలమై తన్మ
యతం దగన్ మనమునశాంతంబు గుంభించినన్। సలుపృప్పన్ బుధసేవ్యమై
తనరు ప్రాణాయామయోగంబగున్॥ క॥ సత్యానృతవిషయములను। బ్రత్య
గ్బోధస్వరూపపరమాత్మునిగాఁ। నిత్యమునవలోకించుట। ప్రత్యాహారంబనం
గఁబరఁగుఁగపీంద్రా॥ గీ॥ మహితదేహేంద్రియప్రాణమానసాది। దృశ్య
మునుగాను నేవీనిఁదెలియుచుండు। దృక్స్వరూపుఁడననుచుఁ జింతించుటగ
య। ధ్యానయోగంబు బ్రహ్మవిద్యానిధాన॥ క॥ మది నెద్దిచూచు మది నె। య్యె
దిగనుగొనునదియె బ్రహ్మమనునస్థిరియా। హృదయంబునసిలుపుటదీ। నసియా
పరపరమధారణాయోగమగున్॥ క॥ సర్వావస్థలయందును। సర్వంబును బ్ర
హ్మమనుచు సతతముగనినన్। సర్వవికృతిరహితసహజ। నిర్వాణసమాధియ
గు విన్గుణరహితా॥ క॥ ఈపదియేనంగంబుల। దీపితవిజ్ఞానసూక్ష్మదృష్టినసిశ
మున్। జేపట్టియభ్యసించుచు। హేపురుషునకబ్బుఁబరమముగునుపరమమున్॥
క॥ చిత్తోపరమముగలపురు। షోత్తముఁడు జగంబుమఱచియుండున్ బాలో।
న్మత్తపిశాచసభుండై। యెత్తఱిసుపునిగతినిరింద్రియుఁడగుచున్॥ శా॥ గా
లిందూలిన వానచేఁదడిసినన్ గాఢాగ్నిచేఁగ్రాఁగినన్। వ్యాళంబాత్మవిము
క్తకంచుకముపై వ్యామోహముం దాల్పన। ట్లాలోకాంగముపైని రూఢమ
మతాహంకారముల్లేక నా। త్మాలోకస్థితి నుండుఁబండితుఁడు నిత్యానందముం
బొందుచున్॥ మ॥ మదిరాపానమదాంధుఁడాత్మపటమున్ మైనుండినన్ జారి
నన్। వధలై వ్రేలినఁజూడఁడప్పగిదిజీవన్ముక్తుఁడు ద్యత్సనా। ధిదశా ప్రాప్త
సుఖామృతానుభవతృప్తి న్మత్తుఁడై మేను నే। మ్మదిఁగూర్చుండిన లేదన న్న

డిచినఁ గామన్నింపఁ డేనంచు దా॥ మ॥ తగ శీనందనబాంధుసాధురిపుమిత్ర వ్రా
తముల్ తన్నుఁ బల్ మాఱు నిందింపఁ ననన్నుతింపఁ నమహోమానావమానాదుల
న్నెరి సైరింపఁ బనిర్వికారుఁడగుచున్ నిశ్చేష్టుఁడై యుండుఁగా । స్వరతత్త్వా
నుభవజ్ఞుఁ డెయ్యెడల జీవత్యక్తదేహస్థితిన్॥ గీ॥ బహుళసంకటములు ప్రాప్తం
బులైనచోఁ । జలింపఁ డాత్మతత్త్వవిదుఁడు । వాయుశీతవహ్నివరాతపం
బుల । కింపకైన గిరి చలించునట్లు॥ వ॥ ఇట్లు వైరాగ్యబోధోపరతియుక్తుండై
జీవన్ముక్తుండు ప్రత్యగభిన్న బ్రహ్మతత్త్వసాక్షాత్కార ప్రచండ మార్తాం
డప్రకాశనిరస్తానాద్య నిర్వచనీయాజ్ఞానాంధకారపటలుండును బరిత్యక్త
వర్ణాశ్రమాచారశాస్త్రకోలాహలుండును నిరంతరచిత్తవిశ్రాంతి పరా
యణుండును విషయాసక్తివివర్జితుండును బబల ప్రారబ్ధాధీనశరీరనిశ్చేష్టుం
డును సంతతస్సుఖుండును నంతరారాముండును నంతఃప్రకాశుండును నాత్మ
రతుండును నాత్మతృప్తుండును నాత్మసంతుష్టుండును దూరీకృతదురితక్రి
యుండును బ్రశాంతమానసుండును విజితేంద్రియుండునుఁ గృతకృత్యుం
డును బ్రాప్తప్రాప్యుండును సర్వవ్యవహారాతీతుండును నశరీరుండును స
ర్వశరీరస్థుండును నిరింద్రియుండును సర్వేంద్రియద్రష్టయును బ్రాణుండు
ను సర్వప్రాణిప్రేరకుండును సర్వేంద్రియోపశాంతి సుఖరసికుండును వి
వేకహృత్సంగుండును విత్యాసంగుండును బ్రజ్ఞాప్రౌఢసఖీసహాయుండును
నసహాయుండును దృఢాపరోక్షాత్మనిశ్చయ సంపన్నుండును వర్ణాశ్రమిప
దాచారదురాచార కామక్రోధలోభమోహదంభ దర్పకూహక క్రౌర్య
శౌర్య చాపల్యమాత్సర్యద్వేష కార్పణ్య నిందాస్తుతిమానావమానేర్ష్యా
సూయాదయా నైష్ఠుర్య వాక్పారుష్యాది నానావిధచిత్తవికారరహితుం
డును స్త్రీవాసనార్థవాసనా ప్రతిష్ఠావాసనా శాస్త్రవాసనా దేహవాస
నా లోకవాసనా కర్తృత్వభోక్తృత్వాదివాసనా వివర్జితుండును విగ
గబ్రహ్మవేత్తృత్వాభిమానవాసనుండును నిత్యనిర్మలుండును నిత్యశాంతుం
డును నిత్యోదాసీనుండును నిష్ప్రపంచుండును నవ్యక్తమహదహంకారపం
చతన్మాత్రాకాశాదిసర్వ ప్రపంచమాయాగంధర్వనగరాశ్రయుండును ని
రాశ్రయుండును సర్వావభాసకేవల చిదాకాశమాత్రుండును బరమసు
ఖైకస్వరూపకుండును దూరీకృతసంసారుండును దేహేంద్రియగుణాతి
క్తుండును దేవతాస్పృహణీయశీలుండును నాశాపాశవినిర్ముక్తుండును రా
జసతామససవస్తుసేవాదూరుండును సాత్వికవస్తుసేవాభజిత నియముండును

తమునిర్వికల్పముపరబ్రహ్మాత్మకంబయినయా । కైవల్యంబునఁబొందుసత్య మనహంకారాత్మతత్త్వాత్మకా॥ వ॥ అనియుపదేశించి॥ ఉత్సాహ॥ ఇదియె వేదశాస్త్రసారమిదియనంతసౌఖ్యదం। బిదియెరాజయోగశాస్త్రమిదియె బ్రహ్మవిద్యను। దృఢనయమిదియెదీనినితమెవ్వఁడేనిభక్తితో। సదమలాత్ముఁ డగుచుమిగులఁ జదువవినినవ్రాసినన్॥ ... ... *

సుందరీవృత్తము,

యుక్తియునన్మద్భక్తియుజీవన్ముక్తియుసాయుజ్యముక్తియుఁగలుగున్॥ వ॥ అట్లుగావునఁ బరమేశ్వరుండయిన నాచేతఁ బూర్వంబునం బరమనిర్దేశంబుగా బ్రకాశించు సర్వోపనిషత్సారభూతంబయిన యీదివ్యజ్ఞానంబును మద్భ క్తుండవు మత్పూజాపరుండవు మదర్పితమనోబుద్ధి వినుత్తరాయణుండ వునగుటంజేసి నీకునుపదేశించితి నింతకంటె నతిరహస్యంబయిన యర్థంబు వాఙ్మనంబున లేదట్లగుట నిప్పరమార్థతాత్పర్యంబుఁదెలిసి తమఃపూర్ణం బును రజోమీనంబును గ్రోధనక్రమంబును గామశైవాలంబును జన్మమర ణతరంగంబులును రోగమద్య్వరంబును లోభఫేనంబును మోహవేలయు దుఃఖాగాధజలప్రవాహగంభీరంబునునయినసంసారపారావారంబుదరించి మోక్షపారంబుఁగాంచి కృతకృత్యుండవైనుత్స్వరూపసమాధి నిష్ఠుండవై యానందింపుమని పలికిన నప్పవననందనుండు సీతాదేవిలక్ష్మీదేవి యనియును లక్ష్మణుండు శేషుండనియును భరతశత్రుఘ్నులు పాంచజన్యసుదర్శనంబు లనియును సింహాసనంబు సుపర్ణుండనియును శ్రీరామచంద్రుండాదినారా యణుండనియును నప్పుడుపదేశించిన పరబ్రహ్మతత్త్వజ్ఞానంబు సకలవేద శాస్త్రపురాణాగమేతిహాసస్మృతిసారంబనియును నెఱింగి పరమానందకం దళితహృదయారవిందుండయియా శ్రీసీతారామాచార్యులచరణారవిందంబు లకనేకవందనంబులు గావించి నిర్గవంబడి కరకమలంబులు ముకుళించి నిర తిశయ వినయపూర్వకంబుగా నిట్లనియె॥ క॥ శ్రీరామరామరామర । మా రామామణినుమోరమారమణాశ్రీ। నారాయణనారాయణ। నారాయణ నిజసహస్రనామస్తుత్యా॥ .. .. *

శ్లో॥ దేహబుద్ధ్యాస్మి దాసోహం జీవబుద్ధ్యా త్వదంశకః । ఆత్మ బుద్ధ్యా త్వమేవాహమితి మెనిశ్చితామతి॥ ... ...

వ॥ అనిపలికి సాదరంబుగా ననుజ్ఞాతుండయి నిజాశ్రమంబున కరిగియామహామునుండంతట నొక్క పరమైకాంతస్థలంబున సుఖాసీనుండయి శ్రీరామ చరణకమలభక్తియుక్తుండును శ్రీరామనామజప పరాయణుండును శ్రీరామబ్రహ్మతత్త్వావలోకన నిరతిశయనిర్వికల్ప సమాధినిష్ఠుండును నై జీవన్ముక్తిసుఖంబనుభవింపుచు నిమ్మహార్గంబున నున్నవాఁడనిపలికి శ్రీమహాదేవుండప్పార్వతి దేవికిట్లనియె॥ గీ॥ మంత్రమంత్రార్థమంత్రాభిమానదేవ। తాస్వరూపంబులివినీకుఁదాఁపకేను। నేఁటిఁగనుపదేశమిచ్చితింతకంటెఁ ఘ। వనిధానంబులేదు। వామనమునందు॥ క॥ నిఖిలకలుషసంక్షయకర। మఖిలాభీష్టప్రదంబనంతావ్యయమై। త్సుఖదముజగదధిసత్యభి। ముఖకరముగుమంత్రరాజముమహాదేవీ॥ సీ॥ బహుజన్మసంచితపాపంబులునశించు విమలధర్మములభివృద్ధినొందు! నాయురారోగ్యంబులధికంబులై యొప్పు బహుతరైశ్వర్యసంప్రాప్తియగును। ధృతియునుగీర్తియు దేజంబుబలమును శాంతిదాంతిశుభాగ్యములబ్బు। ధనధాన్యపుత్రపౌత్రకళత్రబాంధవ పశుగజాశ్వాదిసంపదలుఁగలుగుఁ। బుడమిలోనెన్నిసద్గుణంబులు గలవు। నన్నిగుణములుఁ బ్రాపించునాత్మతోడ। సతతమీరామహృదయంబుచదువుకొనుచు। దద్విచారంబుఁగావించుధన్యులకును॥ క॥ శ్రీరామహృదయమునుబ। ల్మారుఁ బఠించుబుధసమాజంబునకున్। శ్రీరామతత్త్వసాక్షా। త్కారంబుఁగలుగుఁ బరమకైవల్యంబున్॥ వ॥ అనిచెప్పి। క॥ ఆశితముగనెఱిఁగింతి। సీతారామాంజనేయసంవాదం। బీతత్త్వామృతమానిసి। రాతంకసుఖాబ్ధినోలాడుమగిరిజా॥ వ॥ అనిపలికియయ్యాదిదంపతులు రామబ్రహ్మానందామృతరస పానమదపరవశులై యన్యోన్యాలింగనంబులుగావించి పరమసుఖైక స్వరూపులై నిజచరణ కమలసేవాసక్తులైన భక్తుల రక్షింపుచుఁ బ్రకాశింపుచుండిరంత॥ ... ... *

మత్తకోకిల.

నీవునాహృదయాంబుజంబున నిచ్చభానునికైవడిం। దేవలాత్మవివేకుణ్ వెలిగించుచుంబరికింపఁగాఁ। బావనంబగురాజయోగము పల్కితిం గ శ్రీమహా। దేవసద్గురురాయకావుము దీనినీయులరంజిలన్॥ శా॥ దత్తాత్రేయగురుస్వరూపనిజభక్తాంతస్తమోదీపన। చ్చిత్తానందకరానులాపఖమ

దచ్ఛిత్రాంశువార్ధ్యుపశీ। వృత్తిత్యాగకలాపనిత్యసుఖసం విద్యావ్యపశు ద్ధాత్మశ। శ్వత్తేజోభిహతాదిపాపసుజనేష్టప్రాపకావ్యాపకా॥ క్ర॥ ప్రణవాత్మకసదనకార్య। రణసంపూర్ణప్రభాభిరామసగుణని। ర్గుణనిర్వికారనాయణసీతారామగురుమహాదేవశివా॥ .. .. *

మాలిని॥ ఘనతరసువివేకాకల్పితాశేషలోకా। వినమితబుధలోలావిశ్వవిఖ్యాతలీలా। జనమతగుణతంత్రా సర్వతంత్రస్వతంత్రా। మునిసరసిజమిత్రా మోక్షలక్ష్మీకళత్రా॥ ... ... *

గద్య॥ ఇది - శ్రీమన్నారాయణమహాదేవగురుకరుణాకటాక్షవీక్షణ విమలీకృత నిజహృదయకమల కర్ణికాంతస్సందర్శితాఖండసచ్చిదానందరసైకస్ఫూర్తి సత్పుత్ర శీతారామమూర్తి పరశురామ పంతుల లింగమూర్తి గురుమూర్తి ప్రణీతంబయిన శ్రీసీతారామాంజనేయ సంవాదంబను యోగశాస్త్రంబునం దమనస్కయోగానుభవవిచారంబన్నది సర్వంబును తృతీయాశ్వాసము॥

*

శ్రీసీతారామాంజనేయసంవాదము.

సంపూర్ణము.